Published from Kakinada PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:257 | ఆదివారం | నవంబరు 2, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.257 | Sunday | 2 November 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# శ్రీకాకుళం ఆలయంలో తొక్కిసలాట.. తొమ్మిది మంది మృతి

2 లో..

## తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశం

- ఈ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి..మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట.. ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పో యారు. కార్తీక ఏకాదశి రోజున వైష్ణవాలయాలను దర్శిం చుకుంటే మంచిదనే నమ్మకంతో భక్తులు భారీగా తరలివచ్చారు. అయితే ఈ పెను విషాదానికి రెయిలింగ్ విరిగిపడటంతో పాటు గా.. భక్తులు భారీగా రావటం, భక్తుల నిర్వహణలో వైఫల్యం, ఆలయానికి అధికారుల అనుమతి లేకపోవటం, భద్రతాపరమైన ప్రణాళిక లేకపోవటం వంటి అంశాలు కూడా కారణాలుగా అధికారులు భావిస్తున్నారు.




# ఇది కదా కావాల్సింది

- -వచ్చే విపత్తుల్ని ఇదే స్ఫూర్తితో ఎదుర్కొందాం
- -మొంథా తుఫాన్ ఫైటర్లు అందరికీ ధన్యవాదాలు
- -ఉత్తమ సేవకుల్ని అభినందించిన సీఎం చంద్రబాబు

## ఇలాంటి టీమ్ ఉంటే ఏ విపత్తు ఏమి చేయలేదు..

### 137 మందికి మెమొంటోలు, ధృవపత్రాల అందజేత
### జిల్లాస్థాయిలోనూ అభినందన కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. శని వా రం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. 2 లో



## ముర్ము సంతాపం

న్యూఢిల్లీ : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఉదయం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది యాత్రికులు మృతి చెందారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషా దకర ఘటనలో మృతి చెందిన వారికి సంతాపం, వారి కు టుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థి స్తున్నట్లు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

### తొక్కిసలాట ఘటన – మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు తెలిపారు. కాగా శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో ఈ తొక్కిసలాట జరిగింది.

2లో

# సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు...

**ఆధార్ వెరిఫికేషన్ పేరుతో మోసం... ఏలూరు మహిళ నుంచి 51.90లక్షలు స్వాహా....**






ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి ఏలూరు జిల్లాలోని ఒక మహిళ కు ఆధార్ వెరిఫికేషన్ అంటూ ఒక ఫోన్ కాల్ రావడంతో ఆ మహిళ ఫోన్లో సంభాషించిన వ్యక్తులు చెప్పిన విధంగా ఫోన్ ను ఆపరేట్ చేయగా ఆ మహిళ ఖాతా నుంచి 51 ఒక్క లక్షా 90 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లు కాజేయడంతో విషయం పోలీసుల దృష్టికి చేరింది దీంతో రంగంలోకి దిగిన ఏలూరు జిల్లా ఎస్పీ తదితర సిబ్బందితో కలిసి ఆ కేసులో పురోగతి సాధించడంతో, ఈ కేసులో 11మంది పాత్రధారులు, సూత్రధారులను అరెస్టు చేసిన ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో ముంబాయి, ఉత్తర్ ప్రదేశ్ కు చెందినవారు ఉన్నట్లుగా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో 23మంది పలు టీములుగా విడిపోయి దర్యాప్తు జరపగా, వివిధ రాష్ట్రాలకు చెందిన సైబర్ నేరస్థులు ను అరెస్టు చేశారు. ఈగల్ ఐజి రవికృష్ణ మాట్లాడుతూ........ ఈకేసు చాలా ప్రత్యేకమైనదనీ, ఈ ముఠా 400 మందిని ఇప్పటికే మోసగించి కోట్లు దోచుకున్నారని , ఇటీవల వృద్దులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఐజి రవికృష్ణ తెలిపారు. డిజిటల్ స్కాం ఎలా చేస్తారు..

మిగతా 2లో



## ‘దిల్ కీ బాత్’లో చిన్నారులతో ముచ్చటించిన మోడీ

రాయ్ పూర్ : దిల్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా శనివారం వేలాది మంది చిన్నారులతో ప్రధాని మోడీ ముచ్చటించారు. పుట్టుకతో వచ్చిన గుండె జబ్బులు కలిగిన చిన్నారులకు ఛత్తీస్‌గఢ్ నవ రాయ్ పూర్ అటల్ నగర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రి వైద్యులు చికిత్స చేసి వారికి జీవితాన్నిచ్చారు. ఈ ఆసుపత్రిలో శనివారం జరిగిన ‘గిఫ్ట్ ఆఫ్ లైఫ్’ కార్యక్రమంలో ఈ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న 2,500 మంది చిన్నారులతో ప్రధాని మోడీ మాట్లాడారు. కాగా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం (నవంబర్1). 2000 నవంబర్ 1న ఈ రాష్ట్రం ఏర్పడింది. దీంతో ఈ రాష్ట్రం ఏర్పడి పాతికేళ్లు పూర్తయింది.

2లో





# పల్లెటూర్లలో బెల్ట్ షాపుల దందా...

## ఎవరు వచ్చినా దాచేస్తాం... ఎలాగైనా అమ్మేస్తాం...
## గ్రామాల చుట్టుపక్కల మద్యం మత్తు పీక్స్‌కి
## ప్రజలు విసుగుతో వేదనలో


ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - సూళ్లూరుపేట

పల్లె రాత్రి సడలకుండా సాగే బెల్ట్ షాపుల వ్యాపారం ఇప్పుడు మద్యం విక్రయ కేంద్రాలుగా మారినట్లు స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధివీధికి, మూలమూలకు ఈ దుకాణాల ద్వారా మద్యం బహిర్గతంగా లభ్యమవుతున్నదని గ్రామస్థులు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులు వచ్చినప్పుడు కొన్ని బాటిళ్లను దాచేస్తారు; వారి వెళ్లిపోయిన వెంటనే మళ్లీ అమ్మకాలు జోరుగా సాగుతున్నా యని స్థలీయ చర్చల్లో అవమానం వ్యక్తం అవుతోంది....పల్లె జీవన విధానం శాంతి, సంతోషం, కూలి చెమటతో నిండిపోవాలి.

కానీ ఇప్పుడు ఆ వాసన మద్యం సువాసనగా మారిపోయింది. అధికారులు నిద్ర లేస్తేనే ఈ వ్యసనపు వ్యాధి నయం అవుతుంది. మద్యం మత్తు కప్పుకున్న ఈ పల్లెల్లో మళ్లీ చైతన్యం కలిగించాలంటే .. బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తప్ప వేరే మార్గం లేదు ఇంకా వివరాలు వెళ్తే...సూళ్లూరుపేట నియోజకవర్గం సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మూడు మండల పరిధిలోని పల్లెల్లో మద్యం దందా అడ్డుకట్ట లేకుండా సాగుతోంది. అధికారుల కన్ను దాటేలా ప్రతి వీధి, ప్రతి మూలలో బెల్ట్ షాపులు చెలరేగిపోతున్నాయి. కొంత మంది వ్యాపారులు మద్యం అమ్మ కాన్ని తాత్కాలికంగా దాచిపెట్టి, అధికారులు వెళ్ళగానే మళ్లీ జోరుగా తెరపైకి తెస్తున్నారు. ఫలితంగా పల్లెటూర్లు మత్తు మయం అవుతున్నాయి.

2 లో





# శ్రీకాకుళం ఆలయంలో తొక్కిసలాట.. తొమ్మిదిమంది మృతి

ప్రజాభూమిప్రతినిధి,కాశీబుగ్గ (శ్రీకాకుళం) :-

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో పెను విషాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట పలు కుటుంబాలలో తీరని వేదనను మిగిల్చింది. పవిత్ర కార్తీక ఏకాదశి పర్వదినం రోజున శ్రీవారిని దర్శించుకోవడానికి పిల్లాపాపలతో వచ్చిన భక్తులు.. అనుకోకుండా జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయి విగత జీవులుగా మారారు. దీంతో వారి బంధువుల ఆక్రందనలు మిన్నంటాయి. అయితే ఏకాదశి కావటంతో ఊహించిన దానికంటే ఎక్కువ మంది భక్తులు ఆలయానికి రావటమే ఈ ఘటనకు కారణంగా భావిస్తున్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం భక్తుల రద్దీ, భక్తుల నిర్వహణ సరిగా లేకపోవడం, అలాగే ఆలయానికి అధికారిక అనుమతులు లేకపోవడం ఈ విషాదానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు.ఏకాదశి పర్వదినం కావటంతో కాశీబుగ్గ, మందస, పలాస, వజ్రపుకొత్తూరు, ఇచ్ఛాపురం వంటి ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావటం, వారిని అదుపు చేయలేకపోవటంతో ఆలయ ప్రవేశ మార్గం వద్ద ఉదయం 11 గంటల 45 నిమిషాల సమయంలో తొక్కిసలాట జరిగినట్లు తెలిసింది. ఫలితంగా రెయిలింగ్ విరిగిపడటంతో భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారు. దీంతో పలువురు భక్తులు చనిపోయారు. మరోవైపు ఆలయంలోకి ప్రవేశించే మార్గంతో పాటుగా దర్శనం అనంతరం బయటకు వచ్చే దారి కూడా ఒకటే కావటంతో ప్రవేశద్వారం వద్ద రద్దీ ఎక్కువైనట్లు తెలిసింది.

మరోవై పు కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయం ఓ ప్రైవేట్ ఆలయం. ఇది ఏపీ దేవాదాయ శాఖ కింద నమోదు కాలేదని అధికారులు వెల్లడించారు. ఓ వ్యక్తి తన సొంత డబ్బులతో ఈ



ఆలయాన్ని నిర్మించారు. అయితే ఈ ఆలయం వద్ద ఈ స్థాయిలో భక్తులకు దర్శనాలు కల్పించేందుకు నిర్వాహకులు ఎటువంటి అనుమతులు తీసుకోలేదు. అలాగే ఈ కార్యక్రమం గురించి ప్రభుత్వానికి ముందస్తు సమాచారం అందించలేదు. అయితే సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది భక్తులు వస్తుంటారని.. ఇంత పెద్దసంఖ్యలో భక్తులు వస్తారని ఊహించలేకపోయామని ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్ పండా తెలిపారు. ఈ కారణంగానే పోలీసులకు సమాచారం అందించలేకపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో భక్తుల నిర్వహణ సరిగా లేకపోవటం, భద్రతా ప్రణాళిక లేకపోవడం, కొనసాగుతున్న నిర్మాణం, ఆలయానికి అధికారిక అనుమతి లేకపోవడం వంటి కారణాలన్నీ కలిసి ఈ పెను విషాదానికి కారణమయ్యాయని అధికారులు చెప్తున్నారు.

దర్శన సామర్థ్యం 3 వేలు.. వచ్చింది 25 వేలు!

శ్రీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాటకు నిర్వాహకుల వైఫల్యమే ప్రధాన కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా నిర్మించిన ఈ ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చినా, పోలీసులకు దేవాదాయశాఖ అధికారులకు కనీస సమాచారం ఇవ్వలేదని అంటున్నారు. అంతేకాకుండా ఆలయంలో స్వామి దర్శనానికి వెళ్లే మార్గం, తిరిగి వచ్చే మార్గం ఒకటే ఉండటం వల్ల కూడా రద్దీ పెరిగి తొక్కిసలాటకు దారితీసిందని అంటున్నారు.శనివారం కార్తీకమాస ఏకాదశి కావడంతో కాశీబుగ్గ చుట్టుపక్కల నుంచి వేల మంది భక్తులు తరలివచ్చారని చెబుతున్నారు. ఈ ఆలయంలో సుమారు మూడు వేల మంది దర్శనాలకు అవకాశం ఉండగా, శనివారం వేకువజామునే వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చినట్లు చెబుతున్నారు.

ప్రమాదం చోటుచేసుకున్న సమయానికి ఆలయంలో సుమారు 25 వేల మంది భక్తులు ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా ప్రమాదానికి ఆలయ నిర్వహకుడు హరి ముకుంద పండ చేదస్తం కూడా ప్రధాన కారణంగా విమర్శిస్తున్నారు. సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మించిన హరి ముకుంద పండా ఎవరి నుంచి సహాయం తీసుకోరని అంటున్నారు. 95 ఏళ్ల వృద్ధుడైన ఆయన తన పని తానే చేసుకుంటాడని, కనీసం ఎవరైనా చేయి అందించి అతడికి సాయం చేయాలని భావించినా, మడి పేరుతో ముట్టుకోడని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనివల్లే ఆలయంలో సహాయ కార్యక్రమాలకు ఎవరూ ముందు వెళ్లలేదని అంటున్నారు. ఇక ఏకాదశి కారణంగా ఉపవాస దర్శనానికి వెళ్లిన భక్తులు తొందరగా బయటకు రావాలనే ఆత్రుత కూడా ప్రమాదానికి దారితీసిందని అంటున్నారు. ఇరుకు ద్వారం వద్ద దర్శనం కోసం భక్తులు ఎగబడటం వల్ల తొక్కిసలాట జరిగిందని చెబుతున్నారు. ఈ తొక్కిసలాటలో మొత్తం పది మంది ప్రాణాలు కోల్పోగా, అందులో 9 మంది మహిళలే ఉన్నారు. మృతుల్లో 10 ఏళ్ల బాలుడు కూడా ఉన్నాడు.

# సంపాదకీయం

## ఏఐ ప్రభావం.. ఐటీ రంగంలో ఉద్యోగ కోతల తుపాను!

ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగం ప్రస్తుతం భారీ ఉద్యోగ కోతల దశలోకి ప్రవేశించింది. అమెజాన్, టీసీఎస్ వంటి అగ్రశ్రేణి కంపెనీలు కూడా వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కారణం కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత సిస్టమ్‌ల వైపు మార్పు.ఏఐ సాంకేతికత విస్తృతంగా ఉపయోగంలోకి రావడంతో, కంపెనీలు మానవ వనరులపై ఆధారాన్ని తగ్గిస్తున్నాయి. భవిష్యత్తులో ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థలు అనేక పనులను స్వయంచాలకంగా నిర్వర్తించగలవని భావిస్తూ, సంస్థలు ఉద్యోగాల కోతలను అమలు చేస్తున్నాయి.భవిష్యత్తులో ఐటీ రంగంలో ఉండాలంటే ఉద్యోగులు తమ స్కిల్‌సెట్‌ను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంపెనీలకు "మానవ శక్తి తగ్గించండి, ఖర్చు తగ్గించండి" అనే ఒత్తిడి పెరుగుతోంది. అందువల్ల నిజమైన విలువను చూపగలిగిన ఉద్యోగులకే భవిష్యత్తులో స్థానం ఉంటుంది.

అగ్ర సంస్థలలో కోతలు

ఇటీవల అక్టోబర్ నెలలోనే ఇంటెల్, మైక్రోసాఫ్ట్, అప్లయిడ్ మెటీరియల్స్ వంటి ప్రముఖ సంస్థలు వేలాది మంది ఉద్యోగులను తొలగించాయి. అమెజాన్ అయితే 14,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది సంస్థ ఖర్చు తగ్గింపు ప్రణాళికలో భాగమని తెలిపింది. ఈ కోతలు కేవలం అమెరికాలోనే కాకుండా, భారత్‌లో కూడా ప్రభావం చూపుతున్నాయి.అమెరికాలోని లాజిస్టిక్స్ సంస్థ యూపీఎస్ కూడా 48,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం అమెజాన్ ప్యాకేజీ డెలివరీ సేవలను తగ్గించే ప్రణాళికలో భాగంగా తీసుకుంది. ఈ నిర్ణయం మేనేజ్‌మెంట్ స్థాయిలో ఉన్న ఉద్యోగులపై కూడా ప్రభావం చూపనుంది. మైక్రోసాఫ్ట్, మెటా ఉద్యోగ కోతలు మైక్రోసాఫ్ట్ సంస్థ తన సిబ్బందిలో 3 శాతం




సుమారు 6,000 మందిని తొలగించనుందని ప్రకటించింది. ఆశ్చర్యకరంగా కంపెనీ ఏఐ డైరెక్టర్ గాబ్రియెలా డి క్వీరోజ్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. మెటా సంస్థ కూడా "మెటా సూపర్‌ఇంటెలిజెన్స్ ల్యాబ్స్" విభాగంలో 600 మంది ఉద్యోగులను తొలగించింది. అదనంగా రిస్క్ రివ్యూ విభాగం నుంచి 100 మందిని కూడా తీసివేసింది.భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) కూడా ఉద్యోగ కోతలను చేపడుతోంది. 2025 సెప్టెంబర్ 20తో ముగిసిన త్రైమాసికంలో 20,000 మంది ఉద్యోగులు కంపెనీని వీడారు. వీరిలో కొంతమంది స్వచ్ఛందంగా వెళ్లినా, 12,000 మందిని బలవంతంగా తొలగించినట్లు సమాచారం. సంస్థ తన గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 2% తగ్గింపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయానికి మాక్రో ఎకానమిక్ అనిశ్చితి, ఏఐ అనుసంధానం, రీస్ట్రక్చరింగ్ కారణమని అధికారులు చెబుతున్నారు. మొత్తానికి... ఏఐ సాంకేతికత మనకు సౌలభ్యం తెస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రతకు కొత్త సవాళ్లను తెచ్చింది. "స్కిల్ అప్‌గ్రేడ్" లేకపోతే, రేపటి రోజుల్లో టెక్ రంగంలో స్థానం కోల్పోవాల్సిన పరిస్థితి తప్పదు. భవిష్యత్తు ఏఐదే — కానీ దానికి సరిపోయే నైపుణ్యాలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

# తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,కాశీబుగ్గ (శ్రీకాకుళం) : -

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించారని, మరో 13 మంది గాయపడ్డారని ప్రభుత్వం ధృవీకరించింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది.

శనివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని ప్రభుత్వం వెల్లడించింది. ఉదయం సుమారు 15 వేల మందికి పైగా భక్తులు ఒకేసారి దర్శనం కోసం ప్రయత్నించడంతో ఆలయంలోని రెయిలింగ్ విరిగిపోయిందని.... దీంతో ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడంతో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుందని వివరించింది.

ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారని తెలిపింది.

ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయని, గాయపడిన వారిని హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని వెల్లడించింది. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం, విజయవాడలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఏపీ ప్రభుత్వం పేర్కొంది.కాగా, ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి విచారణ జరిపేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఆలయాల్లో భద్రతా ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ విషాద ఘటనతో కాశీబుగ్గ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పల్లెటూర్లలో బెల్ట్ షాపుల దందా...

మొదటిపేజీ తరువాయి

అధికారుల ముందు దాచిపెట్టి... వెనుకవైపు విక్రయం...గ్రామాల్లో మద్యం విక్రయాలు బహిరంగ రహస్యంగా మారాయి. అధికారులు ఆకస్మికంగా వచ్చినా, క్షణాల్లో బాటిళ్లు దాచేస్తారు. ఒకసారి చెక్ పూర్తయిన తర్వాత అదే చోట మళ్లీ అమ్మకాలు మొదలు. తాత్కాలిక భయంతో ఆగినా, లోపల మత్తు వ్యాపారుల పట్టు మాత్రం విడువడం లేదు. ఒక్కరోజు ఆగి, మరుసటి రోజు పాత వేగంలోనే సాగిస్తారు అని గ్రామస్థులు వాపోతున్నారు.తాగుబోతుల తంటాలు... మహిళల వేదన...గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో యువకులు త్రాగి దారిలో అల్లరి చేస్తున్నారు. కొందరు తాగి మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడం, గొడవలకు తెరలేపడం రోజువారీ వ్యవహారంగా మారింది. మద్యం వల్ల రాత్రిపూట వీధుల్లో తిరగలేం... భయం భయంగా ఉంది అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిల్లర లాభం కోసం సమాజం నాశనం...బెల్ట్ షాపులు లాభం కోసం సమాజాన్ని చీల్చేస్తున్నాయి.

రోజువారీ కూలీలు, రైతులు సంపాదించిన డబ్బంతా మద్యంలోనే మునిగిపోతున్నారు. కుటుంబాలు కూలిపోతున్నాయి, పిల్లల చదువు ఆగిపోతోంది. ఈ పరిస్థితికి కారణమైన బెల్ట్ షాపుల యజమానులపై అధికారులు ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్న గ్రామాల్లో మార్మోగుతోంది.గ్రామస్థుల డిమాండ్...ఇక మాకు శాంతి కావాలి...ఒక్కసారి చెక్ చేసి వెళ్లిపోతే ప్రయోజనం లేదు. రోజూ పర్యవేక్షణ ఉండాలి. రాత్రిపూట కూడా పోలీసులు రౌండ్స్ వేయాలి. బెల్ట్ షాపులు పూర్తిగా మూసివేయాలి" అని గ్రామస్థులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మద్యం వల్ల మా గ్రామం నాశనం అవుతోంది.

మా పిల్లల భవిష్యత్తు కోసం అయినా అధికారులు కళ్ళు తెరవాలి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించాలి ...కఠిన చర్యలు తప్ప వేరే మార్గం లేదుప్రతిసారీ తనిఖీలు చేస్తున్నాం అనే మాటలకే పరిమితం కాకుండా, బాధ్యతాయుత చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చట్టపరమైన చర్యలు, నిరంతర పర్యవేక్షణ, మద్యం వ్యసన నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడితేనే ఈ సమస్య తగ్గుతుంది. లేదంటే పల్లెలో శాంతి సన్నగిల్లిపోతుందని గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు.

# 'దిల్ కీ బాత్'లో చిన్నారులతో ముచ్చటించిన మోడీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర అవతరణ రజతోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ముందుగా ప్రధాని నవ రాయ్ పూర్‌లో జరగనున్న రోడ్‌షోలో పాల్గొననున్నారు. ఆ తర్వాత రోడ్లు, పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, విద్యుత్ వంటి కీలక రంగాల్లో రూ. 14, 260 వేల కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభించడం చేస్తారు.

# తొక్కిసలాట ఘటన – మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా : ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి

" ఆంధ్రప్రదే శ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆల యంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయినవారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా " అని మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఈ ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ ... " తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది.

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా " అని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఏపి సిఎం చంద్రబాబు నాయుడు, ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణ రెడ్డి, ఏపి హోం మంత్రి అనిత దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు.

# ఇది కదా కావాల్సింది

మొదటిపేజీ తరువాయి

ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం...ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని మున్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. సాంకేతిక సాయంతో అధిగమించాం'రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయి... ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్థ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరువు అనేది లేకుండా చేశాం. గతంలో హరికేన్ వచ్చింది...ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారం నుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగాం. ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు... వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ.., ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించాం. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశాం. అతి పెద్ద తుఫాన్‌ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం అని ముఖ్యమంత్రి అన్నారు. ముందు జాగ్రత్తతో తప్పిన వరద నష్టం'డ్రోన్ల ద్వారా తుఫానులో చిక్కకున్నవారి ప్రాణాలు కూడా కాపాడాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని, ఓ ప్రార్థనామందిరంలో చిక్కుకున్న 15 మందిని కూడా కాపాడగలిగాం. అంతా కలిసి చేసిన సమష్టి కృషితో ఇది సాధ్యమైంది. 602 డ్రోన్లను కూడా ముందస్తుగానే సిద్ధం చేసుకున్నాం. ఓ ఎస్ఓపీని తయారు చేసుకుని శాటిలైట్లు, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి అలెర్టులు పంపించాం.

ముందస్తు జాగ్రత్తగా కాలువల పూడికలు, అడ్డంకులు తొలగించాం. అందుకే భారీ వర్షాలు కురిసినా నీరు అంతా కిందికి సులువుగా ప్రవహించింది. తద్వారా వరద ముప్పు తగ్గింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్ర స్థాయిలో అందరినీ అప్రమత్తం చేసి రక్షణగా నిలిచారు. సీఎస్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అంతా కలిసి ప్రజలను కాపాడటంలో సఫలీకృతమయ్యారు. ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు అంతా బాగా పనిచేశారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించాం. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించాం. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. వారి సహకారం కూడా ప్రభుత్వానికి అవసరం. అని ముఖ్యమంత్రి అన్నారు. త్వరలో గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థఅలాగే, గతంలో ఏ అంశం చెప్పాలన్నా గ్రామాల్లో టాంటాం వేయాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మైకుల ద్వారా హెచ్చరికలు పంపామని ముఖ్యమంత్రి చెప్పారు. త్వరలో రాజధాని నుంచే గ్రామ స్థాయి వరకు హెచ్చరికల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, మంత్రులు అనిత, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, డోలా బాలవీరాంజనేయ స్వామి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు...

మొదటిపేజీ తరువాయి

ఏ విధంగా నమ్మిస్తారో తెలుసుకుని ఆశ్చర్యపోయామని, జార్కండ్ లో ఈ ముఠా కార్యకలాపాలు కీలకంగా ఉన్నాయని, ఫోన్స్, కంప్యూటర్ లో లాగిన్ అయ్యి, మన వివరాలు సేకరిస్తున్నారని, అంతేకాకుండా మన ద్వారానే మన బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకుంటూ డబ్బులు ఖాతా నుంచి కాజేస్తున్నారని ఖాతాదారులు ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించకపోతే మూల్యం చెల్లించక తప్పదని ఐజి రవికృష్ణ హెచ్చరించారు.

తాము అరెస్టు చేసిన వారిలో మహారాష్ట్ర కు చెందిన ఒక బ్యాంకు మేనేజర్, ఒక కానిస్టేబుల్ కూడా నిందితులుగా ఉన్నారని, దేశ వ్యాప్తంగా సైబర్ క్రైం చాలా విస్తరించి మోసాలు చేస్తున్నారని, వివిధ రాష్ట్రాల పోలీసులు టీం లు కూడా ఈ సైబర్ క్రైం ల పై దృష్టి పెట్టారన్నారు. ఈ ఒక్కకేసు ద్వారా 400 ఫిర్యాదు ల కు చెందిన కేసులను చేధించామని,150 బ్యాంకు ఖాతాలు, ఎ.టి.ఎం కార్డుల ను వారి నుంచి స్వాధీనం చేసుకున్నామని, 3.57 కోట్లు వారి ఖాతాల్లో ఫ్రీజ్ చేశామనీ, ఐదు బినాన్స్ వాలెట్లు , 2.2 కోట్లు రెండు రోజుల్లో నిందితులు తరలించారని ఐజి తెలిపారు. టెలిగ్రామ్ లో వచ్చే అన్నీ నమ్మి మోసపో వద్దని, అంతేకాకుండా,12 ఏపీకే ఫైల్స్ ద్వారా మోసాలు చేసినట్లు కూడా గుర్తించామని, కాంబోడియా, సింగపూర్ సర్వర్లు ద్వారా వీరు మోసాలు చేస్తున్నట్లు గుర్తించామని హైజి రవి కృష్ణ తెలిపారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజలు ఉద్యోగాల కోసం అన్వేషణ లో ఇలాంటి మోసాలకు ఎక్కువ మంది యువత బలైపోతున్నారనీ, లింక్ లు, ప్రకటనలు పై సందేహం ఉంటే 1930 కి కాల్ వివరాలు తెలుసుకోవచ్చు అంటూ, ఇలాంటి విషయాలలో ప్రజలంతా అప్రమత్తం గా ఉంటూ, మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి ఆయన కోరారు.

సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని,అజ్ఞాత వ్యక్తులు పంపే మెసేజ్ లు, ఫోన్ కాల్స్ కు స్పందించడం వంటివి చేయకుండా, వారు చెప్పే మాటలు వినకుండా కట్ చేయడమే ఉత్తమమని ఐజి హితవు పలికారు.ఏపిలో ప్రతి జిల్లాకు ఒక సైబర్ క్రైం పోలీస్టేషన్ కాబోతున్నట్లు, అన్ని రకాల ఆధునిక పరికరాలు తో సైబర్ క్రైంలను తగ్గించడానికి తమ వంతు పూర్తి సహకారం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటుందని,డిజిటల్ క్రైం అనేది ఎక్కువ వృద్దులనూ, నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని ఈ తరహా సైబర్ నేరాలకు పాల్పడేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని అందుకు యువత, వృద్ధులు అప్రమత్తంగా వ్యవహరించడం ఎంతో అవసరమని ఐజి రవికృష్ణ హితవు పలికారు.



# గుడివాడ గ్రేస్ గార్డెన్ లో ఘనంగా జరిగిన గోసిపాతల వారి వివాహ మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,గుడివాడ:

గ్రేస్ గార్డెన్ విలువ వర్షిప్ చర్చిలో నవ జనత పత్రిక ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు, బిషప్ డాక్టర్ జి. శ్యాంబాబు ఫీబే దంపతుల కుమారుడు అనురూప్, రమ్యాల వివాహం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ కేజే విక్టర్ పాల్ అధ్యక్షత వహించగా పట్టణ ప్రముఖ దైవ సేవకులు బిషప్ అప్పికట్ల జాషువా వివాహము జరిపించగా వధూవరులకు వచ్చిన ప్రజానీకానికి రెవరెండ్ బర్నబాస్ సజ్జా ఆత్మీయ అవసరమైన వాక్య సందేశాన్ని అందించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన ప్రముఖ దైవజనులు ఆర్చ్ బిషప్ కాట్రగడ్డ మార్టిన్ బిట్రగుంట ఐజయ్య బిషప్ శాంతి సాగర్ ఆర్చ్ బిషప్ డాక్టర్ పందు మద్దాల, డాక్టర్ మందా సువర్ణబాబు,పాస్టర్ యెహెజ్కేలు,రెవరెండ్ కరుణకుమార్, నేలపాటి సామ్యేలు,ఆకునూరి ఆశీర్వాదం,గోసి పాతల కుటుంబ పెద్దలు గోసిపాతల డానియెల్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ బాబు,ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ పరిసర ప్రాంత ప్రముఖ దైవజనులు శుభాశీస్సులతోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రియల్ న్యూస్ పత్రిక సంపాదకులు దుక్కిపాటి కృష్ణారావు, సీనియర్ జర్నలిస్టులు అజయ్, లక్కి శెట్టి వెంకట ప్రసాద్, సువర్ణ రాజు, బద్దె ప్రకాష్, శ్రీనివాస్ మరియు ఏపీ ఎంపీఏ నాయకులు,నవ జనత, సువార్త వెలుగు జర్నలిస్టులు, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, రెవెన్యూ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
ఆదివారం, నవంబరు 02, 2025


# మంత్రి కందుల దుర్గేష్ ను సన్మానించిన సీఎం చంద్రబాబు నాయుడు







**ఉండవల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుర్గేష్ ను సైక్లోన్ మొంథా ఫైటర్ గా గౌరవిస్తూ మెమొంటో తో పాటు సన్మాన పత్రం అందజేత సమర్ధ పాలన వల్లే ఇది సాధ్యమైందని, మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో భాగంగా అత్యుత్తమంగా పనిచేసిన మంత్రులు, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా శనివారం ఉండవల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సైక్లోన్ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో అత్యుత్తమంగా పనిచేసినందుకు మంత్రి కందుల దుర్గేష్ ను సీఎం చంద్రబాబు నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు.. మంత్రి దుర్గేష్ ను సైక్లోన్ మొంథా ఫైటర్ గా గౌరవిస్తూ మెమొంటో తో పాటు సన్మాన పత్రం అందించారు. తుఫాను సమయంలో ప్రదర్శించిన అంకితభావం, నాయకత్వం, ప్రజలను సంసిద్ధులను చేయడం, సహాయక చర్యలలో అవిశ్రాంత కృషికి గుర్తింపుగా సహచర మంత్రులతో పాటు మంత్రి కందుల దుర్గేష్ కు సీఎం చంద్రబాబు నాయుడు సన్మాన పత్రం అందించారు. ఇలాంటి విపత్కర సమయంలో పౌరుల భద్రత, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో ప్రజా సేవ అత్యున్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిన మంత్రి కందుల దుర్గేష్ సేవలను సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడుతూ హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్ లో పర్యవేక్షణ చేయడం, రక్షణ, సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగించడం, ప్రభుత్వ ముందస్తు చర్యలతో ఆస్తి, ప్రాణ నష్టం తగ్గించడం, అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం, తుఫాను తగ్గాక సాధారణ పరిస్థితులు తీసుకురావడం, సమస్యలకు తగు పరిష్కారం చూపడంలో సీఎం చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ చూపించారని తెలిపారు. సమర్ధ పాలనలో సమిష్టి కృషి వల్లే మొంథా తుఫాన్ ను దీటుగా ఎదుర్కొని విజయం సాధించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేశారని వారందరి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైందని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ఎదుర్కోవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా రంగనాయక స్వామి ఆలయంలో లక్షతులసి పూజ



ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పట్టణంలోని చారిత్రక ప్రాశస్తం గల శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి ఉద్దాన ఏకాదశి సందర్భంగా స్వామివారికి లక్ష తులసి పూజను నిర్వహించారు.



ఈ సందర్భంగా ఉదయం శ్రీ రంగనాయక స్వామి వారికి పంచామృత అభిషేకం ప్రత్యేక అలంకారాలను ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణ మాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విశ్వక్సేన పూజ ,పుణ్యాహవాచన, అనంతరం రంగనాయక స్వామి వారికి, ఆలయంలోని సీతారామచంద్రస్వామి, గోపాలకృష్ణ స్వామి, తదితర దేవతామూర్తులకు తులసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలపాటి సీతమ్మ జ్ఞాపకార్థం ఆలపాటి నరసింహారావు ద్రవ్యసహాయంతో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# గిరిజన యోధుల త్యాగాలు చిరస్మరణీయం

- మహనీయుల ఆశయాలు స్ఫూర్తిగా ముందడుగు వేయాలి
- కేంద్ర, రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- సుస్థిర కెరీర్‌తో ఎదగాలి.. ఎదిగేందుకు తోడ్పడాలి
- మూలాలను మరవకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సముపార్జించుకోవాలి
- గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రాణాలను పణంగా పెట్టి భావితరాలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో ఎందరో గిరిజన యోధులు గొప్ప పోరాటం చేశారని, వారి త్యాగాలు చిరస్మరణీయమని.. మహనీయుల ఆశయాల స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఈ నెల 15న జన జాతీయ గౌరవ దినోత్సవం (బిర్సా ముండా జయంతి) సందర్భంగా ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు గిరిజన స్వాభిమాన ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శనివారం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. గిరిజన సంక్షేమం కోసం విశేష కృషిచేస్తున్న వారితో కలిసి బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర తదితర యోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమం కోసం ఆరోగ్యం, ఆవాసం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, తాగునీరు, విద్య, మౌలిక వసతుల కల్పన తదితరాల్లో వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదుగుతూ తోటివారు ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు. బాగా చదువుకొని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకొని, సుస్థిర ఉపాధిని, జీవన ప్రమాణాలను సొంతం చేసుకోవాలన్నారు. ఒకవైపు మూలాలను మరిచిపోకుండా మరోవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, గిరిజన తండాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామస్థాయిలో కమిటీలు పనిచేస్తున్నాయన్నారు. గిరిజన ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధి రుణాలను సరైన విధంగా ఉపయోగించుకుంటూ తమతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.గిరిజన స్వాభిమాన ఉత్సవాల ప్రాధాన్యతను జిల్లా గిరిజన సంక్షేమం, సాధికారత అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి వివరించారు. గిరిజనుల విద్యకు, నైపుణ్యాభివృద్ధికి బాల భవన్ చేస్తున్న కృషిని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోసెఫ్ తంబి వివరించారు. అదేవిధంగా బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న యోధునిగా గుర్తింపు సాధించిన భగవాన్ బిర్సా ముండా పోరాట పటిమను, ఆయన ఆశయాలను డా. బి.జ్యోతిలాల్ నాయక్ వివరించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, గిరిజనులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# కాశీబుగ్గలో విషాద సంఘటనపై డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి

మరణించిన వారికి ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు

డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన విషాద సంఘటన పై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో విజయ వెంకటేశ్వ ర స్వామి ఆలయంలో విషాద ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోవడం, 25 మందికి పైగా గాయప డడం చాలా బాధాకరమన్నారు. మరణించిన వారికి ప్రభుత్వం ఒక కుటుంబానికి 50లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. క్షతగాత్రులను ప్రభు త్వం మెరుగైన వైద్యం అందించి వారిని ఆదుకోవా లని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం చాలా దురదృష్టకరమన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న అన్నారు.

# కోటి గుండెల నిరసన చప్పుడుకు కూటమి ప్రభుత్వం దిగి రావాలి

మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ఆపి తీరాలి

వాడ వాడలా కోటి సంతకాలు యజ్ఞం లా జరుగుతున్నాయి

మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గ సింహాద్రిపురం మండ లం కసునూరు, ముసల్ రెడ్డి పల్లె గ్రామాలలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మం రెడ్డి, అరవింద నాథ్ రెడ్డి, ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరగబోయే నష్టాల గురించి ప్రజలకు వివరించి ప్రజలతో సంతకాలు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీలు కట్టడం జరిగిందన్నారు. అందులో ఐదు కాలేజీలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడం జరిగిందన్నా రు. మెడికల్ కాలేజీలకు వచ్చిన 50 సీట్లను కూటమి ప్రభుత్వం వెనక్కి పంపించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నా రు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. నవంబర్ 11వ తేదీ నిర్వహించ బోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిషికేశవరెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, చెన్నకే శవరెడ్డి, ఈశ్వరయ్య, అంకల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామాంజి రెడ్డి, పుల్లారెడ్డి, పవన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, తిరుమణి రెడ్డి, తదితర వైకాపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారం

**వెంటనే స్పందించిన పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్**

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో 14 వ వార్డులోని కొత్త కుమ్మరివీధిలో మోటర్ కాలిపోయి వార్డులోని ప్రజలకు నీటిసమస్య ఎక్కువ ఉండడంతో వార్డులోని ప్రజలు మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి కొత్త మోటరు కొత్త పంపు తెప్పించి నీటి సరఫరా పునరుద్ధించాడు, వార్డులోని ప్రతి కులాయికి నీరు రావడంతో సర్పంచ్ సుధాకర్ కివార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.

# మన మిత్ర సేవలపై ప్రజలకు అవగాహన

- ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్



ప్రజాభూమి,వేంపల్లె

దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మన మిత్ర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ట్రిపుల్ ఐటీ ఏఓ డా.రవికుమార్ అన్నారు.




శనివారం ఇడుపులపాయలో ఎన్ఎస్ఎస్ విధ్యార్థులు ప్రతి ఇంటింటికీ వెళ్లి వీటి ఉపయోగం, ప్రయోజనాలను వివరించారు. మన మిత్ర ద్వారా దాదాపు 254 సేవలను పొందవచ్చని, అలాగే ఇంటి నుంచే జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తిపన్ను, విద్యుత్ బిల్లులు, హాల్ టికెట్ లు, ఫలితాలను ఫోన్ ద్వారా పొందే అవకాశం ఉందని డా.రవికుమార్ వెల్లడించారు. భువన్ టూడి ద్వారా రైతులకు సంబంధించిన సర్వే నెంబర్ లు, సరిహద్దులు, మీ భూమి పోర్టల్ ద్వారా భూ వివాదాలు, భూ హక్కులు, అడంగల్ తదితర వాటిపై సమాచారం తెలుసుకోవచ్చన్నారు. డిజిటల్ పేమెంట్, ఆన్లైన్ మోసాలు గురి కాకుండా ప్రజలకు విద్యా వాలంటీర్లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు డా.కోనప్ప, డా.రత్నకుమారి, డా.తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం ఉష శిక్షణ

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఎం ఉష లింగ సమగ్ర సమానుత్త పథకం శిక్షణ తరగతులు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. దాదాపు 15 రోజుల పాటు జరిగే శిక్షణ తరగతుల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ), విద్యార్థులకు ఉద్యోగ కల్పన తదితర అంశాలపై



ప్రతి రోజు రెండు గంటల పాటు వివరించనున్నట్లు తెలిపారు. సమాన హక్కులు, ఆదరాభిమానం అందించడం, సురక్షిత, గౌరవ ప్రదమైన పని, జీవన వాతావరణం కల్పించడం పిఎం ఉష పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పాత్ర పట్ల అవగాహన, ఉద్యోగ కల్పన అనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆశక్తి గల విద్యార్థులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనవచ్చని, మరిన్ని సమాచారం కోసం కళాశాల ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.సతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయోలా కళాశాల విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ

## తడి–పొడి చెత్తలను వేరు చేసే పరికరాన్ని రూపకల్పన

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినూత్న ఆవిష్కరణ చేశారు.విద్యార్థులు తడి,పొడి చెత్తలను వేరు చేసే ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు.ఈ పరికరం ద్వారా కళాశాల ప్రాంగణంలో తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు, పునర్వినియోగం కోసం సరైన విధంగా నిర్వహించుకోవచ్చు. విద్యార్థులు ఈ పరికరాన్ని స్వయంగా డిజైన్ చేసి, తయారు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. జోజి రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ వాణా,ఫిజిక్స్ విభాగానికి చెందిన సుజిత,విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. వారు ఈ ఆవిష్కరణ పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త దిశ చూపుతుందని తెలిపారు.

# సమస్త జీవకోటి మనుగడకు నీరు ప్రాణాధారం

ప్రజాభూమి,పులివెందుల

సమస్త జీవోకోటి మొనగాడకు నీరు ప్రాణదారమని జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి. సనాపుల్ల అన్నారు. శనివారంప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులచే పరిషత్ ఉర్దూ పాఠశా




ల వరకు నీరు శక్తి ఆదా చేయటం వలన జీవము కాపాడుకొనవచ్చు అనే అంశంపై ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పుష్కలంగా లభించే నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేయడం మంచిది కాదన్నారు.భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు చేసే రోజులు వస్తాయనటంలో అతిశయోక్తి లేదని,నీరు ఆదా చేయడం పర్యావరణ పరిరక్ష ణకు ఎలా ఉపయోగపడుతుంది అని వివరించా రు. ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ అనేది మన దైనందిక జీవితంలో అత్యంత కీలకమైన వనరు అని, అవస రంలేనప్పుడు లైట్లు,ఫ్యాన్లు ఆఫ్ చేయడం ఎల్ఈడి బల్బులు వాడడం,ఎలక్ట్రిక్ వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు రేటింగ్ చూడడం,సోలార్ ఎనర్జీని ఉపయోగించడం,ఏసీ ఉష్ణోగ్రతలను నియంత్రించటం,చార్జర్లు,అడాప్టర్లు అన్ ప్లగ్ చేయడం చాలా అవసరమని,శక్తి పరిరక్షణ కేవలం డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదని, మన పర్యావరణాన్ని భవిష్యత్తును తరాలను కాపాడడ మే మన బాధ్యత అన్నారు. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనిత మాట్లాడుతూ మనము చేసే ప్రతి చిన్న చర్య కూడా సమాజానికి చాలా అవసరం,నీటిని,ఇంధనాన్ని సమర్థవంతంగా వాడుకుంటూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వివరించారు. ర్యాలీ అనంతరం నీటిని, ఇంధనాన్ని ఆదా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. బాలనారా యణ అధ్యాపకులు వాలంటీర్లు సువర్ణ పాల్గొన్నారు.

# పేద ,మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని,మెడిక ల్ కాలేజీలు కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా మారు తుందని, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని,వైకాపా అధినేత,మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేర కు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరే కంగా కోటి సంతకాలకార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి,రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జేఎన్టీయూ విద్యార్థులకుమెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించి వారితో సంతకాలు చేయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతర గతి విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమారుతుందని,కోట్ల రూపాయ లు పెట్టి మెడికల్ షీట్లు కొనాల్సిన పరిస్థితి వస్తుం దని వారన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను ఆపాలన్నారు. లేదంటే వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు. మెడికల్ కాలేజీకి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నా రు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి



అవ్వ తాతలకు ఎప్పుడు బాసటగా ఉంటుంది ఉమ్మడి కూటమి ప్రభుత్వం - ఐటీడీపీ చింతల పూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ అన్నారు. చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ ఆదేశాల మేరకు చింతలపూడి మండలంలోని పాత చింతలపూడి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోడ నాగభూషణం మాట్లాడుతూ భర్త పింఛను తీసుకుంటూ మరణిస్తే ,నెల రోజులలోపు భార్యకు నూతన పింఛను మంజూరు చేసి, ఆ కుటుంబానికి అండగా ఉండే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ముల్లగిరి అచ్చయ్య, బీసీ నాయకులు పడమటి సుబ్బారావు ,నాయకులు నక్క భాస్కరరావు, బోడ సుగుణ్ కుమార్,ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి బోడ సాగర్, సచివాలయ సిబ్బంది సురేంద్ర, రాజేశ్వరి,పీక నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## ఎన్.టి.ఆర్ పింఛన్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం



పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణంలో వివిధ వార్డుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం అద్భుతంగా శరవేగంగా సచివాలయ సిబ్బంది ఉదయం ఆరు నుండి లబ్ధిదారుల ఇంటి వద్దనే అందిస్తున్నారని తుఫాన్ వలన ఆర్థికంగా ఇబ్బందులు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా పాలన సాగుతుందని అన్నారు ప్రతి నెల ఒకటో వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకంలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం పట్టణంలో ప్రతి వార్డులో గల కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు వారి ఇళ్ల దగ్గరే పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది దేశంలోనే ఎక్కడా లేని విధంగా వృద్ధులకు ప్రతి నెల నాలుగు వేలు దివ్యాంగులకు ఆరు వేలు పూర్తి స్థాయి వైకల్యం దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు నెల నెల పదిహేను వేల రూపాయలు అందిస్తున్న ఘనత ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని సగర్వంగా తెలియజేస్తున్నామని నిస్సహాయుల జీవితాలకు నిండైన భరోసా అందించడమే లక్ష్యంగా సంక్షేమ సారథి సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పెనుమర్తి రామ్ కుమార్ బొబ్బర రాజుపాల్ కుమార్ చెరుకూరి శ్రీధర్ గెడా సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు

## సుష్మ , శీతల్ సిస్టర్లుగా అభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు



జీవితాన్నిదేవుని సేవ కోసం అంకితం చేయడం స్ఫూర్తిదాయకమని ఆర్సిఎం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయరావు అన్నారు. ఎఫ్ సి సి ప్రెవెన్షియల్ సుపీరియర్ మరియతేరేజ్ ఆధ్వర్యంలో జానంపేట లో శీతల్, సుష్మలకు సిస్టర్లుగా పీఠాధిపతి అభిషేకించారు. సుపీరియర్ తేరేజ్ సిస్టర్లుతో కలిసి ప్రత్యేక దివ్యపూజ బలి అర్పించారు. అనంతరం సిస్టర్లుగా అభిషేకింపబడిన శీతల్ సుష్మ తొలిమాట పట్టు అర్పించారు. సుపీరియర్ తేనా మరియా సిస్టర్లు ఉన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి - ఆకివీడు

మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ ముంపు ప్రాంతాలలోని బాధిత కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు అందించారు. ఆకివీడు శివారు సమతా నగర్ ప్రాంతంలోని చెంచుల కాలనీవాసులు 67 కుటుంబాల వారికి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు, ఇన్చార్జి తహశీల్దార్ ఫరూక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో శనివారం సంఘ అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు నాలం బాపిరాజు, మాటూరు వీర వెంకట నరసింహమూర్తి, శ్రీకాకొల్లు కామేశ్వరరావు, మామిడి బాబు, సన్ శెట్టి లీలామన్నారాయణ పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పించారు.

# కూటమి ప్రభుత్వంలోనే పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం

### మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు



పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేయగలిగేది కూటమి ప్రభుత్వమేనని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శనివారం వేలేరుపాడు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నిమ్మల మాట్లాడుతూ, గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్వాసితులను నిర్లక్ష్యం చేసిందని, దానివలన నిర్వాసితులు ఎంతగానో మనోవేదనకు గురి అయిన సంగతి అందరికీ తెలి సిందేనన్నారు. గతంలోనూ తెలుగుదేశం ప్రభుత్వమే పోలవరం ముంపు గుంపులకు సంపూర్ణ నష్టపరిహారం అందించడం జరిగిందని మళ్లీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి అయిన తక్షణం జనవరి నెలలో 1000 కోట్ల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్వాసితుల ఖాతాల్లో జమ చేసిన సంగతి అందరికీ తెలిసిందని, అదే విధంగా ప్రస్తుతం మరో పదకొండు వందల కోట్లు జమ చేయడం జరుగుతుందన్నారు. దీనితో 41 కాంటూరు పరిధిలో దరిదాపు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు గృహ నాష్టపరిహారాల పంపిణీ పూర్తి కానుందని, మిగిలిన 45 కాంటూరు పరిధిలో నిర్వాసితులకు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని అది సైతం 2027 మార్చినాటికి పోలవరం ప్రాజెక్ట పూర్తి చేయటంతో పాటు నిర్వాసితులు అందరికీ సంపూర్ణ న్యాయం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిర్వాసితుల నుంచి వారి వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అందులో నిర్వాసితులు ఈ విధంగా పేర్కొన్నారు తాము అన్ని విధాల అర్హులం అయినప్పటికీ గత పాలకుల పుణ్యమా అని కొందరిని అనర్హుల్గా ప్రకటించడం జరిగిందని వెల్లడించారు. ఇదేవిధంగా గృహనాష్ట పరిహారాలు విషయంలోనూ వారికి అనుకూలమైన వారికి గృహ నష్టపరిహారాలు పెంచి ఇచ్చి మరి ఎంతోమందికి కుదించటం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు కటాఫ్ తేదీని సవరించి, తరలించేనాటికి 18 సంవత్సరాల నిండిన యువతీ, యువకులు అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని వేడుకున్నారు. ఈ విషయాలను క్షుణ్ణంగా విన్న మంత్రి అధికారుల ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రానికి జీవనాడి అయినా పోలవరం విషయంలో సర్వం త్యాగం చేసే నిర్వాసితుల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, వారిని బాధ పెట్టడం సమంజసం కాదని, అన్ని విధాల అర్హులైన వారిని ఇబ్బంది పెట్టకుండా అన్ని రకాల ప్యాకేజీలు వర్తింపచేయాలని కోరారు. త్యాగదనుల విషయంలో అన్యాయం చేస్తే ఆ పాపం ఊరికే పోదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిర్వాసితులు ఇచ్చే ప్రతి దరఖాస్తులు పున్నంగా పరిశీలించి అర్హులను గుర్తించాల్సిన అవసరం అధికార యంత్రాంగంపై ఎంతైనా ఉందన్నారు. తప్పక అర్హులందరికీ న్యాయం చేసేందుకు కృషి చేస్తామని రామానాయుడు సభాముఖంగా నిర్వాసితులకు హామీ ఇచ్చారు. ఈ సభలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, పోలవరం అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ప్రశాంతి, పోలవరం ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి, జడ్పీ చైర్మన్ ఎమ్మెల్సీలు, అధికారులు, కుక్కునూరు వేలేరుపాడు మండలాల టిడిపి అధ్యక్షులు మొలిశెట్టి నాగు, అమరవరపు అశోక్, జనసేన అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్, గణేషుల ఆదినారాయణ కూటమి నాయకులు విరివిగా పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం ఓ మధురానుభూతి

### గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు

కళాశాలలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ ఒక చోట కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ స్నేహ బంధాలను బలపరుచుకునే కార్యక్రమాన్ని దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో 1981- 1982 వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వ్యాయామ కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పి ఆర్ నారాయణస్వామి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం దెందులూరు మండలం గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ ఆధ్వర్యంలో వ్యాయామ కళాశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం వ్యాయామ కాలేజీలో చదివిన 1981-1982 సంవత్సరం పూర్వ విద్యార్థులు 70 మంది విద్యార్థులు నేడు గోపన్నపాలెం లోని వ్యాయామ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా కలవడం జరుగుతుందని అన్నారు .పూర్వ విద్యార్థులు, పోలీస్ క్రీడా ఉపాధ్యాయులుగా ,ప్రిన్సిపాల్ గా, వివిధ ప్రొఫెసర్లుగా వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరం కలిసి పూర విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించి పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పూర్వ గురువులు ప్రిన్సిపాల్ లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణస్వామి,జె ప్రభాకరరావు , జి కుసుమ కుమారి,ఈ బ్రహం, కే పురుషోత్తం,మరడాని అచ్యుత రావు,పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## నవంబర్ 20న ఢిల్లీలో మహా ధర్నా

### ఎమ్మార్పీఎస్ జిల్లా నేత ఎర్ర నాగమల్లేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు

ఢిల్లీలో ఈనెల 20న ఎమ్మార్పీఎస్ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఏలూరు జిల్లా నేత ఎర్ర నాగ మల్లేశ్వరరావు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై న్యాయవాది చేసిన దాడి రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకికవాదంపై నేరుగా చేసిన దాడిగా ఎంఆర్పిఎస్ అధినేత ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపునిచ్చారని అన్నారు. ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాల సర్వేలు నవంబర్ 20న ఢిల్లీలో జరగనున్న మహాధర్నాకు హాజరై విజయవంతం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సూచించారు.

## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదానం

ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



ఏలూరు అమీనా పేట పోలీస్ కళ్యాణ మండపంలో ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలపై, అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు రక్తదాన శిబిరం మరియు మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. అదనపు ఎస్పీ ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేసి, ప్రతి మూడు నెలలకు రక్తదానం చేయాలని సూచించారు. వైద్యసేవలు అందించిన డాక్టర్లు, వైద్య సిబ్బందికి అదనపుఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. పోలీసులు ఆరోగ్యంగా ఉండటం సమాజానికి మెరుగైన సేవలకు దోహదంచేస్తుందని పేర్కొన్నారు.

## వార్తకు స్పందించిన మున్సిపల్ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - ఆకివీడు

ఆకివీడు నగర పంచాయతీ శాంతినగర్ కి వెళ్లే రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అధ్వానంగా మారిందని ప్రజా భూమి పత్రికలో ఇటీవల ప్రచురించిన వార్తకు నాయకులు, మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే ఆ రోడ్డు మరమ్మతులు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు ప్రజల పక్షాన నిలబడి పోరాడే పేపర్లు ఇంకా ఉన్నాయని అందుకు నిదర్శనం ఈ ప్రజా భూమి పత్రిక అని కొనియాడారు.

## నిర్వాసితులకు ఆర్ అండ్ చెక్కుల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయే నిర్వాసితులకు రెండో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో కొనసాగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బూటకపు జీఓలతో ప్రజలను మోసం చేసే వైసిపి ప్రభుత్వం నిర్వాసితుల ఉసురు తగిలి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం నిర్వాసితుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి అందించాల్సిన ఆరండర్ ప్యాకేజీలు గృహ నష్టపరిహారాలు వారి వారి ఖాతాలలో నేరుగా జమ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలోనూ ఇదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం భువనేశ్వర్ పరిహారాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి ,ఏపీలో జనసేన తెలుగుదేశంతో కలిసి పని చేయటంతో రాష్ట్ర ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రక్రియ దరిదాపు 41, 45 కాంటూరు పరిధిలో 70% పూర్తయిందని మిగిలిన సేకరణ ప్రక్రియ సైతం జరుగుతుందని, 2027 నాటికి మొత్తం పూర్తిచేసి నిర్వాసితులకు అన్ని రకాల నష్టపరిహారాలు, పునరావాసాలు కల్పించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం , పూలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్వాసిత, ప్రజలు, విరివిగా పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంది : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి - పెదపాడు



దెందులూరు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా పాల్గొని పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. పెదవేగి మండలంలోని దుగ్గిరాల గ్రామంలో, అలాగే పెదపాడు మండలంలోని కలపర్రు, ఏపూరు, అప్పన్న వీడు గ్రామాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని ఫించను లబ్ధిదారులకు ఫించనులను అందజేశారు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతినెల మొదటి తారీకునే దెందులూరు నియోజకవర్గంలోని పింఛన్ లబ్ధిదారులందరికీ కూడా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వారి ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కలిసి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దెందులూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 35,571 మంది సామాజిక పింఛన్ లబ్ధిదారులు ఉండగా వారి నిమిత్తం రూ. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన 15 కోట్ల 81 లక్షల 99వేల 500 రూపాయలను (రూ.15,81,99,500/-) నెల మొదటి తారీకు నే పింఛన్ లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, మధ్యాహ్న సమయం నాటికే దాదాపు 90% పైగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కూడా పూర్తి చేయడం జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి , తమ ఇంటికి స్వయంగా విచ్చేసి పింఛన్ సొమ్మును అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి వృద్ధులు, దివ్యాంగులు సహా పలువురు పింఛన్ లబ్ధిదారులంతా ఎంతో ఆత్మీయంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు

## జగ్గంపేటలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట, ప్రజాభూమి ప్రతినిధి.



జగ్గంపేట గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు జ్యోతుల నవీన్ పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు అనే ఆలోచన తో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, భూపాలపట్నం ప్రసాద్, కోండ్రోతు శ్రీను, తుమ్మల కిషోర్, బందారు నాని తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

పలుచోట్ల నేలనంటిన వరిచేలు పరిశీలన

వైసీపీ కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్





రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి

మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టం వాటిల్లింన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదు కోవాలని రామచంద్ర పురం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ కోరారు. ఈ మేరకు శనివారం దెబ్బతిన్న వరి పంటలను రామచంద్రపురం నియోజకవర్గంలో పలుచోట్ల ఆయన వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి వెళ్ళి పరిశీలించారు. పరిశీలనలో బాగంగా వెల్ల, కందులపాలెం, తాటిపల్లి, నరసాపురపు పేట, ఓదూరు, చోడవరం గ్రామాల్లో పంటలను పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూనష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలనని వారి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం చెల్లించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, ఎంపీపీ అంబటి భవాని, వైసీపీ సర్పంచులు , ఎంపిటీసీలు, నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా ఆసరా

### పింఛన్లు పంపిణీలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి



నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేర్కొన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈమేరకు శనివారం కాజులూరు మండలం కోలంక, కుయ్యేరు గ్రామాల్లో, జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు,కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చా మన్నారు. ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. ఈ కాజులూరు ఎంపీడీవో జె రాంబాబు, కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కోలంక పిఎసిఎస్ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు,మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణ మూర్తి,అన్యం శ్రీరామచంద్రమూర్తి, డీసీ విజయగోపాలబాబు, కృష్ణ చైతన్య, బొండడా పణి, వినకోటి కిరణ్ , జనా వరప్రసాద్, పోరాట లావరాజు, గణపరెడ్డి శ్రీను,కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్ లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## సూరంపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.



దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి పులి కాటరత్నం, తోట చంద్రకాంతం, వానపల్లి పు ల్లయ్య, కేసు బోయిన సూరమ్మ తదితర లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూప్రజలకు అభివృద్ధి – సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నాం అనిఅర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచాం అన్నారు.తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం.అర్హత లేని వైసిపి నేతలు నేడు విమర్శలు చేస్తున్నారు.దేశంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్న రాష్ట్రం ఏపీ ,గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిమయం చేస్తున్నాం అని జ్యోతుల నెహ్రూ అన్నారు.మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుంది.రూ. 2 వేల నుంచి 3 వేలకు ఒకేసారి పెన్షన్ పెంచుతామని చెప్పి.. నిరుపేదలను మోసం చేసిన ఘనత వైసిపిదే.. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం అని అన్నారు.పేదల సంక్షేమం – అభ్యున్నతే మా నాయకుడికి ముఖ్యంరాజకీయం కోసం విమర్శలు చేయడం తప్ప విధానపరంగా మాట్లాడే ధైర్యం వైసిపికి లేదు అని నెహ్రూ అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 90% హామీలు అమలు చేసాం.. త్వరలో మిగిలినవి కూడా అమలు చేస్తాంరాబోయే రోజుల్లో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తాం అని ఆయన అన్నారు.కాలం చెల్లిన వైసీపీ పార్టీకి.. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదు అని నెహ్రూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, కుంచె రామకృష్ణ, సూరంపాలెం బాలు, గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్య రెడ్డి, కర్రీ చందర్రావు, అల్లం గోవిందు, అల్లం శ్రీను, నల్లాల శివ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలు, లీగల్ లిటరసీపై అవగాహన సదస్సు

అమలాపురం, ప్రజా భూమి ప్రతినిధి.




చట్టాలు ప్రజా జీవనంలో మమేకమై ఉంటూ హక్కుల పరిరక్షణలో అవకాశాలు అందుపుచ్చుకోవడంలో అవసరాలను తీర్చుకోవడంలో చట్టాలు ఎంతో ఉపకరిస్తాయని సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి పి రమణారెడ్డి తెలిపారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్ర వరం ఆదేశాల ప్రకారం, నల్సా ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, అసంఘటిత కార్మికులు దివ్యాంగుల ప్రత్యేక న్యాయ సేవలు లీగల్ లిటరసీ శిబిరాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలు న్యాయ వ్యవస్థల పట్ల అవగాహన పెంచుకుని మనశ్శాంతిగా ఆరోగ్యంగా జీవనాన్ని గడపాలన్నారు. ప్రాంసరీ నోటు మీద సంతకం చేసే సమయంలోనే అప్పు ఇచ్చేవారు సక్రమంగా నోటును నింపారో లేదో క్షుణ్ణంగా పరిశీలించుకుని తదుపరి నోట్ పై సంతకాలు చేయాలన్నారు. అప్పు లు తీసుకునే సందర్భంలో అప్రమ త్తంగా వ్యవహరించాలన్నారు. వికలాంగులు కార్మిక చట్టాలు పట్ల ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే సక్రమంగా అమలయ్యేలా చట్ట పరిధిలో న్యాయ స్థానాలు కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు వివాదాలు సందర్భంలో యదార్థ సంఘటనను కోర్టుకు నివేదిస్తే తప్పని సరిగా తగున్యాయం జరు గుతుందని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా అవాస్తవాలను కోర్టుకు నివేదిస్తే జాప్యాలు ఎదురై సరైన న్యాయం లభించదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన చట్టాలు న్యాయ సేవలు పలువురు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. తొలుతగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్మిక శాఖ ఐసీడీఎస్ స్టాల్స్ ను ఆయన పరిశీలించారు చివరిగా కార్మికులకు ఈ శ్రమ కార్డులు, పౌష్టికాహార కిట్లు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. అదనపు సివిల్ జడ్జి యస్ శ్రీ రేఖ ప్రసంగిస్తూ అసంఘటిత రంగంలోని కార్మికులకు చట్టపరమైన సేవలు పట్ల సమగ్రమైన అవగాహన కలిగినప్పుడే న్యాయం చేకూరుతుందన్నారు.పేదరిక నిర్మూలన ప్రభావ వంతమైన పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత మైన జీవనాన్ని గడపాలన్నారు.

న్యాయ సంహిత కొత్త మార్పులపై ప్రతి ఒక్కరూ అవగాహన

మహిళలు, పిల్లలు, అసం ఘటిత కార్మికులు, దివ్యాంగుల కోసం నల్సా పరిచయ చేసిన నూతన లీగల్ సర్వీ సెస్ క్యాంప్, సామాజిక న్యాయం సాధికారతను సాధించేలా రూపొందించిందన్నారు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, అసంఘటిత కార్మికులు లాంటి బలహీన వర్గాల కోసం న్యాయ సేవలను సమర్థవంతంగా అందించడమేఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు.న్యాయ సంబంధిత సమాచారం, హక్కులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు లోక్ అదాలత్ ద్వారాఉచిత న్యాయం పొందుటన్యాయ సంబంధిత సందేహాలు, దినసరి జీవితంలో ఎదురయ్యే హక్కుల ఉల్లంఘన, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారం ప్రతి ఒక్కరూ పొంది సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళా, పిల్లల భద్రత, కార్మిక హక్కులు, దివ్యాం గుల సాధికారతకోసం ఈ సదస్సు ఉపకరిస్తుందన్నారు.మహిళలు, పిల్లలు, అసంఘటిత కార్మికులు, దివ్యాంగులను గుర్తించి, వారి అవసరాలకు న్యాయ ఆధారిత సేవలపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి రహమతుల్లా ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వై శ్రీనివాస్ ఐసిడిఎస్ పిడి నాగమణి డిఆర్డిఏ పిడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నష్టాన్ని రైతులకు ప్రభుత్వం భర్తీచేయాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్.

సాగు ఎవరు చేస్తే వారి పేర్లు రైతు సేవా కేంద్రంలో నమోదు చేయాలి.

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.



కాకినాడ జిల్లా కాజులూరు మండలపరిదిలో మొంథా తుఫాన్ రైతాంగానికి చాలా నష్టం కలిగించిందని ఈ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది .ఈ మేరకు శనివారం మండలానికి చెందిన చేదువాడ గ్రామంలో జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ రైతాంగం పట్ల ప్రకృతి పగ పట్టిందని దీనికి తగ్గట్టుగా ప్రభుత్వం స్పందించి రైతన్న ఆదుకునే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .పంట నష్టం 33శాతం దాటి ఉంటే రాస్తామని ఎకరానికి 6000 వస్తుందని ఆ ఎకరంలో మిగిలిన పంట కొనుగోలు చేయబోమని ప్రభుత్వం అనడం అన్యాయం అన్నారు .మిగతా పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు . ప్రస్తుతం పంట నష్టం అంచనా వేసే గడువు వారం రోజులు పెంచాలని అప్పుడే సరియైన పంట నష్టం అంచనా వస్తుందని అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సాగులో ఎవరుంటే వారి పేరు నమోదు చేయాలని గత ప్రభుత్వం కౌలు కార్డులు రాకుండా అన్యాయం చేసిందనో ఆవేదన వ్యక్తం చేశారు రు .అదే విధానం ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఈ క్రాపు భూ యజమాని పేరా రాయించుకున్నప్పటికీ సాగులో ఉన్న రైతు పేరు నమోదు చేయాలన్నారు ప్రతి మండలంలో కౌలు కార్డులు లేనివారు ఎక్కువమంది కౌలు రైతులు ఉన్నారని అలాగని చెప్పి సాగు చేయని భూ యజమానుల పేరు రాయడం సరైంది కాదన్నారు భూ యజమానులు కూడా మానవత్వంతో ఆలోచించి కౌలు రైతులకు మేలు చేయాలన్నారు ప్రభుత్వం అలాగే రైతు సేవ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది కూడా కౌలు రైతుల పట్ల చిత్తశుద్ధితో ఆలోచించాలని కోరారు. కౌలు రైతుల సమస్యలపై శుక్రవారం కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి కలెక్టర్ సన్మోహన్,అగ్రికల్చర్ జెడి విజయకుమార్ లను కలిసి ఈ విషయంపై చర్చించామన్నారు ఈ కార్యక్రమంలో చేదువాడ సర్పంచ్ గంజా దేవి సూరిబాబు, కుడిపూడి భూచక్రం ,పెంకే సూర్యనారాయణ ,రెడ్డి నరసింహమూర్తి ,గంజా కొండా ,కురుపుడి కోటేశ్వరరావు కాదా కొండ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి కి ముఖ్యమంత్రి చేతుల మీదగా అవార్డు ప్రధానం

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



ఇటీవల సంభవించిన మొంథా తుఫాను విపత్కర పరిస్థితులలో ముంపు బాధితులకు అండగా నిలిచి ప్రజలకు దగ్గరగా ఉంటూ సకాలంలో సహాయక సేవలం దించి, ప్రభావిత ప్రాంతాల్లో అత్యున్నత సంక్షేమ రక్షణ చర్యలు చేపట్టి, ప్రజానికంలో భద్రత, భరోసా కల్పించడంలో అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి ముఖ్య పాత్ర పోషించారు ప్రజా రక్షణలో ఆర్డిఓ స్ఫూర్తిదాయక విశిష్ట సేవలు అందించిన ఆమె సేవలకు విశిష్ట గుర్తింపుగా ముఖ్యమంత్రి వర్యులు చేతులమీదుగా అవార్డు ప్రధానం చేయడం అభినందనీయం.ప్రకృతి వైపరీత్యాలు, ఇటీవల తుఫాను ప్రభావిత సమయాల్లో ప్రజలను ముంపు ప్రాంతాల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో నిత్యావసరాలు, ఆహారం, వైద్యసహాయం వంటి అనేక సేవలు కల్పించడం, ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ సిబ్బంది విశేషసేవలు అందించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికసాయాన్ని వేగంగా, సమర్థంగా బాధితులకు అందజేస్తూ ఆర్డిఓ వారి నిబద్ధత, సేవా దృక్పథం మరింత ప్రభావాన్ని చూపింది. ముఖ్యమంత్రి వర్యులు ఆమె ఉజ్వలమైన సేవల్ని ప్రశంసిస్తూ, ఆర్డిఓ వారిని మెచ్చుకొని, డివిజన్ ప్రజల ఉనికి కోసం చేసిన సేవలకు గుర్తింపుగా ప్రత్యేక మొంథా వారియర్ అవార్డు మెమొంటో ప్రశంసా పత్రాన్ని శనివారం అమరావతి నందు ముఖ్యమంత్రివర్యులు చేతుల మీదుగా ప్రధానం చేశారు. ప్రభుత్వం తరఫున ప్రజలకు అనునిత్యం అండగా నిలిచేందుకు నిస్వార్థంగా కృషి చేసే అధికారులకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుంది.ప్రజల కష్టాలను అర్థం చేసుకుని సహాయక చర్యలకై ముం దుకు వచ్చి సేవలందించడం హర్షనీయం. ప్రజారక్షణలో ఆర్డీవో స్ఫూర్తిదాయక విశిష్ట సేవలు అందించారు.

## మంత్రి సుభాష్ కు ప్రశంసాపత్రం

### సీఎం చంద్రబాబు ప్రశంసలు

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.




మొంథా తుఫాన్ ప్రభావంతో అతలాకుతమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారంఉండవిల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహం నందు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి సీఎం చంద్రబాబు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లా లోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా మంత్రి సుభాష్ ని అభినందించినట్లు ఒక శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు భేష్

### ఎంపీ హరీష్ కు కితాబు ఇచ్చిన సీఎం చంద్రబాబు




ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో భేష్ అంటూ అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కితాబు ఇచ్చారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం సూచించిన ముందస్తు చర్యలకు అధికారులను సమన్వయం చేయడం, అలాగే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని తీర ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే లతో కలసి గ్రామస్తులకు సూచించడంలో చురుగ్గా వ్యవహరించడంలో హరీష్ ముందున్నారు. అలాగే తుఫాన్ తీరం దాటే సమ యంలో మంగళవారం అర్ధరాత్రి వేళ అంతిర్వేది పునరావాసానికి చేరుకుని అక్కడ ఉన్న వారికి ధైర్యం చెప్పి అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపీ హరీష్ ను ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు. తనపై నమ్మకంతో గెలిపించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత అని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు ,

## జిల్లా కలెక్టరు కీర్తి చేకూరు చేతులమీదుగా పెన్షన్4000అందుకున్న 82ఏళ్ళముసలాయన.

జగ్గంపేట. ప్రజాభూమి ప్రతినిధి.



జగ్గంపేట నియోజక వర్గం ,బూరుగుపూడి గ్రామంలో 82 సంవత్సరాల వృద్ధుడు ఇంటికి నేరుగా కారు దిగివచ్చి నవ్వుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... వయసు పైబడిన ఫ్యామిలీకి ఎన్టీఆర్ పెన్షన్ అందజేసిన గౌరవనీయులైన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తనచేతుల మీదుగారూ/ 4000 పెన్షన్ అందజేసారు.ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక 4000 రూపాయలు పెన్షన్ అందుకుంటున్న ఎన్ టి.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో భాగముగా ఈ రోజు మన జిల్లా కలెక్టర్ బూరుగుపూడి గ్రామం నందు స్వయముగా రేలంగి తాతారావు 82 సం.వయసు బడుగు బలహీన వర్గాల వారి ఇంటికి వచ్చి వారి యొక్క కష్ట సుఖాలను తెలుసుకుని వృద్యాప్య పెన్షన్ పంపిణీ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జిల్లా. పి.డి.,డిఆర్ డి ఎ మూర్తి . మండల ఎం.పి.డి ఒ. అశోక్ కుమార్ . మండల ప్రత్యేక అధికారి సత్య బిందు మండల ఎ ఎంపి సూరమ్మ . గ్రామ పంచాయతీ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది మరియు.. డాక్టర్ అడపా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'మొంథా' తుఫాన్ నష్ట నివారణకు విశేష కృషిచేసిన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కి ప్రశంస

రాజోలు, ప్రజాభూమి ప్రతినిధి.




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "మొంథా" తుఫాను నష్ట నివారణకు విశేష కృషిచేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కి ప్రశంసా పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే సేవలు గుర్తించి ప్రశంసా పత్రం ఇచ్చినందుకు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# మహర్షి వాల్మీకి దివ్యాశీస్సులు మనందరిపై ఉండాలి

## - ఆకాంక్షించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

మహర్షి వాల్మీకి దివ్య ఆశీస్సులు మనందరి పైన ఉండాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గం అమిద్యాల గ్రామంలో మహర్షి వాల్మీకి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుతో కలిసి ఎంపీ మాట్లాడుతూ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మానవుడికి ఆదర్శనీయమని, ఆయన దివ్యజ్ఞానం లోకానికి మార్గదర్శకమైందని అన్నారు. రామాయణం వంటి గొప్ప రచన ప్రజలకు అందించి ఉన్నత జీవనం ఎలా సాగించాలో రామాయణంలో చూపించారని కొనియాడారు.

**అనంతపురం రూరల్‌లో....**

వాల్మీకి మహర్షి జయంతి వార్షికోత్సవం సందర్భంగా జిల్లా పరిధిలోని అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతీనందున్న అజయ్ ఘోష్ కాలనీలో శుక్రవారం వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వాసులు ఏర్పాటు చేసిన భూమిపూజ అనంతరం ఎంపీ మాట్లాడుతూ, ఆదికవి మహర్షి వాల్మీకి సమాజానికి చూపిన సన్మార్గం, ధర్మబోధలు ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు . ఆయన రామాయణం ద్వారా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన విశిష్ట మహర్షి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, ఎర్రప్ప, హక్కులప్ప, నరసింహులు, హాస్పిటల్ కమిటీ మెంబర్, స్థానిక నాయకులు, వాల్మీకి సోదరులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి పల్లె బాట : ఎమ్మెల్యే పి ఏ వీరయ్య



ప్రజా భూమి,లేపాక్షి:

గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి పల్లె బాట కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో పల్లెబాట జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పలు వీధుల్లో పర్యటించారు. ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, జయచంద్రలు గ్రామంలో డ్రైనేజీలు, రహదారులు తదితర సమస్యలను పిఏ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పిఏ వీరయ్య మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆరాతీయాలని ఆదేశించారన్నారు. సమస్యలు పూర్తిగా గుర్తించిన తర్వాత అందుకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వము నుండి నిధులు మంజూరైన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఏ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ నరసింహామూర్తి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం





ప్రజాభూమి, ముదిగుబ్బ

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ముదిగుబ్బలోని ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖ నేతలు, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, దీపప్రజ్వలనతో పూజలు నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం తెలుగు రాష్ట్రాల ఆవిర్భావ చరిత్రను స్మరించుకుంటూ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. “తెలుగు మాట్లాడే ప్రాంతాల వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారు. ఆయన త్యాగమే ఆంధ్ర రాష్ట్రానికి పునాది అయింది,” అని రాయలసీమ పొలిటికల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య ఫెడరేషన్ మండల అధ్యక్షులు కృష్ణం మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఆర్యవైశ్య ఫెడరేషన్ జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు సునీత, సభ్యులు జయశ్రీ, సునీత, మాధవి, సంగీతలక్ష్మి, భాను పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబటి హరినాథ్, గునిపల్లి నాగరాజు, చినమకూరి శ్రీధర్, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

# ఆలయ జీర్ణోద్ధారణకు నవీన్ నిశ్చల్ రూ.10 లక్షల వితరణ

## -ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్, డాక్టర్ బివి సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బి. నవీన్ నిశ్చల్ హిందూపురం సమీపంలోని ధాళవాటం లక్ష్మీనరసింహస్వామి ఆలయ జీర్ణోద్ధారణకుకు భారీగా విరాళం అందించారు. ఆలయంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల కోసం తన తండ్రి పేరిట నిర్వహిస్తున్న డాక్టర్ బి.వి.సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవీన్ నిశ్చల్ రూ. 10,30,000/- వితరణగా అందజేశారు. ఈ మేరకు శనివారం దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నవీన్ పాల్గొని ఆలయ కమిటీ ప్రతినిధులకు ఈ విరాళాన్ని అందజేశారు. ఆలయ జీర్ణోద్ధారణ కుంభాభిషేకం కోసం నవీన్ భారీగా విరాళం ఇవ్వడం పట్ల ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ, తన తండ్రి డాక్టర్ బి.వి సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ పేరిట ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా జీర్ణోద్దారణ కుంభాభిషేకం, ఐదు రోజులపాటు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఈ విరాళం అందజేసినట్లు తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఎంపీ అంబికా ఘన నివాళి



ప్రజాభూమి, అనంతపురము

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం అనంతపురం పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు త్యాగమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మూల కారణమన్నారు. ఆయన చూపిన త్యాగమార్గం ఎల్లప్పుడూ మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, నవంబర్ 1న ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చా నర్సింహులు, నాగభూషణం, హాస్పిటల్ కమిటీ సభ్యులు నర్సింహులు, రామ్మోహన్ చౌదరి, లవకుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ స్పందనతో కస్తూరిబా బాలికల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

## సేవే ధ్యేయంగా సత్యకుమార్ యాదవ్ చర్య - గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులు పాఠశాలలో తాగునీటి సమస్యను ప్రస్తావిస్తూ, అక్కడ ఉన్న ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని, దీని వలన విద్యార్థినులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను గమనించిన బీజేపీ కార్యకర్త వెంటనే మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కి తెలియజేశారు. హరీష్ బాబు వెంటనే ఆ విషయం పై స్పందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి సమాచారం అందించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే చర్యలు తీసుకుని, పాఠశాలలో కొత్త ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయించి, సంజీవపురం గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినుల వినియోగానికి అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ “ప్రజల సమస్యల పట్ల మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందన ఎప్పుడూ వేగవంతంగా ఉంటుంది. విద్యార్థినుల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా ఆయన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు మా బీజేపీ కార్యకర్తలందరం ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఇది మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రజా సమస్యల పట్ల ఎంత కట్టుబడి ఉన్నారు చాటిచెబుతోంది” అన్నారు.

# దొరిగల్లు జెడ్‌పి హై స్కూల్ విద్యార్థినుల ఘనత

## పాఠశాలకు కీర్తితెచ్చిన లతా, అనూ, స్నేహ - యోగా విభాగంలో ప్రేరణగా నిలిచిన కార్తికేయ ప్రతిభకు ప్రశంసలు

## ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మెరిసిన విద్యార్థులు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని దొరిగల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు తమ ప్రతిభతో మరోసారి పాఠశాలకు కీర్తి తెచ్చారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బత్తలపల్లి ఆర్డిటి మైదానంలో నిర్వహించిన డివిజన్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థినులు అసాధారణ ప్రతిభ కనబరచారు. ఈ పోటీల్లో 9వ తరగతి విద్యార్థినులు లతా, అను, స్నేహ ట్రిపుల్ జంప్ విభాగంలో మెడల్స్ సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత పొందారు. వీరి ప్రతిభ పాఠశాల ప్రతిష్ఠను మరింతగా పెంచిందని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, పీడీ జగదీష్ తెలిపారు. అథ్లెటిక్స్ జోనల్ స్థాయిలో అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణమని, త్వరలో జరగబోయే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయ బృందం ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం.కార్తికేయ, ఇటీవల జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విషయం విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది. “పాఠాలతోపాటు క్రీడా కార్యక్రమాలు కూడా విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి కీలకం,” అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరాన్ని వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పాఠశాల, గ్రామం, ఉపాధ్యాయుల నుండి ఘనాభినందనలు ...విజేతలను ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, పాఠశాల కమిటీ సభ్యులు ఘనంగా అభినందించారు. జిల్లాస్థాయిలో మరింత ప్రతిభ కనబరచి పాఠశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ చారి, గోపాల్, నారపరెడ్డి, నాగేంద్ర ప్రసాద్, విరూపాక్షి, బాబు, చంద్రకళ, ఖాదర్ భాషా, శ్రీలక్ష్మి, స్కూల్ కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ ఉషోదయ హై స్కూల్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం మాట్లాడుతూ.. నవంబర్ 1 తెలుగువారికి.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు సువర్ణక్షరాలతో లిఖించిన రోజు. భాషా ప్రాయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిన రోజు. ప్రతి ఏడాది ఇదే తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి గలవాడ అని నినదిస్తారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలంతో ఏర్పడిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు మాట్లాడే ప్రాంతాన్ని వేరు చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు ఉద్యమించారు. తెలుగువారందరినీ ఏకతాటపైకి తెచ్చి సుదీర్ఘ పోరాటం చేశారు. నిద్రాహారాలు వదిలి నిరాహార దీక్షను చేపట్టిన ఆయన 1952 డిసెంబరు 15న స్వరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేశారు. ఆయన ఆత్మార్పణం తెలుగు ప్రజల ఉద్యమానికి ఊపిరి పోసింది. 1953 అక్టోబరు 1న భాషా ప్రాయుక్త రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్ కు కర్నూలు రాజధానిగా ఉండగా తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్రకెక్కారు. 1956 సంవత్సరం నవంబరు 1న నిజాం సంస్థానంలోని తెలంగాణ ప్రాంతంతో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవతరించింది. విశాలాంధ్ర అవతరణతో తెలుగు ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చారు. 2014 జూన్ 2న తెలుగువారు ప్రాంతాలుగా విడిపోయినా ప్రజలుగా ఒక్కటై జీవిస్తున్నారు. ప్రాంతాలుగా విడపోయాక ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నవ నిర్మాణానికి ప్రతీకగా మారుతోంద. నవ్యాంధ్రప్రదేశ్ గా అవతరిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే రూపుదిద్దుకుంటోంది. నేడు ప్రభుత్వం, ప్రజలు అమరజీవ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకుంటూ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. నేటి వేడుకల్లో భాగంగా, రాష్ట్ర రాజధాని ప్రాంతంలో, అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, అభివృద్ధి కోసం తెలుగు ప్రజలందరూ ఏకమై నవ నిర్మాణానికి పునరంకితం కావాలని అవతరణ దినోత్సవం ప్రతి ఏడాది గుర్తు చేస్తోంది. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల చేత దేశభక్తుల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, జయ రామ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి నియమాంకం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప జిల్లా పార్టీ అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కంపూడి రాజా సిఫారసు మేరకు శాసనమండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధమ్మ ఏపీ ఫుడ్ కమిషన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి ఆశీస్సులతో చిత్తా గిరి ప్రణీత్ రెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడం జరిగింది ఈ నియమాంక విషయం తెలిసినా వెంటనే పోరుమామిళ్ల నాయకులు యువకులు గిరి ప్రణీత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేసిన పిమ్మట అందరూ ర్యాలీగా వెళ్లి గోవింద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సాహవంతుడు యువకుడు గతంలో నియోజకవర్గ యువ నాయకునిగా పనిచేసిన ప్రణీత్ రెడ్డి సేవలు నియోజకవర్గంలోనే కాక రాష్ట్రంలో కూడా ఉపయోగ పడాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు పోరుమామిళ్ల సీనియర్ నాయకురాలు కిష్టమ్మని కలిసి వారి ఆశీస్సులు కూడా తీసుకున్నారు ఈ సందర్భంగా ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని చిత్తశుద్ధితో పార్టీకి పనిచేసే యువకులలో ఉత్తేజం నెలకొల్పి 2029 లో జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకునే అంతవరకు అహర్నిశలు కష్టపడతానని నాపై నమ్మకంతో ఈ పదవి నాకు ఇచ్చిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్త రవి ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షులు సి. బాషా, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, కల్లూరు రమణారెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల పరిశీలకులు ఓ ప్రభాకర్ రెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, గాజులపల్లె రవిచంద్రరెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, రాజీవ్ భాషా ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేట శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో

# శాస్త్రోక్తంగా మహాకుంభరాధనం, జలాధివాసనం

ప్రజాభూమి ఒంటిమిట్ట:





అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని తాళ్ళపాకలో 108 అడుగుల శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల విగ్రహం వద్ద నిర్మితమవుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవం శనివారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం మహాకుంభరాధనం, జలాధివాసనం వంటి వైదిక కార్యక్రమాలు భక్తి పూర్వకంగా నిర్వహించారు ఉదయం భగవత్పుణ్యాహవాచనం, మనోన్మాన శాంతి హోమం, అగ్నిమధనం, పంచకుండాలలో అగ్నిప్రణయనం, మహాకుంభరాధనం, చక్రాజమండలారాధన, ద్వాదశాక్షర, అష్టాక్షర, షడక్షర, విష్ణుగాయత్రీ, పంచసూక్త పూర్వక మూర్తి హోమం, వేద-ప్రబంధ పారాయణాలు, పూర్ణాహుతి, శాత్తుమొర, తీర్థగోష్టి తదితర కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం మూర్తి హోమం, చతుఃస్థానార్చన, వేద-ప్రబంధ-విష్ణుసహస్రనామ పారాయణం, జలాధివాసనం, పూర్ణాహుతి వంటి వైదిక కర్మలు నిర్వహించనున్నారు. నవంబర్ 2న ఉదయం విమానగోపురం, ప్రసాదములకు ఛాయాధివాసం, కర్మాంగ స్నపనం, మూర్తి హోమం, స్నపన తిరుమంజనం, శయ్యాధివాసం, వేద పారాయణాలు, జీవాధి తత్వన్యాస హోమం, పంచసూక్త హోమం తదితర కార్యక్రమాలు జరుగనున్నాయి నవంబర్ 3న ఉదయం 4 గంటల నుండి 5 గంటల మధ్య విగ్రహ ప్రతిష్ఠ, అష్టబంధన సమర్పణం జరుగనుంది. ఉదయం 9 గంటలకు మహా పూర్ణాహుతి అనంతరం మహాకుంభాభిషేకం, ప్రాణప్రతిష్ఠాన్యాసం, ప్రథమ కాలారాధనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీనివాస కల్యాణం, ప్రాకారోత్సవం, ధ్వజావరోహణం వేడుకగా జరగనుంది ఈ మహోత్సవ సందర్భంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 108 అడుగుల విగ్రహం సమీపంలోని ధ్యానమందిరంలో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు భవ్యంగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాలలో టిటిడి డిప్యూటీ ఈవో ఎ. శివప్రసాద్, ఏఈవో బాలరాజు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ బాలాజీ, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రాని ఎస్సీ, ఎస్టీ ఎంఎస్ఎమ్ఈ పారిశ్రామికవేత్తలు నవంబర్ 3న కలెక్టరేట్‌కు రావాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

ప్రజా భూమి ఒంటిమిట్ట:




రాష్ట్రంలో ఎంఎస్ఎమ్ఈల ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసిన సబ్సిడీ రాని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు కడప కలెక్టరేట్‌కు చేరుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ, “ఎంఎస్ఎమ్ఈ పథకంలో పరిశ్రమలు స్థాపించిన అనేక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి రావలసిన బ్యాక్‌ఎండ్ సబ్సిడీ అందుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకులు రుణాలపై అధిక వడ్డీలు వసూలు చేస్తుండగా, కొందరి పరిశ్రమలు సీజ్ చేయబడుతున్నాయి” అని తెలిపారు ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన రూ.904 కోట్లలో కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు కేటాయించడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద పారిశ్రామికవేత్తలకు వేల కోట్లు మంజూరు చేస్తూ, చిన్న పారిశ్రామికవేత్తలను పట్టించుకోవడం లేదని విమర్శించారు ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగబోతున్న ఇండస్ట్రియల్ సమ్మిట్‌లో పెద్ద కంపెనీలకు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అదే ఉత్సాహం ఎంఎస్ఎమ్ఈల పట్ల చూపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నవంబర్ 3వ తేదీన కడప కలెక్టరేట్‌లో జరిగే ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక’ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని, తదుపరి ఉద్యమ కార్యాచరణను అక్కడే ప్రకటిస్తామని గాలి చంద్ర తెలిపారు.

# క్యాట్ -2025 పోటీ పరీక్ష లలో ప్రతిభ కనపరిచిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల లో క్యాట్ -2025 పోటీ పరీక్ష ఫలితాలలో లెవెల్ -2 కు 88 మంది విద్యా ర్థులు ప్రతిభ కనబరిచారని ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ ఓబయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల నుంచి సెప్టెంబర్ 16 న నాలెడ్జ్ అసెస్మెంట్ -25 కు హాజరైన 535మంది విద్యార్థుల్లో 88 మంది లెవెల్ -2 ఎంపికై ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు. ఈ ఫలితాలకు శ్రీ చైతన్య స్కూల్ రూపొందించిన టెక్నో -సి -బ్యాచ్ వంటి పటిష్టమైనప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్ అంకితభావంతో పనిచేసే అధ్యాప కులు కారణమని వారు తెలిపారు. ఇలాంటి ఫలితాలు ఇంకెన్నో సాదించాలని, ప్రతిభ కనబర చాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ఫలి తాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో -ఆర్డి నేటర్ మురళీధర్, డీన్ వరదరాజులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అద్దెకు మున్సిపల్ గదులు బహిరంగ వేలం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి మునిసిపల్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న గదులను అద్దెకు బహిరంగ వేలం నిర్వహి స్తున్నట్లు మున్సిప ల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజే శారు. 7వ తేదీ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు మున్సిపాలి టీలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నియమ నిబంధనలు, ఖాళీ గా వున్న షాప్ రూముల వివరములు తెలుసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో సంబందిత రెవెన్యూ అధికారిని సంప్రదించాలని ఆయన కోరారు.

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

ప్రజాభూమి, పులివెందుల



ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్,మున్సిపల్ కమిషనర్ రాముడు లు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహనీయుడుఅన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాల ర్పించిన పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, ఖాదర్, రెవెన్యూ అధికారి ముని కుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యంపై అవగాహన

## - ఎన్ఎస్ఎస్ అధికారి డా.ఓబుల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం, ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు అధికారి డా.ఓబుల్ రెడ్డి వెల్లడించారు. శనివారం తంగేడుపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అమల్ ఆరోగ్య రాజ్ మానసిక వికాసంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పర్యావరణ కాలుష్యం వల్ల పంట దిగుబడి పెంచేందుకు, అధిక రసాయన ఎరువుల వాడకం ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, వీటి నివారణకు ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకం అని డా.ఓబుల్ రెడ్డి వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ కేంద్రం కోఆర్డినేటర్ బ్రహ్మం మాట్లాడుతూ జీవామృతం, ఘనమృతం, మీనా అస్త్రం, పంచగవ్యం వంటి వాటిని ఎలా తయారు చేయాలి, ఎలా ఉపయోగించాలి, వీటి వల్ల కలిగే ఫలితాలను వివరించారు. అంతేకాకుండా హెల్త్ అధికారిణి సంధ్యా ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలని వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షమీనా బాను, ఉపాధ్యాయుడు రాఘవరెడ్డి, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## టిడిపి నేతల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేత

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట మండలంలోని మండపంపల్లి, కుడుమలూరు గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం టిడిపి జెడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు ఫిష్ రమణ ఆధ్వర్యంలో జరిగింది కుడుమలూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకేసుల భాష, చెన్నయ్య, స్థానిక టిడిపి కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. లబ్ధిదారుల చేతుల మీదుగా పెన్షన్ మొత్తం అందజేయడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జెడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. ఎన్డీఏ కూటమి పరిపాలనలో ప్రతి వర్గానికీ మేలు జరుగుతోందని పేర్కొన్నారు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని, ప్రజలు ఈ పరిపాలనలో బ్రహ్మానందంగా జీవిస్తున్నారని ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు కార్యక్రమం ముగింపులో నాయకులు గ్రామస్థులతో మాటలాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు.


# కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కాశీ బుగ్గ తొక్కిసులట ఘటన చాలా బాధాకరమని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. తొక్కిసలాటలో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రైవేట్ దని ఒడిశా రాజ కుటుంబం తిరుమలపై అలిగి కాశీబుగ్గలో గుడి కట్టారు. గుడి జులైలోనె ప్రారంభమైంది పెద్దఎత్తున భక్తులు వస్తారని ఆలయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటే ఇంతటి ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. క్యూలైన్లో మహిళల మధ్య గొడవ జరిగి తోపులాట జరగడం చాలా బాధాకరమని కళ్యాణ్ చక్రవర్తి వారికి సానుభూతి తెలియజేశారు.

# పోరుమామిళ్లమేజర్ పంచాయతీ సర్పంచ్ యనమలసుధాకర్ ఆధ్వర్యంలో పింఛన్ కార్యక్రమం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణంలోని మూడో సచివాలయం నాలుగో సచివాలయ పరిధిలో బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ మరియు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె.రితీష్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛను సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులకు పెన్షనర్స్ కు 4000 వికలాంగులకు 6000. పెన్షన్ ను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మేజర్ పంచాయతీ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో పింఛన్ కార్యక్రమం. జరిగినది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్వేసు, షరీఫ్ పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన టిడిపి నాయకులు

## శుభాకాంక్షలు తెలిపిన ఒంటిమిట్ట, సిద్ధవటం నేతలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

కడప మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు శనివారం కడప ఆర్ – బి అతిథి గృహంలో టిడిపి నేతలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల మాజీ ఎంపీపీ బొడ్డే లక్ష్మీనారాయణ నాయుడు, సిద్ధవటం మాజీ జడ్పీటీసీ సభ్యులు చలమయ్య యాదవ్ శ్రీ వెంకయ్య నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు నాయకులు మాజీ ఉపరాష్ట్రపతికి పూలగుచ్ఛం అందజేసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ అభ్యున్నతికి, రాష్ట్ర అభివృద్ధికి శ్రీ వెంకయ్య నాయుడు చేసిన సేవలను స్మరించారు శ్రీ వెంకయ్య నాయుడు నాయకుల ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువత సామాజిక సేవ, రాజకీయ వ్యవస్థలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. దేశ భవిష్యత్తు ప్రజాస్వామ్య విలువలను కాపాడే యువత చేతుల్లోనే ఉందని అన్నారు కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో జరిగిన బాలోత్సవం

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను విద్య పట్ల ఒత్తిడికి గురి చేయవద్దు
- విద్యార్థులు విద్య తో పాటు అదనపు పాఠ్య కార్యక్రమాలలో పాల్గొనడం కూడా చాలా ముఖ్యం
- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

విద్యార్థులకు చదువుతోపాటు అదనపు పాఠ్య కార్యకలాపాలలో పాల్గొనడం కూడా చాలా ముఖ్యం అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగవ బాలోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసినటువంటి బాలోత్సవ%శీ% కార్యక్రమం పండగ వాతావరణంలో ఉందని ఇలాంటి కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు అదనపు పాఠ్య కార్యకలాపాలలో పాల్గొనడం కూడా చాలా అవసరమని, వీటి వలన పిల్లలలో సృజనాత్మక శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. ఎక్కువ శాతం మంది పిల్లలను క్లాస్ రూమ్ గదులుకే పరిమితం చేయడం జరుగుతుందనీ అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఒకటవ తరగతి నుంచే విద్యార్థులు డాక్టరు, ఇంజనీర్ కావాలని లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, ఇతర అవసరాలు దృష్ట్యా ఇంగ్లీష్ భాష పైన ఎక్కువ దృష్టి పెట్టడం, కళాశాలల్లో , పాఠశాలల్లో ఇంగ్లిష్ భాషలో మాట్లాడాలని నిబంధన పెట్టడం వలన విద్యార్థులు తెలుగు బాషపై పట్టు కోల్పోతున్నారని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహించడం వలన పిల్లలలో నమ్మకం, ప్రేరణ కలిగి ఆదర్శ విద్యార్థులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు ఈ మధ్య కాలంలో చెడు వ్యసనాలకు గురవుతున్నారని ఇలాంటి కార్యక్రమాలను జరపడం వలన చెడు వ్యసనాల వైపు దృష్టి వెళ్ళకుండా చేయగలగవచ్చన్నారు. ఇలాంటి కార్యక్రమాలను జిల్లాల్లో మరిన్ని జరపాలని ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా జిల్లా యంత్రాంగం అందిస్తుందని ఇక్కడి వచ్చిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అని తెలిపారు. జిల్లా విద్యాశాఖాదికారి మాట్లాడుతూ బాలోత్సవం కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుగుతుందని ఈ కార్యక్రమానికి తిరుపతి నుంచే కాకుండా చుట్టుప్రక్కల కాకుండా ప్రాంతాల పాఠశాలల విద్యార్థులు కూడా హాజరవడం జరుగుతుందని తెలిపారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులందరినీ ఒకే వేదిక మీద తీసుకువచ్చి 35 రకాల వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పాఠాలు వినడం, పరీక్షలు రాయడం మాత్రమే కాకుండా అదనపు పాఠ్య కార్యకలాపాలలో పాల్గొనడం వలన వారిలో ఒక నమ్మకం, పోటీ తత్త్వం పెరుగుతుందని, విద్యార్థులకు ఇది ఒక అదృష్టమని తెలిపారు. పెద్ద ఎత్తున ఈ బాలోత్సవ%శీ% కార్యక్రమాలను ఇక్కడ ఏర్పాటు చేసిన బాలోత్సవ%శీ% కమిటీ చైర్మన్, సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సాంఘిక సంక్షేమ అధికారి మాట్లాడుతూ సాంఘిక వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులు కోసం సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మరమ్మత్తులు, మౌలిక వసతులు కోసం పరిపూర్ణంగా సమగ్ర మరమ్మత్తులు జరిగే విధంగా డి.ఎం.ఎఫ్. సి.ఎస్.ఆర్. ఫండ్స్ ద్వారా వసతి గృహాలను మోడల్ వసతి గృహాలుగా తీర్చిదిదాలని లక్ష్యంతో రూ.30 కోట్లు జిల్లా కలెక్టర్ మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్ ముందుండి మమ్మల్ని నడిపిస్తున్నారనీ తెలిపారు. పేద విద్యార్థుల్లో మానసిక ధైర్యం ఆత్మ విశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వారి సహకారంతో వసతి గృహాలలోని విద్యార్థులకు యోగా, మెడిటేషన్ నేర్పించేలా కృషి చేస్తున్నారు. విద్యార్థులలో పోటీతత్త్వం పెంచేలా బాలోత్సవ%శీ% కార్యక్రమాలను ఏర్పాటు చేసిన బాలోత్సవ కమిటీ చైర్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు. బాలోత్సవం కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి బాలోత్సవం పిల్లల కోసం పనిచేసే ఒక సృజన వేదిక అని వారి కోసం ఒక కళాప్రపంచాన్ని సృష్టించాలనేది మాయొక్క సంకల్పమన్నారు. పిల్లలలో సామాజిక స్పృహ , దేశ భక్తి, సమిష్టి తత్త్వం పెంపొందించడం, చదువుల ఒత్తిడి నుండి బయటపడేలా అవగాహన కల్పించాలనే ఆశయంతో ప్రతి ఏటా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో వారి యొక్క సామర్థ్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో విద్య, శాస్త్రీయ, సంస్కృతిక రంగాల్లో 35 అంశాల్లో 75 విభాగాలుగా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి కే.వి.ఎన్ కుమార్, బాలోత్సవ కమిటీ చైర్మన్ టెంకాయల దామోదరం, కస్తూరిబా గాంధీ ట్రస్టు చైర్మన్ పి.సి. రాయలు, రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజేంద్ర శెట్టి, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ రమేష్ నాథ్ లింగుంట్ల, క్రియా పిల్లల పండుగ సెక్రెటరీ కాకినాడ జగన్నాథ రావు, ఎస్.జి.ఎస్. కాలేజ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# శరవేగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ..

**ఆరూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తు రాజా, బూత్ కన్వీనర్ విడవలూరు వెంకట సాయి ఆరూరు టిడిపి గ్రామ పంచాయతీ బూత్ సెక్రటరీ ఉక్కు దయ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిన వేళ...లబ్ధిదారుల్లో ఆనంద హేళ -**





ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆరూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తు రాజా, బూత్ కన్వీనర్ విడవలూరు వెంకట సాయి, ఆరూరు టిడిపి గ్రామ పంచాయతీ బూత్ సెక్రటరీ ఉక్కు దయ, స్వయంగా శుక్రవారం ఉదయం పింఛన్ల పంపిణీ లబ్ధిదారులకు అందజేశారు. కూటమి ప్రభుత్వం సదుద్దేశంతో పింఛన్లను పంపిణీ చేస్తుందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆరూరు పంచాయితి పింఛన్ల పంపిణీలో లబ్ధిదారుల స్పందనఅడిగి తెలుసుకున్నారు.పెన్షన్ అందుకున్న తర్వాత అవ్వ,తాతలు, వితంతువులు, దివ్యాంగుల మొహాలలో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు.ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ విడవలూరు వెంకట సాయి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ పంపిణీ జరుగుతున్న రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే, సచివాలయ సిబ్బంది, నేరుగా వెళ్లి పెన్షన్ ఇస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆరూరు టిడిపి నెలమల్లి ముత్తు రాజా, అధ్యక్షులు, బూత్ కన్వీనర్ విడవలూరు వెంకట సాయి,ఆరూరు టిడిపి గ్రామ పంచాయతీ బూత్ సెక్రటరీ ఉక్కు దయ సూళ్లూరు రాజయ్య, సూళ్లూరు సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తీ భవనం నందు సబ్సిడి పై వ్యవసాయ పరికరాలు రైతులకు పంపిణీ చేసిన

**- మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, ఏపీఎం గున్నయ్య**



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం స్త్రీ శక్తి భవనం నందు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గ్రూపులుగా శనివారం ఏ పి ఎం గున్నయ్య, మరియు మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు అధ్వర్యంలో సబ్సిడి పై వ్యవసాయ పరికరాలు, పవర్ స్ప్రేయర్స్ 70,పరదాలు 60 అమౌంట్ కట్టిన రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిషోర్ నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలు, పవర్ స్ప్రేర్స్, పరదాలు, కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి ని, మీ గ్రామ సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,మరియు తిరుపతి పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు దువ్వూరు సుధాకర్ రెడ్డి, ఏపీఎం గున్నయ్య ,బీసీ సెల్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచురామాచారి , తాడిమేడు సర్పంచ్ ఈదురు సుందరయ్య , రాకాతి చెంచు రాఘవులు, ఆరూరు ఫీల్డ్ అసిస్టెంట్ బల్లి ఉదయ్, బూత్ కన్వీనర్ ఈదురు మురళి ,సిసి కృష్ణ సిబ్బంది, రైతులు, తదితరులు,పాల్గున్నారు...

# రామచంద్రపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఆర్డీవో రామ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ రామచంద్రపురం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని సి రామాపురం ఎస్టీ కాలనీలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులు ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అర్హులందరికీ అందించడంతో వారందరూ సంతోషంగా ఉండారన్నారు. సచివాలయ సిబ్బంది కూడా ఉదయం 6:30 గంటలకే మండలంలోని గ్రామాలలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించడం జరుగుతున్నదన్నారు. మొదటి రోజే 100% పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ మధుసూదన్ రావు, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు, కూటమి నాయకులు కేసులు నాయుడు, నరసింహారెడ్డి , కోలాహరిప్రసాద్ , విజయ్ కుమార్, మునిరామిరెడ్డి, సురేంద్ర నాయుడు, హరి ప్రసాద్, రవి , కార్యకర్తలు రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# హాథిరాంజీ మఠం ను పాత తరహాలోనే పునర్నిర్మిస్తాం

- మఠం ను మొత్తంగా కూల్చివేస్తారనే అపోహలు వద్దు
- హాథిరాంజీ మఠం నందు బంజారా భక్తులకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తాం
- హాథిరాంజీ మఠం పై ఎవరు ఎలాంటి భయాందోళనలు పడనవసరం లేదు
- హాథిరాంజీ మఠం పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలి
- జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:


హాథిరాంజీ మఠంను పూర్వం ఉన్న భవనం లాగా పాత తరహాలోనే పునర్నిర్మిస్తామని, హాథిరాంజీ మఠం నందు బంజారాలకు మొదటి ప్రాధాన్యతతో వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు హాథిరాంజీ మఠం పునర్నిర్మాణం కొరకు ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని స్థానిక తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మరియు ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యలతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ హాథిరాంజీ మఠం కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీ సూచనల మేరకు మనం ఒక ఎక్స్పర్ట్ కమిటీని నియమిస్తూ వారి యొక్క సూచనలు సలహాలను కూడా తీసుకున్నామని అన్నారు. హాథిరాంజీ మఠం మొత్తంగా కూల్చివేస్తారని అపోహలు నెలకొన్నాయని అలాంటివి అపోహలు పడవద్దని గాంధీ రోడ్డు వైపున ఉన్నటువంటి భాగం మాత్రమే ధ్వంసం అయిందని, హాథిరాంజీ మఠమును మొత్తంగా 10 జోన్లుగా విభజిస్తే అందులో ఉత్తరం వైపున ఉన్నటువంటి రోడ్డు మొదటి అంతస్తు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యాయని తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రసన్న కుమార్ మరియు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ డైరెక్టర్ ఆర్.ఎన్,ఎస్ మూర్తి విజయవాడ వారు తెలిపారన్నారు. అందులో ఉత్తరం వైపు ఉన్న రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు పూర్తిగా ధ్వంసమయ్యాయని, అలాగే కారిడార్ కూడా ధ్వంసమయిందని రూఫ్ కూడా చాల వరకు పాడయిందని అన్నింటిని కూడా పునర్నిర్మాణం చేయవచ్చని పరిశీలించి తెలిపారన్నారు. పూర్వం దీనిని మద్రాస్ టెర్రస్ రూఫింగ్ టెక్నాలజీని ఉపయోగించి నిర్మించారని, అదే తరహాలో ఇప్పుడు పునర్నిర్మాణం చేయవచ్చన్నారని తెలిపారు. ఇందులో కేవలంసున్నపు మోర్టారు, చెక్క, ఇటుకలను మాత్రమే ఉపయోగిస్తారని, ఇందులో సిమెంటు, కాంక్రీటు మరేవి లేవని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం దీనిని రెయిన్ ఫారెస్ట్ సిమెంట్ కాంక్రీట్ అని పిలుస్తామన్నారు. త్వరితగతిన పునర్ణిర్మాణం చేసి బంజారాలకు సంబంధించి భక్తులకు వసతి సౌకర్యం, వ్యాపారస్తులకు కూడా వారి సౌకార్యార్థం దుకాణాలను అందుబాటులోనికి తిసుకోస్తామని తెలిపారు. కావున హంథిరాంజీ మఠ0ను అధికారులు, సాంకేతిక నిపుణుల సమన్వయంతో పునర్నిర్మించుటకు కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయవలసినదిగా ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్.డి.ఓ రామ్మోహన్, శ్రీ కాళహస్తి ఈ.ఓ బాపి రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యుటిఫికేషణ్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేష చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటి మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ నరసింహ చారి, హంథిరాంజీ మఠం ఇంజనీర్, మునిసిపల్ కార్పోరేషన్ ఇంజనీర్ లు, తిరుపతి తహసీల్దార్ సురేష్,పలు రాజకీయ ప్రజా ప్రతినిధులు, దుకాణాదారులు పాల్గొన్నారు.



# మహిళ రైతుల అభివృద్ధి "ప్రభుత్వ లక్ష్యం" : డీఆర్డిఏ పిడి శోభన్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలో మండల మహిళా సమాఖ్య నందు శనివారం మహిళా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రామచంద్రపురం మండలం నందు ప్రభుత్వ సహకారంతో (ఎఫ్ పి ఓ) ఏర్పాటు కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్. పి. ఓ ఏర్పాటు చేయడం వల్ల రైతులే గిట్టుబాటు ధర నిర్ణయించుకోవచ్చు, రైతులు పండించే పంటలు,కాయగూరలకు మార్కెటింగ్ కల్పించుకోవచ్చు, రైతులకు కావాల్సిన యాంత్రికరణ వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు, రైతులకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణలు పొంది తక్కువ పెట్టుబడి తో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేసి అధిక దిగుబడులు గణనీయంగా పెరుగుతోంది , దళారీ వ్యవస్థను అరికట్టవచ్చును. కావున ప్రభుత్వం కల్పించిన ఎఫ్.పి.ఓ నందు మండలం లో ఉన్న మహిళా రైతులు ( ఎఫ్.పి. జి) వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు గా ఏర్పాటు చేసుకొని ఎఫ్ .పి. ఓ తో రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం గురుమూర్తి, ఎఫ్. పి. ఓ అధ్యక్షురాలు లక్ష్మి,మహిళా రైతులు, సి సి లు పార్వతమ్మ, సుధాకర్, అరుణ, స్వర్ణలత , వెలుగు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు





# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- 3వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నవంబర్ నెల 3 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నవంబర్ నెల 3 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎన్టీఆర్ బరోసా ఫించన్‌తో పేదలకు చేయూత

- దిగువ పుత్తూరులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఫించన్ పంపిణీ
- పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ, సీసీ రోడ్డు ప్రారంభం
- ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా, ఇళ్ళు ఇస్తాం
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం





ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం

ఎన్టీఆర్ బరోసా ఫించన్ పంపిణీతో కూటమి ప్రభుత్వం పేదలకు, బాధితులకు చేయూతను అందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.నవంబర్ ఒకటవ తేదీని పురస్కరించుకొని శనివారం కేవిబి పురం మండలం దిగువ పుత్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదగా అందించారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదగా భూమి పూజ చేశారు. తదుపరి గ్రామంలో నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు.


**ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా, ఇళ్ళు ఇస్తాం**

నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా తో పాటు ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఇల్లు లేని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి కెవిబి పురం


తిరుపతి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .శనివారం నాడు శ్రీకాళహస్తిలోని సుందరయ్య భవన్లో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనులు చేసిన కూలీలకు సక్రమంగా బిల్లులు చెల్లించడం లేదని 7 ఎనిమిది వారాలు బిల్లుల రాక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కూలీలకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీల్లో వస్తున్న అవినీతి ఆరోపణపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకొని కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అసైన్మెంట్ భూములపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కుల చేతుల్లో ఉన్న డీకేటి భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. డీకేటి పట్టాలు పొంది నేటికీ సాగులో లేని భూముల పట్టాలను రద్దుచేసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.రెవెన్యూ ఫారెస్ట్ మధ్య వివాదాస్పద భూములను జాయింట్ సర్వే నిర్వహించి వివాదాల పరిష్కరించి పేదలకు భూ పంపిణీ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు .ప్రభుత్వం స్పందించకపోతే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా భూ పోరాటాలకు సిద్ధమవుతుందని పేదలందరూ ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు టి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు నలుగురి రమణయ్య ,ఆముద, జిల్లా కమిటీ సభ్యులు తిరుపాల్ బాల గురవయ్య, కృష్ణయ్య, శంకరయ్య ,ముని శంకర్ జెకె రమణయ్య ,సుబ్బయ్య, ఆర్ మురుగేష్, దినమని బాలసుబ్రమణ్యం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను జనసేన పార్టీ స్వాగతిస్తుంది..!

- గ్రేటర్ విస్తరణలో పుదిపట్ల-పెరుమాళ్ళపల్లి చేర్చండి..


ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:

తిరుపతి నగర అభివృద్ధి కొత్త దశలోకి అడుగిడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రేటర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ప్రణాళికతో ఈ ఆధ్యాత్మిక నగరం త్వరలో విస్తరించబోతోంది.. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను జనసేన పార్టీ స్వాగతిస్తూందని అయితే ఈ విస్తరణలో కొన్ని సామాజిక, ఆర్థికంగా కీలకమైన గ్రామాలు మిస్సైనట్లు గుర్తించినట్లు చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ పేర్కొన్నారు.ఈ అంశాన్ని శనివారం జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతి రూరల్ మండలంలోని పుడిపట్ల, పెరుమాళ్ళ పల్లి గ్రామపంచాయతీలు తిరుపతి నగరానికి కేవలం భౌగోళికంగా మాత్రమే కాకుండా, జీవన విధానంలోనూ సన్నిహితంగా అనుసంధానమై ఉన్నాయని ఆయన తెలిపారు. “ఈ పంచాయతీలు తిరుపతి మున్సిపల్ పరిమితులకు అతి దగ్గరగా ఉన్నాయి. ప్రజలు ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, రవాణా వంటి ప్రతీ అంశంలో తిరుపతిపైనే ఆధారపడుతున్నారు. అలాంటప్పుడు వీటిని విస్తరణలోంచి మినహాయించడం అన్యాయం”



అని దేవర మనోహర పేర్కొన్నారు. గ్రేటర్ తిరుపతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ లక్ష్యం సమగ్ర పట్టణాభివృద్ధి, సమర్థవంతమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక పౌర పరిపాలన అని తెలిసిన విషయం. కానీ ఈ లక్ష్యాలు సాధ్యమవ్వాలంటే, నగర పరిసర గ్రామాలు కూడా చేర్చబడాలి అని ఆయన పేర్కొన్నారు. పుదిపట్ల, పెరుమల్లపల్లి వంటి గ్రామాలు ఇప్పటికే తిరుపతి నగర పరిధిలో కలిసిపోయినట్టే రోజువారీ జీవన ప్రవంతిలో ఉన్నాయి. తిరుపతి నుంచి రోజూ వందలాది మంది విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు ఈ గ్రామాలకు వస్తున్నారు. తిరుపతి నగర విస్తరణలో ఇవి చేర్చబడితే, ప్రజా సేవల పంపిణీ మరింత సమతుల్యంగా, సమర్థంగా ఉంటుంది. విస్తరణ సమతుల్య అభివృద్ధి దిశగా సాగాలి. సామాజికంగా, ఆర్థికంగా తిరుపతితో కలిసిపోయిన గ్రామాలు వెలుపల ఉండకూడదు. పై అంశాలను ప్రస్తావిస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వాకా మురళి,నాగశేషు,మురళి,ప్రసాద్,బాల తదితరులు పాల్గొన్నారు.

## చిట్టమూరు మండలంలో 85 శాతం పైగా పింఛన్ల పంపిణీ: -ఎంపీడీవో ఉమామహేశ్వరరావు




ప్రజాభూమి ప్రతినిధి– చిట్టమూరు

మండల కేంద్రమైన చిట్టమూరులో శనివారం ఉదయం ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ జితేంద్ర పెన్షన్లను పంపిణీ చేశారు. మండలంలో 85శాతం పైగా పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వర రావు తెలిపారు.ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి బయోమెట్రిక్ తీసుకుని పింఛన్లను అందజేసినట్లు పేర్కొన్నారు. మండలంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 5761 పెన్షన్లకు రెండు కోట్ల 45 లక్షల 37వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన వారందరికీ శనివారం సాయంత్రంలోగా పింఛన్లు పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించామన్నారు.

## యోగులపర్వతం కార్తీక దీపోత్సవం - దివ్యంగా నిర్వహణకు సిద్ధం





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి దివ్య ఆశీస్సులతో, పవిత్ర యోగులపర్వతం వద్ద జరిగే కార్తీక దీపోత్సవం నవంబర్ 5, 2025 న భక్తి, వైభవాలతో జరగనుంది. ఈ పవిత్ర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆహారం, త్రాగునీరు, మరియు ఇతర అవసరమైన సదుపాయాలు సమగ్రంగా సిద్ధం చేయబడ్డాయి. భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తిశ్రద్ధలతో దీపోత్సవంలో పాల్గొనునట్లు చర్యలు తీసుకున్నారు. ఉదయం నుండే అభిషేకలు పూజలు మొదలవుతాయి దీపోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా 6 అడుగుల ఎత్తైన దివ్య దీపం (కొప్పర) 1503 కేజీల నెయ్యి మరియు 2000మీటర్లు ఒత్తు సిద్ధం చేయబడింది. ఈ దివ్య దీపం ధర్మం, భక్తి, లోకకల్యాణం యొక్క ప్రకాశాన్ని ప్రతిబింబిస్తూ, ఆధ్యాత్మిక సందేశాన్ని వ్యాప్తి చేస్తుంది.వేలాది భక్తులు దీపాలు వెలిగించి, ప్రకృతి, ప్రజల, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయనున్నారు. ఈ దివ్యోత్సవానికి భక్తులందరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

## ముని లక్ష్మి హత్య కేసును ఛేదించిన నాగలాపురం పోలీసులు



నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి

తిరుపతి జిల్లా, నాగలాపురం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అక్టోబర్ నెల 25వ తేదీ ఒంటరి మహిళ ముని లక్ష్మి(55)ని హత్య చేసినట్లు నాగలాపురం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఫిర్యాదు ఆధారంగా పుత్తూరు డిఎస్పి రవికుమార్, పుత్తూరు రూరల్ సీఐ రవీంద్ర సంఘటనా స్థలానికి విచ్చేసి పరిసరాలలో విచారణ చేపట్టారు. వీరితోపాటు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృందం హత్య జరిగిన ఇంటిలో తనిఖీలు చేపట్టారు. స్థానికుల ద్వారా కొంత విషయం తెలుసుకున్న పోలీసులు, పట్టణంలో లభ్యమైన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా జిల్లా ఎస్పీ, డిఎస్పి ల ఆదేశాల మేరకు సత్యవేడు సిఐ మురళి నాయుడు పర్యవేక్షణలో నాలుగు బృందాలు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అక్టోబర్ 31వ తేదీ తిరుపతి మంగళం ప్రాంతంలో హంతకులుగా భావిస్తున్న నీలి దుర్వాసులు(55) నీలి మునీశ్వరిని పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. వీరి నుండి రూ 2,47,100లు విలువైన 35.300 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముని లక్ష్మి కి చెందిన రెండు బంగారు చైన్లు, రెండు జతల కమ్మలు, ఒక జత మాటీలు, రెండు ఉంగరాలు, ఒక బంగారు ముక్కుపుడక హంతకుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ఉదయం మీడియాకు వివరించారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. హంతకులుగా భావిస్తున్న ఇద్దరు వ్యక్తులు గతంలో తమిళనాడులో ఇంటి యజమాని భార్యను హత్య చేసిన కేసులో జీవిత ఖైదు విధింపబడి 14 ఏళ్ళు జైలు శిక్ష అనుభవించి అనుభవించి వచ్చారని సిఐ మురళి నాయుడు తెలిపారు. హత్య చేసిన నీలి దూరువాసులు, నీలి మునీశ్వరిని సత్యవేడు కోర్టుకు శనివారం తరలించినట్లు సిఐ తెలిపారు హత్య కేసును వారం రోజుల్లో చేదించిన సత్యవేడు సిఐ మురళి నాయుడు, నాగలాపురం ఎస్ఐ సునీల్, ట్రైనీ ఎస్ఐ ప్రసాద్, ఏఎస్ఐ షణ్ముగం, ప్రత్యేక దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డిఎస్పీలు అభినందించినట్లు సిఐ తెలిపారు.

## విద్యార్థులు ఆనందంతో చదవాలి



ప్రజాభూమిప్రతినిధి: తొట్టంబేడు

తొట్టంబేడు మండలంలో దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ నందు మొదటి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కృత్యాలు తో ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఒత్తిడి లేని అభ్యసనంతోనే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని అన్నారు. ఆయన పప్పెట్స్‌తో వినూత్న రీతిలో అభినయ గేయాలు చెప్పించారు. ఆటలు,పాటలు,బొమ్ లతో విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు.

## వేగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సింగల్ విండో ఛైర్మన్



ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం పంచాయతీలో నవంబర్ ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు సచివాలయం సిబ్బందితో పెన్షన్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి తంగేళ్లపాలెం సింగల్ ఇండో చైర్మన్ భాస్కర్ ముదిరాజు ఆధ్వర్యంలో జరిగింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను తొట్టంబేడు గ్రామంలో తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ పంచాయతీ అధికారులతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు గ్రామ నాయకులు ,కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 02 నవంబర్ 2025


## ఉగ్రాణం చెల్లెమ్మకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి నివాళులు..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీ మూడవ వార్డు సభ్యులు రవి అత్తగారైన ఉగ్రాణం చెల్లెమ్మ ఆకస్మికంగా మరణించడంతో ఆమె భౌతిక కాయాన్ని రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి శనివారం సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. చెల్లెమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆమెకు నివాళులు అర్పించిన వారిలో చంద్రగిరి మండల వైఎస్ఆర్‌సీపీ నేతలు వున్నారు.

## భగవాన్ బిర్సా ముండా జన్మదినోత్సవ వేడుకలు ప్రారంభోత్సవం

**నవంబర్ 1 నుండి 15 వరకు**

**భగవాన్ బిర్సా ముండా జన్మదినోత్సవ వేడుకలు**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, ప్రభుత్వ సూచనలు మేరకు జరుపబోవు జనజాతీయ గౌరవ దినోత్సవం భగవాన్ శ్రీ బిర్సా ముండా జన్మదినోత్సవ వేడుకలు ప్రారంభోత్సవం జరిగినది అని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి బి. రాజా సోము ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం తిరుపతి పట్టణం, బైరాగి పట్టేడ లోని గిరిజన భవనం నందు ప్రారంభించబడినవి. తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుట, గిరిజన భవన్ నుండి అన్నా క్యాంటీన్ మీదగా తిరిగి గిరిజన భవన్ వరకు కార్నివాల్ చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన సలహా మండలి సభ్యులు యం. సుబ్బయ్య, గిరిజన భవన్ చైర్మన్ వి. వెంకటరమణ నాయక్, హరి చౌహన్, సరస్వతమ్మ, విజయ కుమార్ నాయక్, టి శ్రీనివాసులు, మురుగ నాయక్, శివా నాయక్, చందమామల బాలకోటయ్య, అక్కులప్ప నాయక్ ఇతర గిరిజన సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయడం జరిగినది.

## మానవత్వం చాటుకున్న యడకుప్పం కిషోర్ లావణ్య దంపతులు

**ప్రమాదంలో గాయపడిన బాధితుడికి నేను వున్నాను అంటూ ఆదుకున్న కిషోర్ దంపతులు**

**20000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కిషోర్**

**భవిష్యత్ లో ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుని వెళ్ళి సహాయం చేస్తా యడకుప్పం బాలచంద్ర(కిషోర్)**

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్



సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని దేగలపాళ్ళెం లో నివాసం ఉంటున్న పృథ్వి ఈశ్వర్ శ్రీహరికోట లో చిన్న పని చేసుకుంటూ జీవిస్తున్నారు. పృథ్వి ఈశ్వర్ కి పాపం ఇద్దరు పిల్లలు, ఇద్దరు పిల్లలు సైతం అంగవైకల్యం గల వారు. అంగవైకల్యం తో వున్న బాధపడకుండా తన ఇద్దరు పిల్లలును చక్కగా చూసుకుంటూ జీవనం గడిపేవాడు. పాపం విధిరతా వల్ల పృద్వి ఈశ్వర్ శ్రీహరికోట లో విధులు పూర్తి చేసుకుని శ్రీహరికోట నుంచి సూళ్లూరుపేట కు వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో పృద్వి గాయపడి కోమాలోకి వెళ్ళి పోయాడు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, యువనేత, సూళ్లూరుపేట రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు యడకుప్పం బాలచంద్ర(కిషోర్)శ్రీమతి లావణ్య దంపతులు మేము ఉన్నాం అంటూ ఆదుకున్నారు. కిషోర్ కు తెలిసిన వెంటనే పృద్వి నివాసం కు చేరుకుని తన వంతు సహాయం గా 20000 వేల రూపాయలను అందించి గొప్ప మనసు చాటుకున్నారు. మానవత్వం కలిగిన మంచి మనిషి కిషోర్. కిషోర్ కుటుంబం గత 10 సం!! ల నుంచి ఆపదలో వున్న అనారోగ్యంతో బాధపడుతున్న కష్టాల్లో వున్న వారికి అప్పన్న హస్తం అందిస్తూ వున్నారు. ఈ సందర్భంగా యడకుప్పం బాలచంద్ర కిషోర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినా పృద్వి కుటుంబం ను దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. మా ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ గారి దృష్టికి తీసుకుని వెళ్ళి సహాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## సమయానికి పింఛన్ వృద్ధుల ముఖాల్లో వెలిగిన ఆనందం!



ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు

ప్రతి నెలా ఒకటవ తేదీ ఉదయం6 గంటలకు ప్రభుత్వ పింఛన్లు సమయానికి అందడంతో, పింఛను దారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తమ కష్టకాలంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయం జీవనాధారంగా మారిందని వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. తిరుచానూరులో, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముఖేష్, బీసీ సెల్ జనరల్ సెక్రటరీ తిరుపతి రూరల్ వాసు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఇద్దరూ స్వయంగా హాజరై పింఛనుదారుల చేతుల మీదుగా పింఛన్లు అందజేస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్ అందుకున్న వృద్ధులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ, ఇంత సమయపాలనతో సాయం అందించినందుకు అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ప్రభుత్వం పింఛన్లు సమయానికి అందించడం ద్వారా సామాజిక న్యాయం సాధించడమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందన్నారు. తిరుచానూరులో పింఛన్ పంపిణీ కార్యక్రమం శాంతియుతంగా, పారదర్శకంగా సాగింది.

## రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ పోటీలను ప్రారంభించిన సాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తిలో విక్రం టెన్నిస్ అకాడమీ నందు అండర్ 14 అండర్ 17, అండర్ 19 పోటీలను ఘనంగా శాప్ చైర్మన్ అని రవి నాయుడు ప్రారంభించారు. ఈ పోటీలలో ఉమ్మడి 13 జిల్లాల నుంచి జిల్లాకు 30 మంది చొప్పున 390 మంది క్రీడాకారులు రాష్ట్ర నలు మూలల నుంచి శ్రీకాళహస్తికి విచ్చేసారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు వచ్చే నెల ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారు కాబట్టి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తి పట్టణ టిడిపి అధ్యక్షులు విజయకుమార్ , చెంచయ్య నాయుడు శ్రీకాళహస్తి క్లబ్ కార్యదర్శులు బి జె ప్రసాద్ ,మన్మధ రావు విక్రమ్ అకాడమీ చైర్మన్ ప్రవీణ్ ఇతర టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ జిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి కిషోర్ కుమార్ మరియు భార్గవి సమక్షంలో నిర్వహించారు. పౌండర్ డా. ప్రవీణ్ ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణం తరహాలో తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**జేఈవో వి. వీరబ్రహ్మం - వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలి**

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)



తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పండుగ వాతావరణం తరహాలో ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి జేఈవో వీ. వీరబ్రహ్మం అధికారులకు సూచించారు. తిరుపతి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి ఉన్నతాధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, భక్తుల రద్దీని ముందస్తుగా అంచనావేసుకుని అందుకుతగ్గట్లు వారం రోజుల ముందే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శాఖలవారీగా అనుమతులు పెండింగ్ లో ఉంటే వెంటనే అప్రోవల్ తీసుకుని పనులను వేగవంతం చేయాలన్నారు. అమ్మవారి గరుడ వాహన సేవ, గజ వాహన సేవ, పంచమి తీర్థం రోజున భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉందని, భక్తుల రద్దీకి తగ్గట్లు అన్నప్రసాదాలు, క్యూ లైన్లు, సెక్యూరిటీ, పద్మసరోవరంకు ప్రవేశం, నిష్క్రమణ, మెడికల్, పారిశుద్ధ్యం పనులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. తిరుమలలో విద్యుద్దీపాలంకారాలు, ఫలపుష్ప ప్రదర్శన ఏవిధముగాన్కైతే భక్తులను ఆకట్టుకున్నాయో అదేరీతిలో తిరుచానూరులో ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ , గార్డెన్ విభాగాధికారులను ఆదేశించారు. తిరుపతి, తిరుచానూరు పరిసర ప్రాంతాలు పారిశుభ్రంగా ఉండేలా పంచాయతీ అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నవంబర్ 16 అంకురార్పణ నుండి పంచమి తీర్థం వరకు అధికారులు రాజీపడకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చలువ పందిళ్లు, రంగోళీలు, పిఏ సిస్టమ్, ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాబృందాల ప్రదర్శనలు ఉండాలన్నారు. భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదాలు అందించేలా నవజీవన్, తోళప్ప గార్డెన్స్, పూడీ, హైస్కూల్ ప్రాంతాలలో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పంచమి తీర్థం రోజున అలిపిరి నుండి తిరుచానూరు వరకు పడి ఊరేగింపులో భక్తులకు ముందస్తుగా సమాచారం తెలిసేలా ప్రకటనలు ఇవ్వాలని, భక్తులకు తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య సేవలు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన శ్రీవారి సేవకులను సమీకరించుకోవాలన్నారు. ఎస్వీబీసీ ద్వారా బ్రహ్మోత్సవాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలను అందించాలన్నారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించిన జేఈవో అధికారులకు పలు సూచనలు చేశారు.

**బ్రహ్మోత్సవాల వాహన సేవల వివరాలు**

నవంబరు 11వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు. 17-11-2025 (సోమవారం) ధ్వజారోహణం( ధనుర్ లగ్నం) న్నశేషవాహనం. 18-11-2025(మంగళ వారం) పెద్దశేషవాహనం హంసవాహనం. 19-11-2025(బుధవారం) ముత్యపుపందిరి వాహనం సింహవాహనం. 20 -11-2025(గురువారం) కల్పవృక్ష వాహనం హనుమంత వాహనం. 21 -11-2025(శుక్ర వారం) పల్లకీ ఉత్సవం గజవాహనం. 22-11-2025(శనివారం) సర్వభూపాలవాహనం సాయంత్రం స్వర్ణరథం, గరుడవాహనం. 23-11-2025(ఆదివారం) సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం. 24-11-2025(సోమవారం) రథోత్సవం అశ్వ వాహనం. 25-11-2025(మంగళవారం) పంచమి తీర్థం ధ్వజావరోహణం. నవంబర్ 26న పుష్పయాగం. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ టి.వి. సత్యనారాయణ, ఎఫ్ఎఅండ్ సీఏవో ఓ. బాలాజీ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఐటి జీఎం డి. పణికుమార్ నాయుడు పలువురు డిప్యూటీ ఈవోలు, అర్చకులు బాబు స్వామి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ

**మట్టి ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సాయం**

**- కుటుంబాన్ని ఆదుకోవాలని విద్యుత్ శాఖ సీఎండీని కోరిన ఎమ్మెల్యే**

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడుకండ్రిగ



బుచ్చినాయుడు కండ్రిగ విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ సాంబయ్య శుక్రవారం విధి నిర్వహణలో ఉంటూ కరెంట్ షాక్ తో మరణించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి చేరుకొని సాంబయ్య భౌతిక కాయానికి త్వరగా పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించే విధంగా చర్యలు చేపట్టారు. అనంతరం సాంబయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ.10 వేలు మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం అందించి, విద్యుత్ శాఖ సీఎండీ శివశంకర్ తో మాట్లాడి ప్రభుత్వం ద్వారా అన్నీ విధాలుగా ఆదుకుంటామని బరోసా కల్పించారు. సాంబయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిమూలం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## తొట్టంబేడు మండలంలో ఇంటింటికీ పెన్షన్ పంపిణీ

**- మండల టీడీపీ నాయకత్వంలో జరిగిన కార్యక్రమం**

ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు



శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలో టిడిపి నాయకులు అధికారులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలోని వృద్ధులు, వికలాంగులు, మరియు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వేగంగా చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ ప్రజలు ఈ చర్యపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, మాజీ ఎంపీపీ సంగవరం చంద్రారెడ్డి, శ్రీనివాస యాదవ్, యమాలయ రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు పేట బ్రదర్స్



ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యత అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం, మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా మొదటి శనివారం అయినందున తొట్టంబేడు మండలం , కాసరం పంచాయతీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి , తేజ ,ప్రదీప్ కుమార్, నవీన్, మనీ, భాను ప్రకాష్, మహేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



# ఉత్తమ సేవలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు

## మొంథా తుఫాన్ సమయంలో ఎమ్మెల్యే బండారు సేవలకు గుర్తింపు




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి

కొత్తపేట – మొంథా తుఫాన్ ముందస్తు చర్యలతో పాటు, తుఫాన్ సమయంలో సహాయక చర్యల్లో ముందుండి సేవలందించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును ప్రశంసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పురస్కారాన్ని అందించి సత్కరించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో తుఫాను విపత్తులో ఉత్తమ సేవలు అందించిన 175 మందిని గుర్తించి వారికి ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తుఫాన్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాలు అందజేశారు. కొత్తపేట నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పునరావాస ఏర్పాట్లలో కీలక పాత్ర పోషించారు. రావులపాడు, వానపల్లి తదితర పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. ప్రతీ బాధితుడికి అండగా నిలిచారు. తుఫాను ప్రభావం తగ్గిన వెనువెంటనే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పంట నష్టపోయిన అన్నదాతలను కలిసి భరోసా అందించారు. ఎమ్మెల్యే సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి శనివారం పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ అనునిత్యం ప్రజాసేవ ధ్యేయంగా పనిచేసే తన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ పురస్కారం ద్వారా తనపై మరింత బాధ్యత పెరిగిందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

## రాచపల్లి లో ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్స్ పంపిణి చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్.టీ.ఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ శనివారం పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెన్షన్‌లు ఆమె అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు అనే ఆలోచన తో అర్హుడైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయ విగ్రహం నిర్మాణానికి భక్తుల శ్రమ సేవా యే నిదర్శనం...

## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం కి లక్ష 25 వేల రూపాయలు విరాళం ఇచ్చిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలంలోని చిన శంకర్లపూడి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి 45 అడుగుల ఎత్తైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలోశాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో గ్రామస్తులు నిర్మించిన ఈ విగ్రహం భక్తుల శ్రమ, సేవా భావానికి నిదర్శనం గా నిలిచింది.ఎమ్మెల్యే సత్యప్రభ ఈ విగ్రహ నిర్మాణం నకు తన వంతు సహాయంగా 1,25 వేల రూపాయలు ఆలయ కమిటీ వారికి విరాళంగా ఆమె శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్తపాడు నియోజకవర్గం లో ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఉండాలి అని ఈ సందర్భంగా కోరుకున్నానుఅని ఆమె అన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం పొట్టి పొట్టి శ్రీ రాములు జయంతి వేడుకలు

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘము ఉపాధ్యక్షుడుగొల్లపూడి త్రిమూర్తులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి అయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కౌన్సిలర్లు అలమండ చలమయ్య,బొద్దిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి కూడా హాజరై పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి రోజునే ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టమని ఆంధ్ర రాష్ట్ర కోసం ఆరోజుల్లో పొట్టి శ్రీరాములు సుమారు50 రోజులు అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకుని వచ్చిన మహానుభావుడని కొనియాడారు.అనంతరం గొల్లపూడి త్రిమూర్తులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకకి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకి హాజరైన నాయకులు అందరికీ తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,చిక్కాల లక్ష్మణరావు,వాగు కామేశ్వరరావు, గ్రంధి కృష్ణ,రత్నాజీ, గొల్లపూడి సత్యనారాయణ,జి. సత్తిబాబు,మువ్వ మూర్తి,జి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# నన్నయలో పొట్టి శ్రీరాములు జయంతి




ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు కొనసాగించాలని విసి ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీశనివారం అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు కొనసాగించాలని అన్నారు. రాష్ట్ర అవతరణను పురస్కరించుకుని ఛాయాచిత్రాలను ప్రదర్శించారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగాన్ని చేసి ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఆవిర్భావానికి కారణమయ్యారని, ఆ మహనీయుని త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ మన రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ వివిధ జిల్లాల మరియు రాష్ట్ర రాజకీయ, వ్యవసాయ, సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి విద్యార్థులకు ఉన్న అవగాహనను పలు ప్రశ్నల ద్వారా అడిగి వారిని ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి స్వామి, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. జోతిర్మయి విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కే. జోసెఫ్ స్టీఫెన్, డాక్టర్ఎం. నానిబాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. గోపాలకృష్ణ మరియు ఇతర విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల విద్యార్థులు పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ప్రదర్శించిన రాష్ట్ర సమాచారాన్ని తిలకించారు.

# కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయ విషాద ఘటనపై మాజీ ఎంపీ చింతా అనురాధ తీవ్ర దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎంపీ



ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.ఏకాదశి సందర్భంగా భారీగా భక్తులు చేరుతారని తెలిసినప్పటికీ, ప్రభుత్వం మరియు స్థానిక అధికారులు ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం ఈ విషాదానికి కారణమని ఆమె అన్నారు. తోపులాటలు జరగడం, రెయిలింగ్ ఊడిపోవడం వంటి విషయాలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని అనురాధ మండిపడ్డారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆలయాల్లో భక్తుల రక్షణ కోసం క్రమబద్ధమైన భద్రతా ప్రణాళికను ప్రభుత్వం రూపొందించాలని అనురాధ సూచించారు.

# నిర్వాసితుల సమస్యలను మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లిన జనసైనికులు





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో జన సైనికులు శనివారం ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో పోలవరం నిర్వాసితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కలిసి మండల పోలవరం నిర్వాసితుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నిర్వాసితులకు తొందరగా పరిహారం ఇప్పించాలని, గత ఐదు నెలల నుంచి వరదల వల్ల వర్షాల వల్ల నానా రకాలుగా బాధలు పడుతున్న నిర్వాసితులను ఆదుకోవాలని, ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి అని ఆయన మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ మీ మండలానికి కూడా ఈ నెలలో పరిహారం అందించే ఏర్పాట్లు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని, జనసేన నేత ములకాల సాయికృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల, కార్యదర్శి బాగుల అంజనరావు, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కాకునూరి కృష్ణార్జున రావు కి "జాతీయఉత్తమ సేవా రత్న'పురస్కారం

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

శనివారం హైదరాబాద్ లో నాంపల్లినందు గల "పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ 'బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో "అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, చూచిరేవులగూడెం గ్రామం చెందిన "కృష్ణార్జున ఫౌండేషన్ "ఫౌండర్ కాకునూరి కృష్ణార్జున రావు అతను చేస్తున్న సేవలను గుర్తించి 'తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేట్ చైర్మన్ కల్వ సుజాత "జాతీయ ఉత్తమ సేవా రత్న 'పురస్కారం' తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకునూరి కృష్ణార్జున రావు తన సొంత డబ్బులు తో గత 13 సంవత్సరాల నుండి అనాధ వృద్ధులకి నిత్యావసరసరుకులు, గోదావరి వరద బాధితులకు అన్న దాన కార్యక్రమాలు, అగ్ని బాధితులకు ఆర్థిక సాయం, ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సినిమా ఆర్టిస్టు గౌతమ్ రాజు, టీవీ సినిమా ఆర్టిస్టులు మరియు నగర పెద్దలు పాల్గొన్నారు.



# పొట్టి శ్రీరాములు జయంతి లో ఘనంగా నివాళి అర్పించిన ఏలేశ్వరం వై ఎస్ ఆర్ పి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరుడైన పొట్టి శ్రీరాములు జయంతి సందర్బంగా శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన విగ్రహనికి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరావు, బదిరెడ్డి గోవిందు, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, కోరాడ ప్రసాద్, వాగు బలరాం, పైల విజయ్,పట్టా సుబ్బారావు, ఏలేశ్వరం ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రము నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన లో తన ప్రాణాలు అర్పించిన మహనీయుడు శ్రీ రాములే అని ఆయన ఆశయ సాధన కి ప్రతీ ఒక్క ఆంధ్రుడు కృషి చేయాలని అన్నారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమి తోనే సాధ్యం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంచెలంచెలుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఎన్డీఏ కూటమి తోనే సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాజుపేట కాలనీలో ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంనీ ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం రామవరం పంచాయతి, రేకపల్లి పంచాయతీలలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మన మందరం పోలవరం నిర్వాసితులమని, పోలవరం ప్రాజెక్ట్ ప్రతి నిర్వాసిత కుటుంబం సంతోషంగా స్థిరపడాలి అని, నేడు కూటమి ప్రభుత్వం పోలవరం భూసేకరణ పునరావాసం నిమిత్తం 1000 కోట్లు నిధులు పంపిణీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నేడు జమ చేయనున్నదని అన్నారు. 2016లో నిర్వాసితులకు 700 కోట్లు ఇచ్చింది, తిరిగి జనవరిలో నిర్వాసితులకు 900 కోట్లు ఇచ్చింది, ఇప్పుడు నవంబర్లో వెయ్యి కోట్లు ఇస్తుంది, అందువల్ల అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ చంద్రన్న ఆధ్వర్యంలోని ప్రభుత్వమే నిర్వాసితులను అక్కున చేర్చుకుంది అండగా నిలబడింది, అందులో భాగమే ఈరోజు మరో వెయ్యి కోట్లు పంపిణీ చేస్తుంది, నిర్వాసితులు అందరికీ న్యాయం చేయాలనేదే కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వడ్డానపు భాగ్యలక్ష్మి, పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్, ముత్యాల భాను, పెట్ట ముత్యాలరావు, రేవు సింహాచలం, అయిపతి, రాజు, వరప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాశరావు, రామవరం వైస్ సర్పంచ్ అకోజు భాగ్యలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు గొర్రె వెంకటేష్, రేఖపల్లి పంచాయతీ ఉమ్మడివరం గ్రామంలో స్టేట్ నాయకుడు రాజేంద్రప్రసాద్, పాయం రామారావు వైస్ సర్పంచ్ పాయం లక్ష్మణరావు, పాయం భాస్కర్ రావు, చిక్కాల మురళి, సోడి మూర్తి, పాయం తమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

యు.కొత్తపల్లి, ప్రజా భూమి

సముద్ర తీరపు ఒడ్డుకు గుర్తుతెలియని మృతదేహం కొట్టుకు వచ్చిందని కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కోనపాపేట గ్రామంలో శిధిలావస్థలో ఉన్న పార్వతీ పరమేశ్వరి హేచరీ సమీపా సముద్రపు గట్టు రాళ్ల గుట్ట మధ్యలో ఇరుక్కొని కుళ్ళిన మగసవం కనిపించగా పొన్నాడ వీఆర్వో ఇచ్చిన సమాచారం మేరకు పరిశీలించగా మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి దుస్తులు లేకుండా ఉండడంతో తుఫాను కారణంగా కొట్టుకొని వచ్చి రాళ్ళల్లో చిక్కుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎస్సై తెలిపారు

# మాతృభాష ద్వారానే ఆంగ్లభాషా నైపుణ్యం సాధ్యం



ప్రజా భూమి ప్రతినిధి, తాళ్లపూడి


మాతృభాషపై మంచిపట్టు సాధించినప్పుడే ఆంగ్లభాషా నైపుణ్యం పెరుగుతుందని రచయిత పరస రాధాకృష్ణ పేర్కొన్నారు .ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా తాళ్లపూడి సెయింట్ యూజిన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం నిర్వహించిన తెలుగు భాషా ప్రావీణ్యం అనే కార్యక్రమంలో పరస రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ పిల్లలకి అర్థమయ్యేవిధంగా ఒక కథను,కవితని చెప్పి పిల్లలచేత వెంటనే చెప్పించారు. తెలుగు భాషకు ఎనలేని సేవను చేసిన మహనీయుల గురించి పిల్లలు చేసిన ప్రసంగాలు,నాట్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో సెయింట్ యుజిన్ ప్రిన్సిపాల్ జాన్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపాల్ ఆరోన్, కరస్పాండెంట్ జాన్ కిషోర్, ఉపాధ్యాయులు మురళి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# జెకె ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ కి సన్మానం....

## మండల అధ్యక్షుడు యడవల్లి భాస్కరరావుకి సన్మానం...

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి..

మండలంలోని టిడిపి కార్యాలయంలో జెకె ట్రస్ట్ చైర్మన్ చింతూరు మండల అధ్యక్షులు ఆయుర్వేద డాక్టర్ జమాల్ ఖాన్ కి టిడిపి శ్రేణులు వారి కార్యాలయంలో దుశ్యాలువాతో సన్మానించడం జరిగింది తదుపరి స్థానిక మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు కి డాక్టర్ జమాల్ ఖాన్ దుశ్యాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ మన గిరిజన ప్రాంతంలో వెలసిన మహనీయుడు జమాల్ ఖాన్ వారి సేవలు మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి దేశ దేశాల నుండి వారు ఇచ్చే ఆయుర్వేద మందుల కోసం వస్తున్నారని వారందరికీ వైద్యం అందించి ఎంతోమంది ప్రాణదాత అయ్యారు అంతేకాకుండా చింతూరు డివిజన్ పరిధిలో ఎటువంటి ఉపద్రవం వచ్చిన నేనున్నాను అంటూ వారికి ఆర్థికంగా చేయూతనిస్తున్నారు అలాగే ప్రతి గ్రామంలో ఏ సమస్య ఉన్న ఆ సమస్యను తీర్చే విధంగా పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ నేనున్నాను అంటూ ముందుండి నడిపించే మా అడివి దేవుడు జమాల్ ఖాన్ వారు మా టిడిపిలో ఉండటం మాకు ఎంతో గర్వకారణం అని అలాగే మా రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల మిరియాల శిరీష ఆధ్వర్యంలో జమాల్ ఖాన్ వారి సహకారంతో రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని పంచాయతీలను కైవసం చేసుకుంటామని వారు తెలియజేశారు, అలాగే జమాన్ ఖాన్ మాట్లాడుతూ దేవుడు నాకు ఎంతో కొంత ఇచ్చాడు దానిలో కొంత భాగం పేద ప్రజలకు పంచుతాను తప్ప నాకు ఎటువంటి సన్మానాలు అవసరం లేదని నా ప్రాణం ఉన్నంతవరకు ఆ దేవుడు విచ్చిన ఎంతో కొంత అందులో కొంత భాగాన్ని పేద ప్రజలకు పంచె విధంగా ఆ దేవుడు కరుణించే విధంగా చూడాలని ఆ దేవుని కోరుకుంటున్నాను అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలోపోడెం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు, ఐటిడిపీ ఛాంపియన్ రసూల్, గడేసుల ప్రేమ్ చందు, ఎస్ సి సెల్ కార్యదర్శి మారపాక శ్రీను, మడకం చిన్ని, ఎడ్ల రాంబాబు, హెచ్ రవి,ఎడ్ల వెంకటేశ్వర్లు, నాచుపల్లి వెంకటేశ్వర్లు, బండారు శివయ్య, ఎస్ డి సుడి,బట్టు భాస్కరరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత
### : కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



ఎన్టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక మండల పరిధిలోని ఉడరపల్లి గ్రామంలో సచివాలయం నెంబర్ 2 పరిధిలోని అంబేద్కర్ కాలనీలో సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలసామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, పేదరికమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తోందన్నారు. లబ్దిదారులను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ సమస్యలు ఏవైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అవకతవకలకు తావు లేకుండా అత్యంత పారదర్శకత జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్దిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్య వేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నా మన్నారు. సచివాలయ పరిధిలో 264 సామాజిక భద్రత పెన్షన్ల లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ క్యాటగిరీల పెన్షన్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా రూ 102 కోట్ల మొత్తాన్ని లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛనులు పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నిబంధనలతో నెలనెలా ఆర్థిక భద్రత కల్పి స్తున్నాయన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేతి వృత్తిదారులు, ట్రాన్స్ జెండర్లు, గీత, కొలిమి కార్మికులు, మత్స్యకారులు, సహజీవన కుటుంబ బాధితులు, ఇతర లబ్దిదారులకు నెల నెలా పింఛన్ అందుతోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా లబ్దిదారుల ఇంటి వద్దనే పింఛన్ అందజేయ డం ఒక ప్రత్యేకమైన అంశ మన్నారు .జియో-కోఆర్డినేట్స్ నమోదు చేయడంవల్ల పారదర్శకత పెరిగిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఉన్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, అనారోగ్యంతో బాధపడే వారికి ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు పింఛను ద్వారా లబ్ధిదారులు ఇతరులపై ఆధారపడకుండా స్వీయ గౌరవంతో జీవించవచ్చు న్నారు సామాజిక న్యాయం, జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉపకరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం జీవన భద్రత కొరకు నెల నెల పారద ర్శకంగా అందిస్తున్నారన్నారు. పింఛన్ సదుపాయం లబ్దిదారులకు రెగ్యు లర్ ఆదాయం కల్పించి, భద్రత తో కూడిన జీవన ప్రమాణాన్ని అందించ డం లో అండగా భరోసాగా ఈ పథకం నిలుస్తోందన్నారు పెదపూడి పద్మ , డి సత్య వతి భవాని శాంతి లకు వితంతు పింఛన్లు భవాని బాలు దివ్యాంగునకు దివ్యాంగ పింఛను అందించారు ఈ కార్యక్రమంలో తాహసిల్దారు దివాకర్ డిప్యూటీ డిఎంహెచ్వో శాస్త్రి డిపిఎం అన్నపూర్ణ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

రావులపాలెం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్

## మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న అరటి, ఇతర ఉద్యానసాగు క్షేత్రాలలో పరిశీలన

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల ఉద్యాన పంటలు మొంథా తుఫాన్ ప్రభావంతో సుమారు 4,356 మంది రైతులకు చెందిన 1,429 హెక్టార్లలో 33% పైబడి నష్టం వాటిల్లినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక మండల పరిధిలోని వెదిరేశ్వరం గ్రామంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో అరటి ఇతర ఉద్యాన సాగు క్షేత్రాలలో పర్యటించి పంట నష్టాన్ని పరిశీలిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఉద్యాన పంట నష్టాల లెక్కింపులో భాగంగా క్షేత్రస్థాయి సందర్శనకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక హెక్టారుకు రూ 35 వేలు నష్టపరిహారంగా నిర్ధారించిందన్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. స్థానిక రైతులతో పంట నష్టం తీరుపట్ల పై ఆరా తీశారు. శాఖాపరంగా ఒక హెక్టారు కు ఎంతవరకు లబ్ధి చేకూ రుతుంది రైతు వారి పెట్టుబడి అంశాలపై ఆరా తీశారు. ఉద్యాన పంటల్లో అరటి కూరగాయలు తదితర పంటల నష్టాలను లెక్కించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి పి శ్రీకర్, జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ, ఉద్యాన అధికారి జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు మార్కెట్ కమిటీ ద్వారా ఉల్లి, బంగాళదుంపలు పంపిణీ
### ద్రాక్షారామం మార్కెట్ కమిటీ చైర్మన్ రిషి

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



గత నాలుగు రోజులక క్రితం మొంథా తుఫాన్ ప్రభావంతో పునరావస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ద్రాక్షారామ వ్యవసాయ మార్కెట్ తరపున మార్కెట్ తరపునఉల్లిపాయలు బంగాళాదుంపలు అందజేసినట్లు ద్రాక్షారామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తెలియజేశారు. ఇప్పటికే కే. గంగవరం మండలం ,రామచంద్రపురం రూరల్ మండలాలకు అందజేయడం జరిగిందని మిగతా కాజులూరు మండలానికి అందజేయవలసి ఉందని చైర్మన్ రిశ్వంత్ రాయ్(రిషి) తెలియజేశారుఈ మేరకు శనివారంమొంత్ తుఫాన్ ప్రభావంతో పునరావాసంలో ఉన్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ద్రాక్షారామం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా 2,712 కేజీలు ఉల్లిపాయలు,2,712 బంగాళదుంపలు తుఫాన్ బాధితులకు సహాయార్థం పునరావస కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రజలకు అందించాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ నుంచి వచ్చిన బంగాళదుంపలు, ఉల్లిపాయలను శనివారం ద్రాక్షారామం మార్కెట్ యాడ్ నుంచి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ ఆధ్వర్యంలో కే గంగవరం, రామచంద్రపురం రూరల్ మండలాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో వైస్-చైర్మన్ నాగేశ్వరి నాగార్జున సభ్యులు నారపరెడ్డి బలరాం, జక్కంపూడి బాబులు, సలాది పుష్పవతి, విజయ భాస్కర్, చిన్ని కృష్ణ, రాఘవేంద్ర,వళ్ళు అర్జున్ రావు, రెడ్డి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ, కాకినాడ జిల్లాలకు సంబంధించి కౌమార దశ బాలికలకు ఆత్మరక్షణ విద్యా బోధన

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి :



ఆత్మరక్షణ శిక్షణ తరగతులు కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఇంచార్జ్ తాండ్రోతు వీర వెంకటరమణ ఆధ్వర్యంలో నవంబర్ ఒకటవ తేదీ శనివారం నుండి జగ్గంపేట గవర్నమెంట్ హై స్కూల్ హైస్కూల్ హెచ్ఎం రంగ ,పి.ఈ.టి.నాగమణి, రామవరం హెచ్ఎం కే నాగరాజుఎం రాఘవ్,గొల్లగుంట హెచ్ఎం ధర్మరాజు, పి ఈ టి కరీముద్దీన్ కళ్యాణి జగ్గంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రెండు జిల్లాల్లో స్కూల్స్ అన్నీ ట్రైనర్స్ను ఆత్మరక్షణ శిక్షణ తరగతులు చెప్పడానికి వెళ్లి ఉన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ జరుగును ఆడపిల్లలకు ఆత్మ రక్షణకు ప్రభుత్వం ఆడపిల్లలకి నేర్పించడం కోసం సర్వ శిక్ష అభియాన్ ద్వారా జరుగుచున్నది. ఆడపిల్లలు ఇప్పుడు జరుగుతున్న ఆడపిల్లల మీద జరుగుతున్న వివిధ రకాలైన లైంగిక దాడులు, భౌతిక దాడులు తగ్గించడం కోసం ఆడపిల్లలు నేర్చుకొని ఎవరినైనా తిరుగు దాడి చేయడానికి తిరిగి తప్పించుకోవడానికి నేర్పడం జరుగుతుంది. ప్రభుత్వంరాష్ట్రమంతా ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని కోచ్ టీవీ వి రమణ తెలియజేశారు.

## పిఠాపురంలో తుఫాన్ కీ బాధిత కుటుంబాలకి చేసిన సేవలకి మెచ్చి వర్మకి సీల్డ్ బహుకరించిన చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ ంలో తుఫాను చిన్నాభిన్నమైన కుటుంబాలను తుఫాన్ కు కూడా లెక్కచేయకుండా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆదుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా తెలుగుదేశం మరియు కూటమి కార్యకర్తలు చేసిన సేవలకు రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సన్మానంఇది నాకు ఎంతో తృప్తిగా ఉంది చంద్రబాబు నాయుడు గారి చేతుల మీద షీల్డ్ తీసుకున్నందుకు తుఫాన్ కి ఒక ఆలోచనతో 60 వేల ఎకరాలు పంట నష్టపోకుండా ఏలేరు వరదల నుంచి రైతుల్ని కాపాడడం జరిగింది మొంతా నుంచిఏలేరు పంట పండించుకోవడానికి నీటి కోసం ముందుగా ఉంటారుకానీ వరదొచ్చినప్పుడు అంతా పిఠాపురానికే వదిలేస్తారుఇదెక్కడి న్యాయం అందుకే వరద నీరు కూడా అన్ని కాలువలకు పంపాము మత్స్యకారి గ్రామాలను కూడా ముందుచూపుతో అందరినీ కూడా పునరావస్య కేంద్రాలకు పంపించాంఅధికారులకు సహకారాలు అందిస్తూ మంచి సౌకర్యాలు కల్పించి ఎక్కడా ప్రాణ నష్టం రాకుండా ఆస్తి నష్టం జరగకుండా కూటమి అంతా కలిసి పనిచేసింది

## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళ్లు అర్పించిన ఆర్యవైశ్య సంఘం

ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం ఆధ్వర్యంలో పచ్చిగోళ్ళ జనార్ధన రావు కళ్యాణ మండపము పొట్టి శ్రీరాములు సర్కులర్ బజార్లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకి శనివారం ఉదయం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ ముఖ్య సలహాదారు వరదా సూరిబాబు మాట్లాడుతూ తమిళనాడు ఉన్న ఆంధ్రులకు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులు బాసి ఆంధ్రులకు రాష్ట్రాన్ని సిద్ధింప చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని తెలుగు ప్రజలందరూ గుర్తించుకోవాలని అన్నారు. త్యాగమూర్తులు త్యాగాలను గుర్తించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిలో సుమారు 7 ఎకరాలలో శ్రీరాములు స్మృతివనాన్ని ఏర్పాటు చేసి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి శ్రీరాములు రాబోయే మార్చి లో శ్రీరాములు జయంతి రోజున తెలుగు ప్రజలకు అంకితం చేసి ఆయన చేసిన త్యాగాన్ని గుర్తించే విధంగా ఏర్పాట్లు చేయడం హర్షనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘ అధ్యక్షుడు యెండూరి వేంకట్రామయ్య, అధ్యక్షుడు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధికారి కోమ్మూరి ప్రసాద్, సంఘ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామా నాయుడుకి వినతిపత్రం అందించిన మెడికల్ సిబ్బంది

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.



శనివారం వేలేరుపాడు మండలంలోని పునర్వాస నిర్వహిస్తులకు చెక్కు పంపిణీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు వచ్చిన సందర్భంగా, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సున్నం. శ్రీరాములు దొర అధ్యర్యంలో ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోనూ మొత్తం 6 ఐటిడిఏ ల పరిధి లో సుమారు1000 మంది కాంట్రాక్టు %ఢ% ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని, వీళ్ళు 10 సంవత్సరాలుగా కాంటాక్ట్ %ఢ% ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తూ, చాలి చాలని జీతంతో పని చేస్తున్నారని, వారిని రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో రెగ్యులర్ అయ్యేంత వరకు 100 శాతం గ్రాస్ శాలరీ అమలు చేయాలని మంత్రివర్యులకు వివరించడం జరిగింది. ఈ విషయ%శీ% పై మంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తో మాట్లాడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు కె అనూష పార్మసిస్ట్, జ్యోతి స్టాఫ్ నర్స్, హెచ్ఏ ఎస్ బుచ్చయ్య, ఎం శివ పార్వతి, ఎన్.శివకుమారి, ఎస్ వెంటేశ్వరులు, ఎస్ సాగర్, కె రాతయ్య, ఎస్ శ్రీనివాసు, పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## రేషన్ కోసం మత్స్యకారులు ఎదురుచూపు

యు.కొత్తపల్లి ప్రజా భూమి



తుఫాను కారణంగా నష్టపోయిన తీర ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వం కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేయాలని ప్రకటించింది దీనిలో భాగంగా శనివారం ఉప్పాడ లో ఉన్న రేషన్ దుకాణాల వద్ద మత్స్యకారులు పడిగాపులు కాసారు రేషన్ డీలర్ల వద్ద నుంచి సరైన సమాధానం రాకపోవడంతో మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు తుఫాన్ కారణంగా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వమన్న బియ్యం డీలర్లకు ఇంకా అందలేదని డీలర్లు తెలుపుతున్నారు. అధికారులు రేషన్ ఏప్పుడు ఇచ్చేది అని సరైన సమాచారం ఇచ్చి ఉంటే రేషన్ దుకాణాలు చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదు కదా అని మత్స్యకార్లు తెలుపుతున్నారు

## “మొంథా” తుఫాన్ నష్ట నివారణకు విశేష కృషి చేసిన రాజోలు సీఐ టి. వి. నరేష్ కుమార్ కి ప్రశంస



రాజోలు, ప్రజాభూమి ప్రతినిధి.

“మొంథా” తుఫాను నష్ట నివారణకు విశేష కృషి చేసిన రాజోలు సిఐ టీ. వి. నరేష్ కుమార్ కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఐ సేవలు గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలు గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేసినందుకు సిఐ టి. వి. నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## మొంథా తుఫాన్ మిగిల్చిన నష్టం ప్రభుత్వం ఆదుకోవాలి
### అమలాపురం కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ఉప్పలగుప్తం ప్రతినిధి

మొంథా తుఫాన్ రైతులకు తీవ్రమైన నష్టాన్ని మిగిల్చింది మూడురోజులపాటు కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి.నేడు ఉప్పలగుప్తం మండలం, కిత్తనచెరువు గ్రామంలో సుమారు 100 ఎకరాలకు పైగా వరి పంట దెబ్బతిన్నదని ఈ విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ రైతులను కలుసుకుని, వారి ఆవేదనను అర్థం చేసుకుని, అధికారులతో మాట్లాడి పంట నష్టానికి నష్టపరిహారం ఇప్పించేందుకు తగిన కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## అన్నదాన భవనం గురించి వెంకటేశ్వరస్వామి దేవస్థాన అధికారులను ప్రశ్నించిన స్థానికులు,



ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం స్థానిక మహిపాల వీధిలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు అన్నదాన భవనం కట్టి దాదాపుగా 16 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వినియోగంలో లేకుండా భక్తులను ఇబ్బందులకు గురి చేస్తూ రకరకాల ప్రదేశాల్లో ఈ అన్నదాన కార్యక్రమం చేపడుతూ అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. ఈ విషయంపై స్థానికులైన అబ్బిరెడ్డి రామదాసు ఫౌండేషన్ ట్రస్ట్ ఫౌండర్ అబ్బిరెడ్డి సురేష్ ఆలయ ప్రధాన అధికారిని మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తిచేసి వచ్చే శనివారం రోజు అన్నదానానికి అన్ని విధాల ఈ అన్నదాన భవనం వినియోగంలోకి రావాలని భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని లేని పరిస్థితుల్లో మా ట్రస్ట్ ద్వారా మేము మిగిలిన పనులు పూర్తి చేస్తామని అధికారికి తెలియజేశారు. అదేవిధంగా పాత పద్ధతిలోనే ప్రసాద వితరణ దాతల పేర్లు మరియు డొనేషన్స్ ఇచ్చిన డోనర్స్ పేర్లు అన్ని పబ్లిక్ ప్లాట్ ఫామ్ లో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికులైన దూడల ఫణి, ఆకుల ఈశ్వరరావు, పప్పాపుల తనేష్, గుర్రాల రమేష్, శిరంగు రాజా, బందారు సంతోష్ తదితరులు కూడా ఉన్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీనీ ప్రభుత్వం అమలు చేయాలి ( ఐద్వా డిమాండ్)

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మహిళలకు 1500 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని తక్షణమే అమలు చేయాలని ఐద్వా రంపచోడవరం జిల్లా కార్యదర్శి ఐ పద్మ డిమాండ్ చేశారు. మండలంలోనీ ఉమ్మడివరం గ్రామంలో శనివారం మహిళా సంఘం ఐద్వా మండల 4వ మహాసభ కారం లక్ష్మి అధ్యక్షతన జరిగినది. ముందుగా మహిళా సంఘం ఐద్వా జెండాను మహిళా సంఘం జిల్లా నాయకురాలు చిక్కాల వీరమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వాజిల్లా కార్యదర్శి పద్మమాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా మొండి చేయి చూపిందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత గ్యాస్ పథకం ఇస్తానని చెప్పి ప్రజలను మభ్యపెట్టిందని కానీ ఆ పథకం ఎవరికి వర్తించట్లేదని ఆమె అన్నారు. అదేవిధంగా విఆర్ పురం మండలంలోని చింతూరు నుండి ఏవి గూడెం మట్టపల్లి విఆర్ పురం రూటులో ఆర్టీసీ బస్సు తిరగక వారికి ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం మహిళలకు ఉపయోగపడే పరిస్థితి లేదని ఆమె విమర్శించారు. ఈ మహాసభకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ ఎంపీపీ సున్నం నాగమ్మ, సర్పంచులు వెట్టి. లక్ష్మి, పూనెం.సరోజిని, కారం బుచ్చమ్మ లు ఐద్వా నాయకులు ముర్రం.రంగమ్మ, సున్నం పార్వతి, నూనె అశ్విని, సోడి రమాదేవి, పులి భద్రమ్మ, తోడం బూబమ్మ, దారమ్మ, కారం చిన్నక్క, నాల్లారపు. భారతి, తోడం అమరావతి, సోయం సాయి లక్ష్మి పాల్గొన్నారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు భరోసా కరువైంది

- ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్.
- నేలమట్టమైన వర్షాలను పరిశీలించిన కవురు.
- ఫోటోలు పూజలు ఇవ్వడం తప్పితే రైతులకు చేసింది ఏమీ లేదు.



ప్రజాభూమి ప్రతినిధి-వీరవాసరం

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత అన్నదాతలకు భరోసా కరువైందని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తీవ్ర అభ్యంత్రాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఆయన వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి వీరవాసరం మండలం అండలూరు గ్రామంలో మొంథా తుఫాను ప్రభావం కారణంతో నేలమట్టమైనా వరుచేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు,రాష్ట్ర శెట్టిబలిజ విభాగ అధ్యక్షులు కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ తుఫాను కారణంగా రైతులు భారీ నష్టాన్ని సవిచూసి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా తో రైతులకు భరోసా ఉండేదని,నేడు కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు భరోసా కరువైందని శాసనమండలి సభ్యులు,కవురు శ్రీనివాస్ మండిపడ్డారు.ఏసి గదుల్లో కూర్చుని నింగిలోకి రాకెట్టు పంపుతున్న శాస్త్రవేత్తల మాదిరి ఫోటోలకి పోజులు ఇవ్వడం ఒక ఎత్తు అయితే,ఇంకో నాయకుడు క్షేత్రస్థాయిలో వరి చేల్లో దిగి ఫోటోలు కి పోజులు ఇవ్వడం మరో ఎత్తని ఎద్దేవా చేశారు. మొత్తం మీద వీరు ఫోటోలు కి పోజులు ఇవ్వడం తప్పితే రైతులకు మేలు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేసే ధోరణి పక్కనపెట్టి, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పంట నష్టానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతులకు కష్టాలను తగ్గించి వారి ఆర్థిక నష్టాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ ప్రాథమిక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఇన్చార్జి చినమిల్లి వెంకట రాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి- ఏలూరు జిల్లా

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఏలూరులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఏలూరు. సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ముందుంటారని, అమర వీరుల త్యాగాలను మనందరం మరచిపోకూడదని, త్యాగం, సేవ, క్రమశిక్షణ ప్రతి ఒక్కరు అలవరచుకోవటం వలన సమాజం తద్వారా దేశం పురోగతి సాధిస్తుందని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ కళాశాల బృందాన్ని, విద్యార్థులను పోలీసు శాఖ ఏలూరు వారు అభినందించారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు.

-కె.రామబ్రహ్మం, ఎక్సైజ్ సిఐ పోలవరం



ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలవరం ఎక్సైజ్ సిఐ కె. వీర బ్రహ్మం హెచ్చరించారు. పోలవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండలాలలో అక్రమంగా మద్యం నిలువ చేసి అమ్మే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. గత అక్టోబర్ నెలలో ఈ విధంగా అక్రమంగా మద్యం అమ్మేవారిని ఏడుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 41 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అదే విధంగా మద్యం వినియోగదారులు అనుమతులు కలిగిన మద్యం షాపుల వద్ద మద్యం బాటిళ్లు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన మద్యం బాటిల్ పై గల క్యూఆర్ కోడ్ ను తమ మొబైల్ లో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఇన్స్టాల్ చేసుకుని ఈ యాప్ ద్వారా తాము కొనుగోలు చేసిన మద్యం నాణ్యమైన మద్యమేనని ధృవీకరించుకోవచ్చును అని తెలిపారు. సర్కిల్ పరిధిలో గల గ్రామాలలో నాటు సారా తయారీ, అమ్మకాలు, మరియు అక్రమ మద్యం అమ్మకాలకు సంబంధించి సమాచారం ఉంటే 9440902432 మరియు 9491503885 నెంబర్లకు తెలియజేసి సహకరించవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరు వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలిపారు.

## తడికిలపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఉదయానే ప్రారంభించారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఈరోజు ఒకటవ తారీకు కావడంతో గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఉదయాన్నే ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి అర్హులైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులకు వృద్ధుడు వికలాంగులు వితంతువులు ఒంటరి మహిళలు మానసిక అంగవైకల్యం కలిగిన వారికి గ్రామంలో పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంతు వెంకటేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు తూత లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ మెరుగు సుందర్రావు, తడికలపూడి కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూ త బాలాజీ కుమార్, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, వీఆర్వోలు లక్ష్మీనారాయణ, రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్, మహిళా పోలీసు ప్రశాంతి, మొట్టికాయల నాగేశ్వరరావు, నల్లూరి సత్తిబాబు, తిరుగుబత్తుల నాగరాజు, ఎం రాంబాబు,కర్రే అబ్రహం,పామర్తి శేఖర్, వీరంకి బసవరాజు,మట్టి వెంకటేశ్వరరావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను కారణంగా కొండెక్కిన కూరగాయల ధరలు



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

గతవారం సంభవించిన మొంథా తుఫాన్ కారణంగా మార్కెట్లో కూరగాయల ధరలకు రెక్కలొచ్చాయి. తగ్గుతున్నట్లు కనిపించిన ఉల్లి ధర కూడా 25 రూపాయలు కావడంతో కొనకుండానే ఉల్లి కంటతడి పెట్టించింది.

గతవారం 30 రూపాయలు అమ్మిన బీరకాయలు ఈ వారం 80 రూపాయలకు ఎగబాకింది. వంకాయలు, బెండకాయలు, టమాటాలు, సొరకాయ,దోస మిర్చి అల్లం తదితరాలు కూడా గతం వారం ధరల కంటే రెట్టింపు ధరలు కావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. దుంపల రకాల కూరగాయల ధరలుకూడా గతవారం కంటే 50% వరకు పెరిగాయి. ఇప్పుడిప్పుడే మార్కెట్ కి వస్తున్న కాలీఫ్లవర్ చిన్న సైజు రకం ఒక్కొక్కటి రూ. 40 నుండి 50 రూపాయల వరకు ధర పలికింది. పైగా ప్రస్తుతం కార్తీకమాసం కావడంతో ప్రజలు ఎక్కువ శాతం మాంసాహారం కంటే కూరగాయలు ఎక్కువ వినియోగించడంతో కూరగాయలకు డిమాండ్ పెరిగిందని ప్రజలు భావిస్తున్నారు. తుఫాను గాలులకు కూరగాయల, ఆకుకూరల పాటలు పాడైపోవడంతో ధరలు పెరిగాయని అమ్మకం దారులు చెబుతున్నారు.

## వైయస్సార్సీపి చింతలపూడి ఇన్చార్జ్ కంభం విజయ రాజుని పరామర్శించిన జెట్టి గురునాథరావు మరియు చింతలపూడి నియోజకవర్గ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

తమిళనాడు కోయంబత్తూర్లో సర్జరీ చేయించుకొని విజయవంతంగా ఇంటికి చేరిన చింతలపూడి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయ రాజుని ఆయన నివాసం వద్ద పరామర్శించిన మచిలీపట్నం పార్లమెంట్ జిల్లా పరిశీలకులు జెట్టి గురునాథరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, పోతన జ్ఞాని, కామవరపుకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ గుర్రాల రవి, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, బీసీ నాయకులు కానూరి రామయ్య, తదితరులు కంభం విజయరాజుని పరామర్శించారు.

## ఆలయ దుర్ఘటనపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి

-మృతుల కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంపీ

ప్రజాభూమి ప్రతినిధి- ఏలూరు జిల్లా



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన ఘోర విషాద ఘటనపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న భారత ఎంపీల బృందం నార్వే పర్యటన కోసం ఈ ఉదయం ఢిల్లీ చేరుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కాశీ బుగ్గ విషాద ఘటన తెలిసి, అక్కడి నుంచే ఒక ప్రకటన విడుదల చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడి ని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఇటీవలే ప్రారంభించబడిన ఈ ప్రైవేట్ దేవాలయంకు ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎవరూ ఊహించని విధంగా భక్తులు పెద్ద సంఖ్యలో రావడం, భక్తుల ఒత్తిడికి రైలింగ్ పడిపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడి స్తోందన్నారు. కాశీబుగ్గ ఆలయ విషాద ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కూడా విచారం వ్యక్తం చేశారని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గారు సత్వర సహాయ చర్యలు చేపట్టారన్నారు. ఇటువంటి సమయంలో కూడా సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారాలు చేయడం దురదృష్టకరమని, అందరూ సంయమనం పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

## అయ్యప్ప దీక్ష నియమనిష్ఠలతో పూర్తి చేసుకోవాలి

-బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్



ప్రజాభూమి ప్రతినిధి- కామవరపుకోట

అయ్యప్ప దీక్ష భక్తి శ్రద్ధలతో పూర్తి చేసుకోవాలని ఏపీ మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మణ్ అన్నారు. 30వ రోజు బిక్ష దాత- శ్రీ తునికిపాటి సత్య సుధాకర్ శర్మ, శ్రీమతి విజయలక్ష్మి దంపతులు పెద్ద కుమారుడు స్వర్గీయ తునికి పాటి సాయి శర్మ జ్ఞాపకార్థంగా భిక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బిక్షా కార్యక్రమానికి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతుల లక్ష్మయ్య స్వాముల వడ్డన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ స్వాములు నియమ నిష్టలతో పూజలు చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందవలెను అన్నారు. అయ్యప్ప మాల అతి పవిత్రమైనదని, దాని కనుగుణంగా మాల ధారణ చేసిన స్వాములు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, నందూరి ప్రభాకర్, కానూరి సతీష్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 నుండి ఏసీబీ విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు

ఏలూరు డిఎస్పి సుబ్బరాజు




ప్రజాభూమి ప్రతినిధి- ఏలూరు జిల్లా

ఏలూరు ఏసీబీ డీఎస్పీ సుబ్బరాజు ఆధ్వర్యంలో అవినీతికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు . ఈ ర్యాలీ ఏసీబీ ఆఫీస్ నుండి పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఇందులో భాగంగా అవినీతికి వ్యతిరేకంగా అవినీతికి నిరోధక శాఖ కార్యాలయ సిబ్బంది నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ సుబ్బరాజు మాట్లాడుతూ ఎవరైనా అవినీతికి పాల్పడితే వెంటనే అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు లేదంటే 10 64 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నగరంలో విజిలెన్స్ అవేర్నెస్ పోస్టర్లను అంటించామని ఆయన తెలిపారు. అవినీతిపైఅవగాహన కల్పించడం ద్వారా అనేకమంది అవినీతి అధికారులకు చెక్ పెట్టవచ్చునని ఆయన తెలిపారు. ఏసీబీ సీఐలు ఎం బాలకృష్ణ కే శ్రీనివాస్ లు పాల్గొన్నారు. అవినీతి నీ ప్రభుత్వం ప్రజల విద్యార్థుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించమని ఆయన తెలిపారు.

మరింత సమాచారానికి వివరాలకుఏసిబి డిఎస్పి 9440446157, సిఐలు:9440446158 9440446159. నెంబర్లకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డి.ఎస్.పి సూచించారు.

## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి



ప్రజాభూమి ప్రతినిధి-పోలవరం

చెట్లు కోస్తుండగా దురదృష్టవశాత్తు కరెంట్ షాక్‌కు గురై ఒకరు మృతిచెందిన సంఘటన పోలవరం మండలంలోని పాత పట్టిసం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్.ఎన్.డి. పేట గ్రామానికి చెందిన కుక్క ఆదినారాయణ (28) కూలీ పనినిమిత్తం వచ్చి పాతపట్టిసీమ గ్రామంలో గోదావరి ఒడ్డున ఉన్న యామిని కళ్యాణ మండపం ఆవరణలో చెట్లు కోస్తున్నాడు. చెట్టుకు సమీపంగా ఉన్న ఎలక్ట్రిక్ వైర్ ని పైకి లేపుతుండగా, కరెంట్ వైర్ కొద్దిగా తెగి డ్యామేజ్ అయ్యి ఉండడం గమనించని యువకుడు కరెంట్ వైర్ పట్టుకోవడంతో కరెంట్ పాస్ అయి షాక్ తగిలి సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి కరెంట్ షాక్ తగిలిన యువకుడిని తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీస్ స్టేషన్ రైటర్ భీమశేఖర్ తెలిపారు.

## గోదావరి పరివాహక ప్రాంతంపై దృష్టి పెట్టాలి

-ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మ రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాసంలో శనివారం ఉదయం ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పోలవరం ప్రాజెక్టు పనుల పరిస్థితి, గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి తదితర అంశాలపై చర్చ జరిగింది. అభివృద్ధి కార్యక్రమాల సమన్వయంపై ఇరువురు ఎమ్మెల్యేలు, మంత్రి విశేషంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి తదితరులు పాల్గొన్నారు.

## అధిక మద్యం ధరలు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.ఎస్.క్రిష్ణ ధనరాజు



ప్రజాభూమి ప్రతినిధి- ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన విధముగా మద్యం కేవలం లైసెన్స్ పొందిన మద్యం దుకాణములు వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని ఎక్కడైనా అనధికారికముగా మద్యం అమ్మకాలు జరిపినచో అట్టి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని సీఐ జి.ఎస్ కృష్ణ ధనరాజ్ తెలిపారు. అంతే కాకుండా మద్యం షాప్స్ వద్ద మాత్రమే మద్యం కొనుగోలు చేయడం ద్వారా నిర్దేశిత ప్రమాణాలకు లోబడి నాణ్యమైన మద్యమును వినియోగదారుడు పొందగలడని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను చెక్ చేసుకోవచ్చునని స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఏలూరు స్టేషన్ పరిధిలో ఉన్న ఏలూరు టౌన్, ఏలూరు రూరల్, దెందులూరు, పెదపాడు, పెదవేగి మండలాలలో అనధికారి మద్యం అమ్మకాలు జరిపితే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఏలూరు తెలియ జేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.ఎస్. క్రిష్ణ ధనరాజు తెలియజేశారు.

## మహా పురుషుడు పొట్టి శ్రీరాములు

-సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేదవ్యాస శాస్త్రి.

ప్రజాభూమి ప్రతినిధి-పెనుగొండ



మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేద వ్యాస శాస్త్రి అన్నారు. శనివారం పెనుగొండ గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి సర్పంచ్ శ్యామల సోనీ వేదవ్యాస శాస్త్రి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడారు. అంతేకాకుండా ఆంధ్రులకు ప్రత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము అహింస హరిజనో ద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు.

## ఏలూరులో పండుగ వాతావరణం లో ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### స్వయంగా లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి పింఛన్ మొత్తాలను అందజేసిన ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ప్రజల చెంతకే పాలన అనే సమున్నత లక్ష్యానికి మరింత ప్రాధాన్యత చేకూర్చేందుకు శక్తి వంచన లేకుండా పాటుపడుతున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే నిరంతరం ప్రజల్లో ఉండేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తూ, ప్రజల్లో భరోసా కల్పిస్తూ వస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం పండుగ వాతావరణంలో కొనసాగింది. స్థానిక 46వ డివిజన్ పెన్షన్ లైన్ ఆర్చి వద్ద నుండి నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో అర్హులైన లబ్దిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే చంటి,ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబా



బులతో కలిసి పెన్షన్ సొమ్ములను లబ్దిదారులకు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా వారికి భరోసా కల్పించిన ఆయన అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వృద్ధులతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే చంటి,,, వారిని "అవ్వా సంతోషంగా ఉన్నావా" అంటూ పేరుపేరునా ప్రత్యేకంగా పలకరించారు.ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మరింత సమర్థవంతమైన పాలన అందించే లక్ష్యంతోనే పెన్షన్ల పంపిణీ సమయంలో ఒక్కోనెల ఒక్కో డివిజన్లో పర్యటిస్తూ వస్తున్నామని చెప్పారు. దీనిద్వారా ప్రజల చెంతకు స్వయంగా వెళ్ళడంతో పాటూ సమస్యలపై స్వీయ అవగాహనకు ఈ పర్యటన ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. ఇదేసమయంలో వైసిపి నాయకుల తీరు పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా జరుగుతోన్న కూటమి ప్రభుత్వ పాలనపై బురదజల్లి ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు వైసిపి నేతలు వక్రబుద్ధితో సిద్ధంగా ఉన్నారంటూ మండిపడిన ఆయన ప్రజలు ఇటువంటి వారిపట్ల జాగురుకతతో వ్యవహరించాలంటూ హితవు పలికారు.ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వ విధ్వంసకర పాలన నుండి రాష్ట్రాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిరంతరం పాటు పడుతున్నారని ఏలూరులోను మా ఫ్రెండ్లీ ఎమ్మెల్యే బడేటి చంటి కూడా వారి బాటలోనే నిత్యం ప్రయాణం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు,కమిషనర్ ఎ. భానుప్రతాప్, జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, అగ్గాల శ్రీనివాస్ తదితర నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపవాస ప్రార్థనలు

ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు




ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం సంఘస్తులంతా ఐక్యతగా సంఘ బలోపేతానికి కృషి చేయడం అభినందనీయమని పోతునూరు పాస్టర్ చిన్న మోషే అన్నారు. దెందులూరు సాల్వేషన్ ఆర్మీ మిలీనియం చర్చిలో మూడు రోజుల ఉపవాస ప్రార్థనలు కూర్ ఆఫీసర్ మేజర్ ఎం రమణయ్య ఆధ్వర్యంలో ముగిశాయి. మూడు రోజులు పాటు ఉపవాస ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న సంగస్తులకు ,సంఘ పెద్దలకు కోరాఫీసర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అసైన్మెంట్ భూములకు రక్షణకై రాష్ట్ర స్థాయి చర్చా వేదిక

- అసైన్డ్ భూములకు ఫ్రీ హెూల్డ్ నిషేధాన్ని ఎత్తివేయటం అన్యాయం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శ
- అసైన్డ్ భూముల పై 9/77 చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని రాష్ట్ర స్థాయి చర్చావేదిక డిమాండ్

ప్రజాభూమిప్రతినిధి – ఏలూరు

రాష్ట్ర ప్రభుత్వం పేదలు, దళితుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం నాడు ఏలూరులో అన్నే వెంకటేశ్వరరావు భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ అధ్యక్షతన అసైన్డ్ భూముల ఫ్రీ హెూల్డ్ చేయడం, 9/77 చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకంగా రాష్ట్రస్థాయి చర్చా వేదిక నిర్వహించడం జరిగింది. ఈ చర్చావేది ఒక ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు హాజరైనారు అనంతరం ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూముల ఫ్రీ హెూల్డ్ పై ఉన్న నిషేధాన్ని త్వరలోనే తొలగించి రాష్ట్ర ప్రజలకి తీపి కబురు చెబుతామని అక్టోబర్ 24న జరిగిన మంత్రివర్గ ఉప సంఘం ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. పేదలు బడుగు బలహీన వర్గాలు, దళితులకు ఉపయోగపడే అసైన్మెంట్ భూములను అభివృద్ధి పేరుతో బలవంతంగా భూసేకరణ చేస్తూ పేదల చేతుల్లో ఉన్న ఎకరా, అరకరా భూములను లాగేసుకోవడం దుర్మార్గమన్నారు. నేటి ప్రభుత్వాలకు ఆనవాయితుగా వస్తున్నది దళితులు పేదలకు సంక్షేమ పథకాలు సాకు చూపి సాగు చేసుకుంటున్నా భూములను సైతం భూస్వాములకు కట్టబెట్టే ప్రయత్ననికి పూనుకున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్మెంట్ భూముల విధానంలో భూ కబ్జాదారులకు తీపి కబురు, లక్షలాది మంది దళిత, బలహీనవర్గాలకు చేదు కబురుగా వుందని ఏద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పనిచేసిన మహానుభావుడు ఎస్ ఆర్ శంకరన్ పోరాడి 9/77 చట్టం తీసుకొస్తే నేటి కూటమి ప్రభుత్వం ఈ చట్టాన్ని పేదలకు దూరం చేయాలని చట్టంలో ఉన్న విషయాల్ని సవరిస్తూ నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదు దశాబ్దాలుగా ప్రభుత్వాల నుండి లబ్ధి పొందిన దళిత, బలహీన వర్గాలకు చెందిన అసైన్డ్ భూములను పలుకుబడి కలిగిన వారికి, గ్రామీణ సంపన్నులకు కట్టబెట్టడానికే ఈ ఫ్రీ హెూల్డ్ పై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడానికి రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం చేసిందిని విమర్శించారు. 2023లో ఆనాటి వైసిపి ప్రభుత్వం గడచిన 50 ఏళ్లలో అసైన్డ్ భూములు పొందిన పేదలు 20 ఏళ్ళు అనుభవించిన తర్వాత అమ్ముకోవచ్చు, కొనుగోలు చేయచ్చని 9/77 చట్టాన్ని సవరించడానికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘాలు, దలసంగాలు ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాడిన ఫలితంగా ప్రభుత్వానికి తగ్గాయని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయడానికి వ్యవసాయ కార్మిక సంఘం పూనుకుందన్నారు రానున్న కాలంలో ఎస్ అండ్ భూముల రక్షణకై రాష్ట్రవ్యాప్తంగా




అన్ని ప్రజాసంఘాలను దళిత సంఘాలను కార్మిక ఉద్యోగ సంఘాలను మేధావులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కూటమి ప్రభుత్వం విధానాలను తిప్పికొట్టే విధంగా ప్రజలందరి ఐక్యం చేస్తామని తెలిపారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనారావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి చేతువృత్తుల సంఘం జిల్లా కన్వీనర్ పి ఆదిశేషు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ శ్యామల రాణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎంజీవరత్నం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విధానాలను పేదలకు నష్టం కలిగించే ఉన్నాయన్నారు. మెట్ట ప్రాంతంలో దళితులు గిరిజనులు ఇతర కులాల్లో ఉన్న పేదలకు తీవ్రమైన అన్యాయం జరిగేలా అసైన్డ్ ఫ్రీ హెూల్డ్ ఎత్తివేసే విధానాన్ని తీసుకురావాలని చూడడం దుర్మార్గమన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు చెందిన భూములను గుర్తించడానికి కోనేరు రంగారావు భూ కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. కానీ ఆ కమిటీ ఇచ్చిన నివేదికను అప్పటి ప్రభుత్వం నుండి నేటి ప్రభుత్వాలు వరకు అమలు చేయడంలో వైఫల్యం చెందాయిని విమర్శించారు. ఆ నాడు వ్యవసాయ కార్మిక సంఘాలు, సామాజిక సంస్థలు పెద్ద ఎత్తున పోరాటం ద్వారా వచ్చిన ఈ చట్టాలను నేడు పాలకులు వారి ప్రయోజనాల కోసం నిర్వీర్యం చేయడం జరుగుతుందన్నారు. 9/77 చట్టాన్ని సవరించిన సందర్భంలో కూడా వ్యవసాయ కార్మిక సంఘాలు, సామాజిక సంస్థలు దళిత సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించి పెద్ద ఎత్తున పోరాటం చేశాయని గుర్తు చేశారు. నాడు చంద్రబాబు నాయుడు మేము అధికారములోకి వచ్చిన వెంటనే అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై సమగ్రంగా విచారించి అక్రమంగా స్వాధీనం చేసుకున్న పెత్తందారుల నుండి భూములు వెనక్కు తీసుకొని తిరిగి పేదలకు ఇస్తామని హామీ నిలబెట్టుకోవాలని కోరారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2025 మార్చిలో మంత్రి వర్గ ఉప సంఘం నియమించి అదే విధంగా రెండుసార్లు గ్రామ రెవెన్యూ, సదస్సులు పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేసిన నిర్ణయాలు నేటికీ ఆచరణలకు నోచుకోలేదని విమర్శించారు. కానీ రాష్ట్రంలో ఎక్కడ ఒక్క ఎకరం అనర్హుల చేతుల్లో ఉన్న భూమి తీసుకొని పేదలకు పంచాలేదని మండిపడ్డారు. ఒక్క అక్రమదారునిపైన కూడా చర్య తీసుకోలేదని తెలిపారు. అక్రమంగా అన్యాక్రాంతం చేసి దౌర్జన్యంగా పేదల భూములు అనుభవిస్తున్న వారి పైన నేటికీ ఒక కేసు లేదని గుర్తు చేశారు. కానీ పేదల భూముల కోసం పోరాడుతుంటే పోలీసులను ఉసిగొలిపి అక్రమ కేసులు బనాయించడం ఈ ప్రభుత్వాలు కొట్టినపిండి అన్నారు. ఈనెల 24 న మంత్రి వర్గ ఉప సంఘం ఫ్రీ హెూల్డ్ పై ఉన్న నిషేధాన్ని ఎత్తేసి ఇప్పటికే అక్రమంగా, దౌర్జన్యంగా అనుభవిస్తున్న వారికి రెగ్యులర్ చేయబోతున్నట్లు మరియు త్వరలోనే మీకు తీపి కబురు అందిస్తామని చెప్పడం లక్షలాది మంది దళితులు, బలహీన వర్గాలకు చెందినటువంటి పేదలకు తీవ్రమైనటువంటి ద్రోహం చేసినట్లే అవుతుందన్నారు. కాబట్టి అసైన్డ్ భూములకు రక్షణ కవచంగా ఉన్న 9/77 చట్టాన్ని యధాప్రకారంగా అమలు చేసి అనర్హుల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూములను కోల్పోయినటువంటి దళిత, గిరిజన, బలహీన వర్గాల పేదలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఇదే పద్ధతి కొనసాగిస్తే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సామాజిక సంఘాలను, కలిసొచ్చే సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలకు సిద్ధం అవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని చర్చా వేదిక ద్వారా హెచ్చరిస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రాజశేఖర్ ఏ ప్రభాకర్ భూములు కోల్పోయిన పేదలు అశోక్, బాలస్వామి, సుబ్బారావు, అర్జున్ రావు, కృష్ణ, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తీరును ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి – పోడూరు

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని నేటి కూటమి ప్రభుత్వం ఆపడంతో పాటు పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేయడాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే, పిపిపి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కోటి సంతకాలు సేకరణ చేస్తున్నారు. ఆచంట నియోజకవర్గంలో మాజీ గృహ నిర్మాణ శాఖ మంత్రి, చెరకు వాడ శ్రీరంగనాథరాజు ఆదేశాలు మేరకు కోటి సంతకాలు సేకరణను వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,శ్రేణులు సేకరిస్తున్నారు. సంతకాల సేకరణలో భాగంగా శనివారం పోడూరు గ్రామపంచాయతీ పరిధి లోని చంద్రరాజు చెరువులో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్,సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు అయినటువంటి పోతుమూడి రామచంద్రరావు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందికట్ల వెంకటరావు,సూర్య తేజ, కుసుమె. రత్నంరాజు, కుసుమె.సుబ్బారావు, కాకర శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌కు 2022 కటాఫ్ తేదీగా ప్రకటించండి

### ఏపీ జల వనరుల శాఖ మంత్రికి వినతి పత్రం సమర్పించిన సిపిఐ ఎమ్మెల్ ప్రజా పంథా



ప్రజాభూమి ప్రతినిధి – కుక్కునూరు

పోలవరం ముంపు మండలాలైన కూనవరం విఆర్ పురం చింతూరు మండలాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ యువతీ యువకుల కటాఫ్ డేట్ 2022గా జీవో అమలు చేశారు అదే జీవోను కుక్కునూరు మండలంలో ఇంకా ఇవ్వవలసిన గ్రామాలకు అదే జీవోను అమలు చేసి 2022 కటాఫ్ డేటుగా ప్రకటించాలని పోలవరం ముంపు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద శనివారం నాడు వేలేర్ పాడు వచ్చిన భారీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడుకు వినతి పత్రం అందజేశారు అదే విధంగా 2022వ సంవత్సరం వచ్చిన గోదావరి వరదలను బట్టి 45.72 కాంటూర్లో ఉన్న గ్రామాలను 41.15 కంటూర్లో కలిపి ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని 2024లో భారీ వరదలకు తెగిపోయిన పెదవాగు ప్రాజెక్ట్ కరకట్ట గండిని పునర్ నిర్మించి వేలేర్ పాడు కుక్కునూరు మండలాల గ్రామాల భూములకు సాగునీరు అందించాలని 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు సాగుదారులందరికీ ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం వేలేర్ పాడు లో పర్యటించిన మంత్రి నిమ్మల రామానాయుడు కు అందజేసినట్లు ఎమ్మెల్సీ ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు ముత్యాలరావు వీరాస్వామి చంద్రరావు మేడిపల్లి సర్పంచ్ రాంబాబు నార్లవరం ఎంపిటిసి రత్తమ్మ తిరుమలపురం సర్పంచ్ సోడే విజయ్ డివిజన్ నాయకులు కంగాలకల్లయ్య వీరబాబు ఎస్కే మున్ని తదితరులు పాల్గొన్నారు.

## 13 న జాతీయ లోకదాలత్.. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు



పాలకొల్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అయిన వి. ఎస్. ఎన్. లక్ష్మి లావణ్య. పి. కోర్టు పరిధిలో వున్న పోలీస్ సిబ్బందితో డిసెంబర్ 13 వ తేదీన జరగబోవు జాతీయ లోకదాలత్ కు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సం దర్భంగా ఆమె మాట్లా డుతూ స్టేషన్ వారిగావున్నా రాజీయోగ్యమైన పెండింగ్ కేసులు గురించి అడిగి తెలుసుక్కున్నారు. రాబోవు జాతీయ లోకదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలన్నారు. ఈవిషయమై పోలీస్ సిబ్బంది కాక్షిదారుల్లో అవగాహనా తీసుకురావాలన్నారు .అంతే కాక, డిసెంబర్ 13 వ తేదీన పాలకొల్లు కోర్టు ప్రాంగణంలో జాతీయ లోకదా లత్ నిర్వహించడం జరుగుతుందని, సదరు అదాలత్ లో సివిల్ కేసులు, మనోవర్తి కేసులు, కుటుంబ తాగదాలు, గృహ హింస కేసులు, ఎక్సైజ్ కేసులు రాజీయోగ్యమైన అన్నికేసులు రజిచేసుకోవచ్చునన్నారు. కక్షి దారులు లోకదాలత్‌లో కేసులు రజిచేసుకోవడం ద్వారా తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునన్నారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విరివిగా వినతి పత్రాలు అందజేసిన పలు రాజకీయ పార్టీలు



ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు

పోలవరం నిర్వాసితుల విషయంలో సంపూర్ణ న్యాయం చేయాలని పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శనివారం వేలేరుపాడు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి సిపిఐ, సిపిఎం, ప్రజాపంద, బీజేపీ పార్టీలు విరివిరిగా వినతి పత్రాలు అందించారు. వేలేరుపాడు లోని ఏడు పంచాయతీలలో పోలవరం ప్రాజెక్ట్ వల్ల నష్ట పోతున్న ప్రజల గురించి, ఆర్ అండ్ ఆర్ సమస్యల గురించి ముఖ్యంగా 45 వ కాంటూరులో ఉన్న గ్రామాలను తిరిగి యధావిదిగా 41.15 కాంటూరులో కలిపి న్యాయం చేయాలనీ కోరడం జరిగింది, యర్రబోరు, సుద్దగుంపు, తాట్కూరుగోమ్ము కాలనీ, నడిమిగోమ్ము కాలనీ, పాత పుచీరాల, తదితర గ్రామాలను గత వైసీపీ ప్రభుత్వంలో కాంటూరు లెక్కలు గట్టి అన్యాయం చేసిందని గుర్తు చేయడం జరిగింది, ఇక్కడ నాన్ లోకల్ గా ఉన్నారని మండల వ్యాప్తంగా చాలా మందిని స్థానికులు కాదని పరిహారానికి దూరం చేశారని, వారిని తిరిగి అన్ని అర్హత పత్రాలు తనిఖీ చేసి అర్హులైన వారికీ పరిహారం అందించాలని కోరడం జరిగింది, మండలంలో మిగిలిన భూములను కూడా త్వరగా సర్వే చేయించి, నిర్వాసిత రైతాంగానికి న్యాయం చేయాలనీ మంత్రి ని కోరడం జరిగింది, ఇంకా సమస్యలను తీసుకుని వెళ్లడం జరిగింది .ఈ యొక్క కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన నాయకులు బద్దుల, శివరామ్ ప్రసాద్, గడిదేశి చంటి, కుడియం,భాను, కొనపాకల సాయి, బంధం, వీరాస్వామి, సవలం వంశీ, కమ్మచిచ్చు, కిరణ్ నాయుడు, నాగుల, వెంకన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి మల్లవ కృష్ణ చైతన్య, మండల కార్యదర్శి బాడిశ రాము, సిపిఎం మడివి దుర్గారావు ,దర్మల రమేష్, ఎర్రం శెట్టి నాగేంద్ర, ప్రజా పంద నాయకులు ఎస్కే గౌస్, ముత్యాలరావు, సిరికొండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ,ఎమ్మెల్యేలకు, అధికారులకు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు



పోలవరం నిర్వహిస్తులకు ఆర్ అండ్ ఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వేలేరుపాడు వచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చెర్రీ బాలరాజు, శిరీష దేవి, జిల్లా కలెక్టర్ వెంట్రి సెల్వి, తదితర అధికారులకు ప్రజలు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుళ్ళబాయి నుంచి వేలేరుపాడు జూనియర్ కళాశాల ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు డాన్సులు గిరిజన నృత్యాలతో సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి నిర్వాసితులు వారు ఎదుర్కొనే సమస్యలను సవ్యవరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## కుక్కునూరు మండలాన్ని యూనిట్‌గా తీసుకొని పరిహారం చెల్లించాలి

ప్రజాభూమి ప్రతినిధి – కుకునూరు



పోలవరం నిర్మాణం వల్ల సర్వం కోల్పోతున్న కుక్కునూరు ముంపు ప్రాంతాన్ని మండల మొత్తాన్ని యూనిట్గా తీసుకొని అందరికీ పోలవరం ప్యాకేజీలు ఇవ్వాలని శనివారం నాడు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు కు కుకునూర్ సిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు మాధవరం కౌండిన్య ముక్తి గొల్లగుప్ప గ్రామాలను మొదటి కాంటూరులో చేర్చాలని కొత్తూరు నిర్వాసితులకు వారికి కేటాయించిన గృహాలను వారికి ఇవ్వాలని 18 సంవత్సరాల నిండిన అర్హులైన వారందరికీ పరిహారం చెల్లించాలని తదితర నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం మంత్రవర్యులకు అందజేసినట్లు సిపిఎం పార్టీ నాయకులు శ్రీను నాగేంద్ర సాయికిరణ్ తదితరులు తెలిపారు.

## గిరిజన స్వాభిమాన ఉత్సవాల ఘన ప్రారంభం

### -భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఉత్సాహ భరితంగా జాతీయ గౌరవ దినోత్సవం

### - జె సి మేఘూ స్వరూప్





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘూ స్వరూప్ పాల్గొని మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడన్నారు . ఆయన ఆశయాలు మనకు స్ఫూర్తి. కష్టంతోనే లక్ష్యసాధనం సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది అని తెలిపారు.భగవాన్ బిర్సా ముండా జీవితం మనకు స్ఫూర్తి ఆయన వంటి మహనీయులు తమ ధైర్యసాహసాలతో గిరిజన సమాజానికి గౌరవం తీసుకువచ్చారు. సమాజ అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదన్నారు.అయన ఆశయాల సాధనకి ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, యువత అంతా కలిసి కృషి చేయాలి అని మేఘూ స్వరూప్ తెలిపారు.నవంబర్ ఒకటి నుంచి 15 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా గిరిజన అక్షరాస్యత, క్రీడా, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై మేఘూ స్వరూప్ తెలిపారు.ప్రధాన కార్యక్రమాల లో మొదట నవంబర్ 1తేదీన కార్నివాల్ ప్రారంభం, మొక్కల నాటకం, చిత్రపటాలకు పూలమాలలు, ర్యాలీ (ఆర్ట్స్ కళాశాల%-%వై జంక్షన్) నిర్వహించినట్లూ తెలిపారు.నవంబర్ 4తేది 5 వ తేది పి వి టీ జి అవగాహన కార్యక్రమాలు (వాడపల్లి, కొవ్వూరు మండలం) నవంబర్ 6తేది 8 తేదీల్లో అక్షరాస్యత ఉత్సవాలు, కళాసాంస్కృతిక పోటీలు, క్రీడా పోటీలు (బొమ్మూరు)నవంబర్ 15తేది న భగవాన్ బిర్సా ముండా జయంతి ప్రధాన వేడుకలు (గిరిజన ఆశ్రమ పాఠశాలలు, పి ఎం ఎస్ విద్యాసంస్థలు) ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు మాట్లాడుతూ ఇలాంటి వేడుకల ద్వారా గిరిజన మహానుభావుల ఆశయాలు యువతకు చేరవేయడం, గిరిజన సంస్కృతిని సమాజానికి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గిరిజన ప్రదర్శన కాపీ స్టాల్ ద్వారా గిరిజన విద్యార్థులకి ఆర్థికంగా చేయూత అందించడం జరుగుతోందని వెల్లడించారు.

ఈ స్టాల్ అందరినీ ఆకట్టు కుంటున్నట్లు తెలిపారు.గిరిజన సంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలు, ర్యాలీతో విద్యార్థులు కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, బిసి సంక్షేమ అధికారి బి. శశాంక, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, సమతం గన్నయ్య, అద్దాల కుమార్ బాబు, ఉసురుమర్తి రామారావు, దార ఏసురత్నం, ఎక్సైజ్ నారాయణ, ఎల్ ఐ సి శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లూమిరైజ్ ఎల్ఈడి బ్లడ్ లైట్లు, ఇండోర్ ఎల్ఈడి లైట్లు బల్బులు తయారీ కంపెనీ సందర్శించిన కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్





ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - ఎల్ఈడి యూనిట్లు పర్యావరణ హితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక మండల పరిధిలోని లక్ష్మీ పోలవరంలో ఉన్న ఎల్ఈడి బ్లడ్ లైట్లు, ఇండోర్ ఎల్ఈడి లైట్లు బల్బులు తయారీ యూనిట్ను ఆర్డీఓ శ్రీకర్ తో కలిసి ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహణ ద్వారా పర్యావరణానికి ముప్పు వాటిల్ల కుండా వాయు నీటి కాలుష్యాలను నివారించాలని, నిర్వాహకులకు సూచించారు. బ్రాండెడ్ కంపెనీలైన బజాజ్ పోలిక్యాబ్, గోల్డ్ మెడల్, స్టార్ లైట్ కంపెనీలకు చెందిన ఎల్ఈడి బల్బులను స్థానికంగా తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మార్కెటింగ్ మెటీరియల్ దిగుమతి అంశాలపై నిర్వాహకులను ఆరా తీశారు. అసెంబ్లీ లైన్‌లు, టెస్టింగ్ పరికరాలు, ప్యాకేజింగ్ యంత్రాలు అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క బల్బుల వాడకం ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గింపు, పర్యావరణ అనుమతులు, విద్యుత్ భద్రత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ, సర్క్యూట్ బోర్డ్, క్యాసింగ్ మొదలైన వివరాలు సేకరించారు. క్వాలిటీ టెస్టింగ్ విద్యుత్ భద్రత, దీర్ఘ కాల మన్నిక పరీక్షలు ప్యాకేజింగ్ ప్రతి ఉత్పత్తిని మన్నిక పరీక్షలు, విద్యుత్ భద్రత పరీక్షలు, స్క్రీనింగ్, ప్రామాణికత ధ్రువీకరణ పత్రాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. హానికర రసాయనాలు, వాయువులు మితంగా వాడాలన్నా రు. యూనిట్ లో పనిచేసే ప్రతి ఉద్యోగికి భద్రతా మార్గ దర్శకాలపై అవగాహన ఉండాలన్నారు పరిశ్రమ, పర్యావరణ, విద్యుత్, కార్మిక శాఖలకు సంబంధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎల్ఈడి లైట్లు తయారీ యూనిట్ లో భద్రత, నాణ్యత, పర్యావరణ రక్షణ, పరిశ్రమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ వ్యవస్థాపకులు అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో సమాచారం ఇవ్వని అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి

### జరిమానా విధించాలి: కుంజ శ్రీను

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి





మండల పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్ని అక్రమ కట్టడాలు గుర్తించారు, గుర్తించిన వాటిలో ఎన్ని తొలగించారు,వాటికి సంబంధించిన వివరాలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఇవ్వాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 వ తేదీన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు పెట్టడం జరిగిందని. దరఖాస్తు గడువు ముగిసి అదనంగా సుమారు పది రోజులు గడిచిన నేటి వరకు ఏ రకమైన సమాచారం అందించలేదని కావున మండల తాసిల్దార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సమాచారాన్ని అందించడంలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసినందుకు గాను జరిమానా విధించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను చింతూరు సబ్ కలెక్టర్ కి పత్రిక ముఖ్యంగా కోరడం జరిగింది. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, మండలంలోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు కూడా చేయటం జరిగిందని ఆ దరఖాస్తుకు కూడా ఇప్పటివరకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని,సమస్యపై దరఖాస్తు ఇచ్చినప్పుడు దానికి సమస్యని పరిష్కరించాలి లేదా దానికి సమాధానమైన ఇవ్వాలి అలా ఇవ్వకుండా జాప్యం చేస్తున్న అధికారిపై ఎందుకు శాఖా పరమైన చర్యలు తీసుకోవడం లేదు సమాధానం చెప్పాలని ఆయన మండల తాసిల్దార్ ను అడగటం జరిగిందని అలాగే అక్రమ కట్టడాలను గుర్తించి వాటిని కూడా తొలగించకుండా ఉండటం ఆ సమాచారం అడిగితే ఉద్దేశపూర్వకంగా ఇవ్వకుండా ఉండటం ఇవన్నీ చూస్తా ఉంటే రెవెన్యూ అధికారులు గిరిజనేతరులతో కుమ్మక్కై లోపాయికారి ఒప్పందం ఏమైనా చేసుకున్నారా అని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. గిరిజనేతరుల అక్రమ కట్టడాలను కాపాడటానికి అధికారులు ఇటువంటి కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పెట్టిన దరఖాస్తుకు జవాబు దారి తన వహించని తాసిల్దార్ పై చర్యలు కోరుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న వేగుళ్ళ లీలాకృష్ణ దంపతులు



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం - కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ సతీ సమేతంగా దర్శించుకున్నారు. శనివారం వాడపల్లి వచ్చిన ఆయనకు దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. కార్తీకమాసం సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం చైర్మన్ స్వామి వారి చిత్రపటాన్ని ఆయనకు అందించారు. వేద పండితులు దంపతులకు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పంచాయతీ అవినీతిని త్వరగా తేల్చండి

### నీటిపారుదల శాఖ మంత్రికి అంబేద్కర్ యువజన సంఘం వినతి



కునవరం ప్రజాభూమి ప్రతినిధి

మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలో జరిగిన అవినీతిని త్వరగా బయటపెట్టాలని అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు కి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ అవినీతికి సంబంధించి ఆగస్టు నెల 24వ తేదీన అధికారులు వచ్చి సంబంధిత పంచాయతీ ఫైల్ రికార్డును సీజ్ చేసి డి ఎల్ పి ఓ ఆఫీస్ కి తీసుకెళ్లిన సందర్భంగా దర్యాప్తు చేసి అవినీతికి పాల్పడ్డ వారికి నోటీసులు ఇచ్చిన నేటికీ చర్యలు లేవని వారిపై తక్షణమే చర్యలు తీసుకొని అవినీతిని బయట పెట్టాలని పోలవరం నిర్వాసితుల విషయంలో మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మంచి చేస్తున్న ప్రభుత్వానికి అవినీతిపరులు శిక్షించకపోతే చెడ్డ పేరు వస్తుందని వారి కి రవీంద్ర తెలియజేశారు కచ్చితంగా అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి నిమ్మల నాయుడు అన్నారని రవీంద్ర తెలిపారు.

## సర్పంచ్ ఎంపీటీసీ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభం ఏర్పాటు

కూనవరం ప్రజాభూమి ప్రతినిధి



మండలంలోని వెంకటాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద నర్సింగపేట గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగి ప్రమాద స్థాయి లో ఉంది దానిని గమనించిన స్థానిక సర్పంచ్ సొందే ముత్తమ్మ ఎంపీటీసీ మడకం పూర్ణయ్య వెంటనే విద్యుత్ శాఖ అధికారితో మాట్లాడి వెంటనే విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆరవ దివాకర్ యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ గ్రామ పెద్ద మీడియం బాలరాజు శ్యామల బాలరాజు మడివి వీరభద్రం సోయం లక్ష్మణరావు సోడే జానీ కరక రాజారావు శ్యామల వెంకటరావు మీడియం సతీష్ మీడియం రమేష్ సోడే కుమారస్వామి కొయ్యల ప్రసాద్ సొందే రాము శ్యామల నర్సయ్య సోడే నవీన్ పాల్గొన్నారు ఈ సమస్యను వెంటనే పరిష్కరించినందుకు విద్యుత్ శాఖ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## సత్యసాయి జిల్లాలో సీఎం సభలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము





శ్రీ సత్యసాయి జిల్లా, కదిరి నియోజక వర్గం, తలుపుల మండలం పరిధిలోని పెద్దన్నగారిపల్లి గ్రామంలో శనివారం సీఎం హాజరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా జిల్లా కూటమి నాయకులతో కలిసి పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజకీయాన్నే వ్యాపారంగా మార్చి 450 ఎకరాల ఆస్తి సంపాదించావ్

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతకు.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్

ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము



రాజకీయాన్నే వ్యాపారంగా చేసుకుని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో 450 ఎకరాలు అక్రమంగా సంపాదించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘాటైన విమర్శలు చేశారు. శనివారం అనంతపురం నగరంలోని 39, 26, 8వ డివిజన్ల పరిధిలో పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేసి.. వారి స్పందన తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో ఒకే ఇంట్లో ఆరుగురికి 36వేల రూపాయల పింఛన్ రావడం పట్ల ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంట్లో సయ్యద్, అతని ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్లు, మనవడు మూగవారు కావడంతో ఆ 6 మందికి ఒక్కొక్కరికి రూ.6000 చొప్పున రూ.36వేలు ప్రతినెల పింఛన్ అందుతోందని వారు చెప్పారు. విధి చిన్నచూపు చూసినా.. ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దమనసుతో తమకు పింఛన్ అందిస్తున్నారని వారు ఎమ్మెల్యేకి నమస్కరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. 39వ డివిజన్ వడ్డే కాలనీ, 26వ డివిజన్ హమాలీ కాలనీలలో 70 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ఇంటి వద్దకే అందిస్తున్న ఘనత ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పింఛన్ల పంపిణీ రోజున ఒక్కో జిల్లాకు వెళ్లి వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి తెలుసుకుంటున్నారన్నారు. మరోవైపు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు మీద కానీ, నా బంధువుల పేరు మీద కానీ.. ఈ 16 నెలల్లో ఒక్క సెంటు భూమి కొన్నేమేమో చూపించాలని సవాల్ విసిరారు. వాస్తవంగా మీరు 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మీకు వ్యాపారాలు లేవు, రియల్ ఎస్టేట్ లేదు, కేవలం రాజకీయమే వ్యాపారంగా చేసుకున్నారని ధ్వజమెత్తారు. అనంతపురంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో 450 ఎకరాల భూమి ఉందంటే.. మీరు ఏ స్థాయిలో అక్రమంగా సంపాదించారో అర్థమవుతోందన్నారు. 20/1, 22/1, 50/2, 51/2, 26, 49/2, 35/2, 23/2%ఎ%, 49/1 సర్వే నెంబర్లలోని డీసీ భూములు మీకు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. మీ సోదరులు సుబ్బారెడ్డి, చంద్రారెడ్డిలు, సోదరుడి భార్య మాలతి పేరు మీద, నీ పేరు మీద ఉన్న భూములు ఎక్కడవని నిలదీశారు. మీ 9నెంబర్లు, చీకటి రాజకీయాలు తెలిసే ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోపెట్టారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి నాశనం చేసి పోయారన్నారు. వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు అనంత వెంకటరామిరెడ్డికి, వైసీపీ నాయకులకు లేదన్నారు. ఎన్నికల ముందు హంద్రీనీవా ద్వారా 6300 క్యూసెక్కులకు కాలువ సామర్థ్యాన్ని పెంచుతామని ప్రజలు చెప్పారన్నారు.70 ఏళ్ల వయసులో 40 ఏళ్ల అనుభవం ఉండి కూడా ఇలాంటి అబద్ధాలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. కనీసం ఒక్క రైతుకైనా మీ ప్రభుత్వంలో డ్రిప్ ఇచ్చారా అని నిలదీశారు. డ్రిప్, అందించిందన్నారు. డ్రిప్ , హార్టికల్చర్, ఉల్లిపాయలు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ కంపెనీలు, సోలార్ విండ్ పరిశ్రమలు, గూగుల్ డేటా సెంటర్, వంటి వాటిపై మాట్లాడారు. ఈ నెల 14, 15 తేదీల్లో ఇండస్ట్రియల్ సమ్మిట్ ఏర్పాటు చేస్తున్నారని.. ఇందుకోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా, దుబాయ్, లండన్ లో పర్యటిస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రైవేట్ అన్న అంశమే లేదన్నారు. పైగా దీనిపై కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో గందరగోళాన్ని భయాందోళనలు సృష్టిస్తున్నారన్నారు. సంతకాలు చేయని వారిపై దాడులు కూడా చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. కొందరు ఎస్సీలపై సంతకాలు చేయలేదని దాడులు చేశారని వారు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారన్నారు. అక్రమ మద్యం, కల్తీ మద్యం గురించి మీరు మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మీ హయాంలో నాసిరకం మద్యం వలన వేల మంది చనిపోయారని.. అనంతపురం నగరంలో ప్రస్తుతం బాధిత కుటుంబాల వారంతా మీపై కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరొకసారి ప్రభుత్వంపై కాని, మాపై కాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మీ ఇంటిని ముట్టడించేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు.

## మృతి చెందిన ఆదిలక్ష్మి కుటుంబానికి జే కే సి ట్రస్ట్ చైర్మన్ జమాలఖాన్ ఆర్థిక సాయం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

మండలంలోని రాజుపేట కాలనీ గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే గృహిణి అన్నారోగ్యా కారణాలతో మృతి చెందగా, కుటుంబ పెద్దదిక్కు మృతి చందటం తో తీవ్ర మానసిక ఇబ్బందులు పడుతుండగా ఆ బాధిత కుటుంబానికి శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకే సిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ ఆర్థిక సాయం అందించారు. అదేవిదంగా ఇటీవల మారేడుమిల్లి ఘాటీలో ప్రమాదానికి గురై మృతి చెందిన రఘు కుమార్ కుటుంబానికి జమాలఖాన్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ముత్యాల రామారావు, ఆచంట శ్రీనివాసరావు, సర్ఫరాజ్, జనసేన మండల అధ్యక్షులు కార్యదర్శి లు పాల్గొన్నారు.

## విద్యార్థిని పై లైంగిక దాడి చేసిన జనసేన నాయకుడు రాయపు వెంకటకృష్ణ ను వెంటనే అరెస్టు చేయాలి -బీఎస్పీ డిమాండ్.

ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి



ఐ పోలవరం మండలం బాణాపురం గ్రామంలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి పై లైంగిక దాడి చేసిన రాయపు రెడ్డి సత్య వెంకటకృష్ణ (బాబి) ను వెంటనే అరెస్టు చేయాలని, బాధితు కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసులు అండగా ఉండాలని నిందితులు ఎంతటి వారైనా కుల,రాజకీయ ఒత్తిళ్లు కు తావు లేకుండా మైనర్ బాలికపై అత్యాచారం( లైంగిక దాడి) చేసిన రాయపరెడ్డి సత్య వెంకటకృష్ణను (బాబి) పోలీసులు అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ బిఎస్పిఅమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొల మూరి మోహన్ బాబు పోలీస్ యంత్రాంగాన్ని కోరారు.

## అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగాన్ని ఎప్పటికీ మరువలేం

### నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరువలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని టవర్ క్లాక్ వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్మక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి పొట్టిశ్రీరాములు అన్నారు. ఆరోజు మద్రాస్ రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మనకు అందించారన్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయి కష్టాల్లో ఉన్నా.. ఏపీ అన్ని రంగాల్లో ముందు నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికార భాష సంఘం మాజీ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర నాయకుడు పొట్లూరి హరికృష్ణ, టిడిపి నాయకుడు రాజీవ్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మాజీ కార్పొరేటర్ రాజారావు, టిడిపి నాయకులు కృష్ణం రఘు, కురుబ నారాయణస్వామి, బళ్లారి గోపాల్, సికిందర్ పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

ఆదివారం 2, నవంబర్ 2025

# గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ప్రభుత్వం మెడలు వంచుతాం
- పూలకుంట రచ్చబండలో వైకాపా సమన్వయకర్త దీపికావేణురెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి–హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కావడంలేదని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆరోపించారు. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం హిందూపురం రూరల్ మండలం పూలకుంటలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి సారించకుండా కక్ష సాధింపుకు పాల్పడుతోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లో కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతున్నట్లు చెప్పారు. జగన్ 2.0కి రథసారథులు కార్యకర్తలేనన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతో కూటమి మెడలు వంచుతామని ఆమె తెలిపారు. గతంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సదాలోచనతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కళాశాలలు ప్రారంభమయ్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, జిల్లా కార్యదర్శి తిప్పే రుద్రయ్య, సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, పంచాయతీ అబ్జర్వర్ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, మహిళా విభాగం అధ్యక్షులు కవిత, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు అమీర్ ఖాన్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాబే నాయక్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, నాయకులు రామ్మూర్తి, దేవరాజు,స్థానిక నాయకులు ,నంజరెడ్డి,మధుసూదన్ రెడ్డి హనుమంతరాయప్ప, బాబావలి, లక్ష్మీనారాయణ , చంద్రశేఖర్ రెడ్డి, బాలు, ఇలియాజ్, అంజి, హాఫీజ్ అశ్వత్థ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జూలో వాలబీ మృతి



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

శ్రీవేంకటేశ్వర జూలాజికల్ పార్కులోని ఎర్ర మెడగల మగ వాలబీ అనారోగ్య కారణంతో గురువారం అర్ధరాత్రి మృతిచెందినట్లు జూ పార్కు క్యూరేటర్ సి. సెల్వం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. దీంతోపాటు మరో ఆడ వాలబీని గుజరాత్కు చెందిన రాధేకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆగస్టు 27న జూపార్కుకు అందజేసింది. అనారోగ్యంతో ఆహారం తీసుకోకపోవడంతో జూపార్కు వైద్యులు ఐసీయూలో నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చారని, అయినా పరిస్థితి మెరుగు పడలేదని ఆయన వెల్లడించారు. ఎస్వీ వెటర్నటీ వర్సిటీ పాథాలజీ విభాగం వైద్యులు పోస్ట్మార్టం నిర్వహించి నరాల్లో రక్తం గడ్డ కట్టిన కారణంగా మృతిచెందినట్లు వెల్లడించారన్నారు.అనంతరం కలేబరాన్ని జూపార్క్లోని పోస్ట్మార్టం కాంప్లెక్స్లో ఖననం చేశారు.

## ఉపాధి హామీ బిల్లులు చెల్లించండి



ప్రజా భూమి ప్రతినిధి–నాగలాపురం

నాగలాపురం మేజర్ పంచాయతీలో ప్రతిరోజు 500 మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేశారు. 8 వారాలు పనులు చేసిన బిల్లులు ఇంతవరకు రాలేదని ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం దీపావళి పండుగ కూడా అధికారులు స్పందించకపోవడంపై ఉపాధి కూలీలు మండిపడుతున్నారు. ఒక్కో వ్యక్తికి 50 రోజుల కనీసం కూలి రావలసి ఉందని ఉపాధి హామీ అధికారులు తగు చర్యలు తీసుకొని బిల్లులు ఇప్పించాలని ఉపాధి హామీ శ్రామికులు కోరుతున్నారు. బిల్లులు మరింత ఆలస్యమైతే ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని ఉపాధి కూలీలు అధికారులను హెచ్చరిస్తున్నారు

# కల్లు కల్తీ చేస్తే... పీడీ యాక్టు

–డిపోలలో శాంపిల్స్ సేకరణ

–కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి–హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో కల్తీకల్లు విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. హిందూపురం, పరిగి మండలాల పరిధిలో కల్తీ కల్లు సేవించి దాదాపు 20 మంది దాకా అస్వస్థతకు గురైన ఘటనపై ఎక్సైజ్ అధికారులు చర్యలకు పూనుకున్నారు. ఇప్పటికే చౌళూరు ఘటనలో ఇద్దరిపై రూరల్ పోలీస్టేషన్ లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో హిందూపురం, లేపాక్షిలో ఉన్న కల్లు డిపోలను ఎక్సైజ్ సిబ్బంది పరిశీలించారు. ఎక్సైజ్ సీఐ లక్ష్మీదుర్గయ్య ఆధ్వర్యంలో పట్టణంతో పాటు, లేపాక్షి మండలం పులమతి గ్రామంలో ఉన్న కల్లు డిపోలలో శాంపిల్స్ సేకరించారు. వీటిని చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పరీక్షల నిమిత్తం పంపినట్లు సీఐ తెలిపారు. అలాగే కల్తీ కల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి, కల్తీ కల్లు విక్రయదారుల మీద పీడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే కల్లు తాగే వారికి అవగాహన కల్పించారు. కల్లు తాగడం వలన కలిగే అనారోగ్య, జీర్ణవ్యవస్థ మీద వాటి ప్రభావాన్ని వివరించారు. కల్తీ కల్లు తయారు చేసిన, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందు ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పాత ట్రెజరీ రోడ్డుకు వెలుగు చూపిన ఎమ్మెల్యే విజయశ్రీ...

- రహదారికి గ్రహణం విడేదేన్నాడో...?వార్తకు స్పందన రహదారికి వెలుగు చూపిన ఎమ్మెల్యే
- 2 కోట్లతో పాత ట్రెజరీ రోడ్డు పునర్నిర్మాణం, నెలాఖరులోపు పూర్తి ఆదేశం
- ప్రజాభూమి వార్తకు స్పందించిన ఎమ్మెల్యే



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

ప్రజల వేదనకు స్పందనగా నాయుడుపేట పట్టణంలోని పాత ట్రెజరీ రోడ్డుపై అభివృద్ధి పనులు త్వరలో మొదలుకానున్నాయి. ప్రజాభూమిలో ప్రచురితమైన రహదారికి గ్రహణం విడేదేన్నాడో...? కథనంపై తక్షణమే స్పందించిన సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ స్వయంగా శనివారం రోడ్డును పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు వెంటనే ఆర్ అండ్ బి అధికారులను సంప్రదించి 2 కోట్ల రూపాయల ఎస్టిమేట్‌ను ఆమోదింపజేశారు. అదే సమయంలో ఈ నెలాఖరు లోపు రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించాను. ప్రజలకు ఇక అసౌకర్యం కలగకూడదు అని ఎమ్మెల్యే గట్టిగా పేర్కొన్నారు.



**త్వరలో పనులు ప్రారంభం..**

ఈ నెలాఖరులోపల రహదారి మరమ్మత్తు పనులు ప్రారంభమవుతాయని అధికారులు హామీ ఇచ్చారు.ప్రజల రాకపోకలకు సౌకర్యం కలిగించేలా నాణ్యమైన రోడ్డును నిర్మించాలని ఎమ్మెల్యే స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ప్రజల వాణికి ప్రతిస్పందనగా రోడ్డుకు వెలుగు చూపించిన ఎమ్మెల్యే విజయశ్రీ...ఇక నిజంగానే నాయుడుపేట రహదారికి "గ్రహణం" వీడే సమయం దగ్గరపడింది. అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు

**కృతజ్ఞతల జల్లు...**

ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు సమస్యతో ఇబ్బందులు ప్రజాభూమి పత్రిక సమస్యను వెలుగు లోకి తీసుకొచ్చి ఎమ్మెల్యే వెంటనే స్పందించి వచ్చి చూసి ఆదేశాలు ఇవ్వడం మాకు ఊరట నిచ్చింది.అని పట్టణ పెద్దలు, వ్యాపారులు, విద్యార్థులు, మహిళలు అందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# రాష్ట్రాభివృద్ధికి తండ్రి, తనయుడి తపన

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు
- స్వర్ణాంధ్ర సాధన లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి–హిందూపురం టౌన్

గత ఐదేళ్ల వైకాపా పాలనలో భ్రష్టు పట్టిన రాష్ట్ర పాలనను గాడిలో పెట్టేందుకు ఓవైపు తండ్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోవైపు చంద్రబాబు నాయుడు తనయుడు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి నేతలు గ్రీన్ పార్క్ నాగరాజు, బేవినహల్లి ఆనంద్ కుమార్ తదితరులు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంలో ఉన్న వనరుల గురించి అవగాహన కల్పించేందుకు ఇటీవల ముఖ్యమంత్రి దుబాయ్ లో పర్యటించగా మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించడం జరిగిందన్నారు. త్వరలో విశాఖపట్నంలో జరిగే సిఐఐ సదస్సుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు తరలి రానున్నట్లు తెలిపారు. కేవలం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు కృషితో విశాఖపట్నంలో గూగుల్ సెంటర్ రావడం ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఓ మైలురాయిగా తెలిపారు. వైకాపా హయాంలో అప్పుల ఆంధ్రప్రదేశ్ లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సంక్షేమం, అభివృద్ధికి సమాన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. గత వైకాపా పాలనలో పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడి పెట్టాలంటే సంశయం వ్యక్తం చేసే వారిని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి పరిస్థితులు, వనరులను వివరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని పారిశ్రామికవేత్తలను కోరుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా హిందూపురం ప్రాంతంలో ఎరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలు రానున్నట్లు తెలిపారు. తద్వారా ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వ పెద్దలు, ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి చేస్తుంటే ఇది జీర్ణించుకోలేని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో శాపంప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహాయ సకారాలతో పాటు సీఎం నారాచంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ శ్రద్ధతో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దుతున్నారన్నారు, అందులో భాగంగానే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కేవలం హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా రూ 92.50 కోట్లు విడుదల చేయించడం జరిగిందన్నారు. ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని, త్వరలోనే పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు షఫీవుల్లా, పరిమళ, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఎస్ డి జి ఎస్ కళాశాలలో శనివారం జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు యన్.సి.సి, యన్.యస్.యస్. వాలంటీర్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జె.యస్.వి. ప్రసాద్, యన్.సి.సి, లెఫ్టినెంట్ యమ్.ఆర్ ఫణింద్ర, యన్.యస్.యస్, పీవో బి. రాజన్న, వైస్ ప్రిన్సిపాల్ అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ, పట్టుదల, కృషికి మారుపేరు సర్దార్ వల్లభాయ్ పటేల్ అంటూ కొనియాడారు. జాతీయ ఐక్యత, జాతీయ సమైక్యత ప్రాధాన్యత, ప్రాముఖ్యతను బలోపేతం చేయడం, రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రాథమిక లక్ష్యాన్ని తెలిపారు. భారతదేశంలో సహజీవనం చేసే విభిన్న సాంస్కృతిక భాష, ప్రాంతీయ గుర్తింపులను గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ఐక్యత అవసరాన్ని నొక్కి చెబుతుందని చెప్పారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో వల్లభాయ్ పటేల్ ప్రముఖ నాయకుడని, సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయడానికి, ఆయన చేసిన అద్భుతమైన ప్రయత్నం భారతదేశ ఏకీకరణకు దారితీశాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం కలియుగ వైకుంఠానికి పాదయాత్ర

–జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి ప్రతినిధి–హిందూపురం టౌన్

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్న ఉద్దేశంతో కలియుగ వైకుంఠం తిరుమలకు పాదయాత్ర చేపట్టడం ఎంతో అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తదితర వక్తలు పేర్కొన్నారు. శనివారం తిరుమల, పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను మున్సిపల్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత పట్టణంలోని ధర్మపురం కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పాదయాత్ర బృందం తో పాటు చైర్మన్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం నుండి తిరుమలకి ఎంతో భక్తి శ్రద్ధలతో 6 రోజుల పాటు చేసే పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు రాకుండా వారి నడక ప్రయాణం సజావుగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం, లేపాక్షి, గడిదం తదితర ప్రాంతాల గుండా పాదయాత్ర కొనసాగించి కలియుగ దేవుడైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరుగు ప్రయాణం చేయాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర పాదయాత్ర బృందం అయిన వై.టి.చంద్ర, జీ.వి. నారాయణ, అశోక్ కుమార్, మనోహర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గం దేవాలయ భూముల పరిరక్షణకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి



ప్రజాభూమి ప్రతినిధి–ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలోని హిందూ దేవాలయాల భూముల పరిరక్షణకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని హిందూ జాగరణ సమితి సమావేశంలో పలువురు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శమీ నారాయణస్వామి దేవాలయంలో డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హిందూ జాగరణ సమితి సమావేశానికి పరిసే సుధాకర్, సంకారపుజయశ్రీ, పాంశెట్టి శివశంకర్, రాజు, తదితరులు మాట్లాడుతూ హిందువు దేవాలయాల పరిరక్షణకు తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటికకు ప్రత్యేక స్థలాలు, కాశీ విశ్వనాథ స్వామి దేవాలయాల పరిరక్షణ, నిడుమామిడి భూముల పరిరక్షణ, దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడంతోపాటు, ప్రతినెల దేవాదాయ శాఖ ఆధీనంలోని దేవాలయాల మా ఖర్చులను తెలియజేయాలని తదితర డిమాండ్లను సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పలు భజన కమిటీ సభ్యులు, ఆధ్యాత్మిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని రైతు భరోసా కేంద్రం

ప్రజాభూమి ప్రతినిధి–నాగలాపురం



నాగలాపురం మండలంలో 132 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సుమారు 20 లక్షల అం చనా వ్యయంతో ఉపాధి నిధుల ద్వారా రైతు భరోసా కేంద్ర భవనం నిర్మించారు. భవన నిర్మా ణం పూర్తయి కనీసం రెండేళ్లు పూర్తవుతున్న ప్రారంభించాలన్న ధ్యాస అధికారుల్లో లేదని రైతులు చర్చించుకుంటున్నారు. భవనం ప్రారంభం కాకపోవడంతో పరిసరాలు మందుబాబుల ఆగడాలకు అవధులు లేకపోతుంది. రైతు భరోసా కేంద్రం భవనం చుట్టూ మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి. అధికారులు చర్య తీసుకుని రైతు భరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించి రైతులకు సేవలు అందించే విధంగా చూడాలని నాగలాపురం రైతులు కోరుతున్నారు